REGISTERED No.1118 Post Box No. 212. Telephone No. 2544.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA DAILY.

3139778

ప్రతిదినము ప్రకటింపబడును

సంపుటము ౨౪ Vol. 24

చెన్నపట్టణము 1937-వ సం॥ డిసెంబరు నెల 6-వ తేది సోమవారము

(ఈశ్వర నామ సంవత్సరము మార్గశిర మాసము శుద్ధ తృతీయ)

MADRAS MONDAY 6th DECEMBER 1937

సంచిక ౨౦౬ No. 206

WANTED

WANTED PERSONS OF ALL qualifications for service. No commission or admission fee charged. Application Form on Re one. Secretary, Bombay Service Board, Post Box 872, Bombay.

1938 సంవత్సరం
పెద్ద పంచాంగం కాలెండర్లు
కేయి రు. 20-0-0. 500 కి రు. 10-4-0
మీ స్టేషను ఫ్రీ డెలివరీ యిచ్చి
ఈశ్వర ఫార్మసీ, పాలకొల్లు.

చంద్ర సీసా 1-కి రు. 2-0-0
స్త్రీల ఎఱ్ఱ తెల్లకుసుమలు, ముట్టువాపి, ఋతుబద్ధము, రజోదోషములు మొదలగు గర్భశయవ్యాధులనన్నిటిని శుద్ధముగ కట్టాలుచిం తీరపముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

లకోటా ప్రశ్నలు
మీ సీర్ల రవయలోని 5 ప్రశ్నలకు ఫలితములు రు 1-8-0. పు॥ ఫలితం నెలలవారి రు 1-12-0. భృగువాడిలో జాతకం వ్రాసి రు 3-8-0 శ్రీ పంచ్వతి జ్యోతిషాలయం, సేనాని సోమేశం శర్మ, దేవాలయం వీధి, కాకినాడ.

వసంతకుసుమాకరము
అతిమూత్రము, మధుమేహము, తెల్లకుసుమ, బొల్లసువ్యాధులను, శుక్లనష్టమును, గొట్టును, క్యాటలాగు దరవము.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
— ఏలూరు —

1st Reader on Astrology in English
ప్రతివారును సులభముగా జాతకభాగమును నేర్చుకొనుటకు యీ పుస్తకము వ్రాసినను ఇంగ్లీషుభాషలో వ్రాయబడినది. ఇతర జ్యోతిష్కుల అవసరము లేకయే వారి జాతకమును బట్టి ప్రతివిషయము సుబోధముగా తెలిసికొనవచ్చును. ఈగ్రంథము నచ్చనిచో రెట్టింపుసొమ్ము వాపసు చేతుము. వి. పి. ఖర్చులతో రు 1-4-0 లు.
ఆకెళ్ల వెంకటశాస్త్రి, గ్రంథకర్త
గోపాలపురం, వయా కొత్తపేట, తూ॥గో॥

కృష్ణ సాయన శాల
మాత్రల (కృష్ణా)
మా ప్రసిద్ధౌషధములను ఒకసారి వాడిచూడుడు:-
1 అభ్రకభస్మము (అమృతము వంటిది)
2 వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3 మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4 సువర్ణ సుందరరసము (ఏవామేహములకు ఐంబీవి)
5 క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6 మహా సూర్యావర్తి (ప్లేగ్యోగాలను పారదోలును)
ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చగాని, ఉత్తరప్రత్యుత్తరముల ద్వారాగాని సలహా పొందవచ్చును.
Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి ఎ.ఎం.ఎ.సి.

మానసోల్లాసినీ మాత్రలు
30 మాత్రలు రు 0-10-0
పోస్టుఖర్చు రు. 0-9-0
చెలసులభము! గుణమధికము!
శరీరములో ఉష్ణాధిక్యముచే కలిగిన పైత్యకాలకు ఈమాత్రలు ఉపయోగించు. అజీర్ణము, అరుచి, ఆకలిమాంద్యము, అతిదాహము) చెక్కిళ్లు, కనుగములయందు జలకయము, పిక్కలు, పార్శ్వములు, శిరస్సు, వ్రేళ్లు, అడ్డలు మొదలగు వానియందు కలిగిన నొప్పులను బోగొట్టి దేహమును మంచి ఆరోగ్యమునకు తెచ్చును.
ఈ మాత్రలు మేహవాత నొప్పులను వెంటనే మాన్పును. ఇందు అనేక ఓషధులు చేరినవి. అనుభవ ఔషధ మనుటచే పరమహంసక్రియ యని చెప్పవచ్చును. ఒకసారి వాడిచూచిన సజము తెలియగలదు.
చిరునామా:—
ఆయుర్వేద వైద్యనిలయం,
ఎలకుర్లు, నిడుమోలుపోస్టు, (కృష్ణాజిల్లా)

అమృతాంజనము
అన్ని నొప్పులకు త్రిశూలము

"ప్రవచింప భయంకరముగ
నవయవముల లొంగకుండునట్టులు గావించు వివిధవాతవ్యాధుల
నవురా! శాంతింపఁ జేకు వమృతాంజనమా!"

ప్రకటన
ట్రావెన్కూరు నేషనల్ అండ్ కోయిలాను బ్యాంక్ లిమిటెడ్.
(1912 లో ట్రావెన్కూరునందు ఇన్ కార్పొరేటు కాబడినది)
డిసెంబరు 9 వ తేది గురువారమునాడు విశాఖపట్నములో ఈ బ్యాంకు బ్రాంచి తెరువబడును.
యిప్పటికి పూనా, న్యూఢిల్లీ, గల్లీ (సిలోను)లలో బ్రాంచీలు తెరువబడినవి.
కే. యస్. రామానుజం, జనరల్ మేనేజరు | కే. యం. ఈపెన్, జాయంటు మేనేజింగు డైరెక్టరు | సి. పి. మాథెన్, మేనేజింగు డైరెక్టరు.

ప్రకటన
—(*)—
అనేకముగా చార్జీ యేమాత్రము చెల్లించకుండా, దిన ప్రీమియము పాలిసీలు గల పాలిసీ హోల్డర్ల యొక్క కొడుకులకు యీ కంపెనీవారు ఒక్కొక్కటి రు 5/-ల వంతున 16 స్కాలరు షిప్పులను యిచ్చునట్లు డిక్లేరు చేసియున్నామని సంతోషపూర్వకముగా తెలియపరచుచున్నాము.
31-3-36 తేదీతో అంత్యమైన సాలుకు వాటాల మీద డిక్లేరు చేసిన డివిడెండు.....12%
31-3-37 తేదీతో అంత్యమైన సాలుకు వాటా మీద డిక్లేరు చేసిన డివిడెండు.....15%
సీక్రములు:—ప్రతివారికి అందుబాటులో నుండులాగున ప్రతి రకరకపు అనుగుణ్యముగా మా అచ్చు వారిచే తయారు చేయబడిన 14 కొత్తపుస్తకములు గలవు.
క్లాక్ అండ్ జనరల్ లైఫ్ అస్యూరెన్సు స్కీములు మా ప్రత్యేక విశేషము.
డిస్ట్రిక్టు మేనేజర్లు కావలెను. రు 3000/-లకుపైగా సంపాదించుకొనవచ్చును. వంశపారంపర్యముగా రిన్యూయల్ కమీషన్ యివ్వబడును.
పూర్తి వివరములకు:—
మేనేజింగు డైరెక్టరు,
కురుక్షేత్ర యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, ఢిల్లీ.

మైసూరు ఇన్స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
(ఆదర్శనీయమైన సంస్థానముయొక్క ఆదర్శ భీమాసంస్థ)
తృప్తికరముగా వ్యాపారమును చేయుగలిగి యుండుటవల్ల యీ కంపెనీవారు తమ వ్యాపారమును హిందూదేశమంతటను విస్తరింప సంకల్పించియున్నారు.
మంచి భాగాశమయిన ఆకర్షణీయములగు షరతులతో ఆంధ్రదేశమునందు కేంద్రములలోను, అగ్రహారములలోను, యేజంట్లుగాను ఆర్గనైజర్లుగాను, ఒక చీఫ్ యేజంటుగాను, పనిచేయుటకు, పలుకుబడి, అనుభవము, న్యాయవర్తనము గలవారినుండి దరఖాస్తులు కావలెను.
గతపోవు నెలలో మా జనరల్ మేనేజరుగారు ఆంధ్రదేశమునందలి ముఖ్యపట్టణములలో మకాము చేయుదురు. దరఖాస్తులు మాకు 1937 డిశంబరు 10-వ తేదీలోగా చేరునెడల నాటిని మా జనరల్ మేనేజరుగారు తమ మకామునందు స్వయముగా పరిశీలించుటకు వీలయ్యేడను దరఖాస్తుదారులు తాము పనిచేయదలచిన యేరియాయున్నూ వారు స్యూరంటీ చేయుగ వ్యాపారము అంచనాయున్నూ దరఖాస్తులలో తెలియజేయవలెను. తమిళ జిల్లాలకు సూపరింటెండెంట్లు, ఆర్గనైజర్లు, మద్రాసునందు ఒక చీఫ్ యేజంటు కావలెను. వివరములకు:—
మైసూరు యిన్స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
"నాగేశ్వర బిల్డింగ్స్" శ్రీ నరసింహరాజ రోడ్, బెంగుళూరు సిటీ.

REMEMBER & ASK
KARNIK'S AGUE MIXTURE FOR FEVERS

మదన కామేశ్వర లేహ్యం
మేహం, విసర్పి, నిస్సత్తువ, శుక్లనష్టము, వీర్యవృద్ధిని, బలమును కలిగించుటలో అమోఘము. 2 డబ్బీలు చాలును. డబ్బీ రూ 1-4-0. వి. పి. రూ 0-7-0.
(1) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజము, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

స్త్రీ సుధ
రిజిస్టర్డు
మైల సరిగ కాకుండుట, ఋతుశూల, మైల అధికముగ వెడలుట, సంతానములేకుండుట, శ్వేత ప్రదరము, రక్త ప్రదరము మొదలగు స్త్రీలవ్యాధులకు వజ్రాయుధము.
1 సెలకు 1 తులం రు 3-0-0 లు
డాక్టర్ శ్రీపాదకృష్ణ మూర్తి శాస్త్రి,
1. బెజవాడ.

శ్రీ దుర్గా కళామందిరము.
బెజవాడ.
3-12-37 శుక్రవారము మొదలు
బొంబాయిటాకీసువారి హిందీటాకీఫిల్ము
మిస్ దేవికారాణి, మిస్టర్ అశోక కుమార్, నటించు.
చెంచు పడుచు
"IZZAT"
రాబోవు తెలుగు టాకీ
మిహాలక్ష్మి స్టుడియోస్ వారి
గొప్ప తెలుగుటాకీ
బాలయోగిని
విడుదల తేదికై ఎదురుచూడుడు

లోకప్రసిద్ధిగల మా
ఆతంకనిగ్రహమాత్రలు
మధ్యాహ్న భోజనానంతరము సేవించుట ప్రశస్తము, రాత్రి భోజనానంతరమున సేవించుట అనుపమానము. ఈ మాత్రలు మలబద్ధకము, తలదిమ్ము, నాడుల నిస్సత్తువ మొదలయిన జబ్బులను నివారించును. బలవర్ధకౌషధములలో నుత్తమోత్తమము, 32 మాత్రలుగల డబ్బి 1-కి రు. 1 వివరములకు మా యుచితకరపత్రమును చదువుడు.
ఆతంకనిగ్రహ ఔషధాలయము,
26, బ్రాడ్వే, మదరాసు.

ఆంధ్ర గ్రంథకర్తలకు
ఇంతవరకు ప్రచురం కాని తెలుగుకథలను మేము సంపుటములుగా ప్రచురింపదలచినాము.
ఇంకా
నేటి అయిరోపాఖండ రాజకీయసమస్యలకున్నూ, ప్రాచ్యదేశాలకున్నూ, ప్రత్యేకము మన భారతదేశానికిన్ని సంబంధించిన రాజకీయగ్రంథాలను ప్రకటింపదలచినాము.
గ్రంథకారులకు ప్రతిఫలము యీయగలము.
వివరములకు:— నమ్మాళ్వార్స్,
(2) పోస్టుబాక్సు 251, మద్రాసు.

బంగాళా నాగపూరు - యినుపదారి
(ఇంగ్లాండులో స్థాపితము)
ప్రకటన
ఇందుమూలముగా యావన్మందిజనులకు తెలియజేయునది ఏమనగా:—
వాల్తేరు రైల్వే ఆవరణలోని దాయలన్నియును బెంగాల్ - నాగపూర్ రైల్వే కంపెనీవారి స్వంతముగావున అవన్నియూ డిశంబరు 1937 సం॥ నెల 15 వ తేదీని జనసామాన్యమునకుగాని బండ్లకుగాని రహదారిలేకుండగ మూయబడును.
వి. ఏ. డిలానూజ్ రీడ్,
డిస్ట్రిక్టు ఇంజనీయర్,
టిటిలాఘర్.

వీనస్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.
హెడ్ ఆఫీసు: ఢిల్లీ.
వీనస్ అస్యూరెన్సు కంపెనీ తమిళజిల్లా బ్రాంచి సూపరింటెండెంటుగారి కార్యాలయము పూర్వముకంటె యెక్కువ వసతి, సౌకర్యములు కలిగిన 24, సెకండులైనులోచ్, మద్రాసునకు మార్చబడినదని మా పాలిసీదార్లకు, యితరులకు యిందుమూలముగా తెలియజేయుడమైనది.
సూపరింటెండెంట్లు,
మద్రాసు బ్రాంచి.

లెస్లీ
"కంట్రాబిల్లలు"
(గర్భనిరోధక మాత్రలు)
క్వినైన్ పెపరీస్‌లో
మాదిరి గ్రీసు లేదు
శాస్త్రీయముగా తయారుచేసిన కాంట్రా సిప్టివు మిశ్రమము.
ఖరీదు రు. 1—8—0
టి. రామచంద్రరావు,
153 బ్రాడ్వే, మద్రాసు

జెమీన్‌రైతుపిచారణ

సంజాయిషీలు, చరిత్రలు
అతిత్వరగా పంపించవలెను

కాంగ్రెస్ రైతుసంఘము వారి హెచ్చరిక

కొవ్వూరు, డిసెంబరు 8 —

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు జమీ రైతు విచారణసంఘపు కార్యదర్శి ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు —

రాష్ట్ర కాంగ్రెస్సు ఉపసంఘం పక్షమున చిత్తూరుజిల్లా మొదలు ఉత్తరవిశాఖజిల్లా ఆఖరు వరకు (18-11-37 మొదలు 24-11-37 వరకు) మేము సంచారముచేసితిమి కాళహస్తి, తిరుత్తని, వెంకటగిరి, ఒంగోలు, మంగళగిరి, గన్నవరం, పోగోలు, చింతలపూడి, ఏలూరు, రేలంగి, తూర్పుగోదావరిలోని కోటిపల్లి, తుని, గొల్లప్రోలు, జగ్గంపేట, రాజమండ్రి, పిఠాపురం, బయ్యవరం, కొండపూడి, పోలవరం, విశాఖపట్టణం జిల్లాలోని అనకాపల్లి, ఎలమంచిలి, పాలూరు, పార్వతీపురం, రాజాం, దూసి, మందపాం, జెర్జంగి, టెక్కలి, మాడుగుల, చోడవరం వగైరా సెంటర్లలో ఆంధ్రదేశములోని అన్ని మేజరుజమీందారీలనుండియు, కండలకొలది మైనరు జమీందారీలు, అగ్రహార మఖాసా గ్రామములనుండియు రైతులు వేనకువేలుగావచ్చి మా సందేశమును విని మా విచారణకు తగు సమాధానములనిచ్చి అనేక పత్రములు నివేదికలుకూడ సమర్పించిరి. ఈ సంజాయిషీలబట్టియు, తదితర రికార్డులను బట్టియు ఆంధ్రదేశ జమీందారీల పరిస్థితులను గురించి ఎన్నగ్రమైనరిపోర్టు యీకార్యాలయమున తయారగుచున్నది. ఈ విచారణ సందర్భములో తగు ప్రచారమునిచ్చి సంజాయిషీ జరగయారా చేకూర్చుటయేగాక ప్రయాణసౌకర్యములు తదితర పక్షాకారములు మా పట్ల అత్యాదరముతో చేయించిన, ఆయాజిల్లా, తాలూకా, గ్రామ కాంగ్రెసు సంఘములకును, రైతు సంఘములకును, అభిమానులకును మా కృతజ్ఞతాపూర్వక వందనములు

కాని, యింతటితో యీ పని కాదు. ఆయా సెంటర్లలో మేము విచారణచేయుటలో తేలిన కొన్ని ప్రశ్నలపై సమాధానములు, నివర్తనములు పంపించవలసిందనియు, (కోర్టు జడ్జీలు, పట్టాలు, రసీదులు వగైరా) మరికొన్ని స్థలములలో తమ తమ జమీందారీలనుగురించి చరిత్రలను పంపించవలసినదనియు అన్నపటి సంఘములను వ్యక్తులను కోరియున్నాము ఆ ప్రకారం మేము యేయే సెంటర్లలో యేయేసంజాయిషీని గూర్చి యెవరెవరిని కోరితిమో అట్టివారందరు పద్దరు సంజాయిషీలతోకూడిన నివేదికలు యీ కార్యాలయమునకు అతి త్వరలో పంపించవలెను మా విచారణసమయములో సంజాయిషీని తో జరుపరచ జాలనివారు తమ జమీందారీలను గూర్చిన యావత్తు చరిత్రను వెంటనే పంపగోరెదను. అతిజయోరు మరియు ఆయా సెంటర్లలో మమ్మలను కలుసుకొనజాలని జమీందారీలవారెవరయినా ఉన్నయెడల వారుకూడ తాము పంపదలచిన నివేదికలను వెంటనే మాకు పంపవలెను. మే మిదివరలో కోరినట్లు తిమనివేదికలో తగు రుజువులికార్డు బలంతో పంపగోరెదన తిరుణంమించిన లాభంలేదు

ఆంధ్రమహాసభ

స్థాయీసమావేశము

ఈ డిసెంబరు నెల 16 వ తేదీ దూపురం సంగు ఆంధ్రమహాసభ స్థాయీసమావేశము జరుగును

కప్పా రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు సంఘం

ఏలూరు జిల్లాబోర్డుకు
మహమ్మదీయ స్థానమునకు నామినేషను

ఏలూరు, డిసెంబరు 8 —

పశ్చిమగోదావరి కాంగ్రెసు సంఘపు కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు —

ఏలూరు జిల్లాబోర్డునందు మహమ్మదీయులకు స్థానము లేదను కారణమున ఒక మహమ్మదీయునిని తప్పుచేసుకొనుటకు అధికారము గలదని మద్రాసు ప్రభుత్వమువారు ప్రకటించి యున్నారు గాన కాంగ్రెసు తీరమున నిలబడవలసియున్న మహమ్మదీయులలో 7 వ తేదీలోగా దరఖాస్తులు జిల్లా కాంగ్రెసు సంఘమునకు పంపుకొనవలయును ఆట్టి పత్రములు జిల్లాబోర్డు ఓటరు లిస్టునందు ఓటరై యుండవలయును. వచ్చిన దరఖాస్తులన్నియు 7 వ తేదీన జిల్లా కార్యనిర్వాహక కమిటీ, జిల్లా సివిక్ బోర్డువారు సమావేశమై విచారించి నిర్ణయింతురు అట్టి నిర్ణయమును 15 వ తేదీలోపల జిల్లాబోర్డువారు కాంగ్రెసుపార్టీ వారికందజేయవలసియున్నది గాన త్వరలో కాండిడేట్లరుగా నండదలచినవారు తమ దరఖాస్తులను పంపించవలయును. దరఖాస్తుదారు ప్రస్తుతి కాంగ్రెసు సంఘములో సభ్యులుగా చేరియున్నవారై యుండవలయును.

(P. P. B)

ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు తమపట్లచూపిన ఆదరణకు తిరువాన్కూరు రాజమాత సేతుపార్వతీబాయిగారు కృతజ్ఞతను వెల్లడించుచు విశ్వవిద్యాలయమునకు లక్షరు॥ విరాళ మొసగితిమని ప్రకటించిరి.

అల్లగడ్డ పోలీసు లాఠీఛార్జి

సంధ్యాలలో నిరసనసభ

(స్వకీయవిలేఖరి)

సంధ్యాల, డిసెంబరు 8:—

అల్లగడ్డ గ్రామంలో నవంబరు 11 వ తేదీన పర్కలమును మాయుటకై పట్టుకుండిన నిరపరాధులగు జనసముదాయమును లాఠిచెబ్బలచే చెదరగొట్టి అక్రమ దౌర్జన్యము జరిగిన దనేసంగతి జిల్లా కాంగ్రెసు అధ్యక్షునకు చేరగానే ఒక విచారణ సంఘము నేర్పరచి, ఖుద్దున యదార్థము కనుగొనవలసినదిగా పంపబడెను. విచారణ సంఘమువారు యీనెల 1 వ తేదిన నివేదికను తయారుచేసి ప్రకటించిరి. అందులో స్టేషనరి సబ్ మేజస్ట్రీటుగారును, పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, హెడ్డు ఇన్‌స్పెక్టరుగార్ల చర్యలు ఖండింపబడెను. ఈ విషయమై సంధ్యాల ప్రజల యభిప్రాయమును వెల్లడించుటకు నిన్నటి సాయంకాలము పీపుల్సు అసోసియేషన్ ఆవరణములో శ్రీయుత జి. వెంకటరెడ్డి యం. యల్. యే. గారి అధ్యక్షతన క్రింద బహిరంగసభ జరిగెను. పాణ్యం రామచంద్రయ్యగారు మాట్లాడినపిదప ఏ. వి. సుబ్బయ్యగారు ప్రొఫెసర్ జేయగా జిల్లా కాంగ్రెసు కమిటీకి అల్లగడ్డ లాఠిచార్జి విషయంలో విచారణకమిటీవా రొసంగిన సలహాలపై ప్రభుత్వమువారు తగినచర్య తీసుకొనవలసినదిగా తీర్మానము ఏకగ్రీవముగా అంగీకరింపబడెను. కె. నరసింగరావుగారు తీర్మానమును బలపరచిరి. జి. వెంకటరెడ్డిగారు ప్రసంగించిన పిదప సభ ముగింపబడెను.

జాతీయవిద్య నేర్పరుపవలెను

ఒరిస్సాప్రధాని ప్రకటనము

కటక్, డిసెంబరు 4:—

'కళాశాలలను నిరసు మెట్రిక్యులేట్లను తయారుచేసి లాభము లేదు. వీరందరు నిరుద్యోగులు కావలసినదేగదా! జాతీయమగు విద్య యేర్పరుపబడవలెను తమ దేశమునకు, తమజాతికి, మానవకోటికి సేవచేయుట విద్యార్థులకు నేర్పవలెను.' అని విక్టోరియా హైస్కూలులో కొసంగిన ఆహ్వానమునకు ప్రత్యుత్తరమొసగు ప్రధాన మంత్రియగు బిశ్వనాథదాసు రు చెప్పిరి. విద్యార్థులు చదువుకొనుటకు పుస్తకము విశేషముగా ధనము ఖర్చుచుండెనని ఆయనచెప్పెను. ఒరిస్సా ఆదాయము చాల స్వల్పముగా నుండెననియు, చాల తక్కువ వ్యయముతో విద్య చెప్పించుట యవసరమనియు, ఇంగ్లీషుగాను విద్యావిధానము వ్యయంపోవకమగుట యవసరమనియు ఆయన చెప్పెను. విద్యావిధానములో చేతిపనులు ఒక భాగముగా నుండవలెనని ఆయన చెప్పెను.

॥శ్రీ॥ జానకీనాథబోసు, బిశ్వనాథకారుగారల చిత్రపటములు బహిరంగపరుపబడెను.

(అ. ప్రె.)

హసన్‌పూరులో 144 సెక్షను ప్రయోగము

ఎఫ్జిచోక్కాలవారికిని
మహమ్మదీయులకును సంఘర్షణ

న్యూఢిల్లీ, డిసెంబరు 8:—

సరిహద్దునుండి వచ్చిన ఎఫ్జిచోక్కా కాంగ్రెసు శాంతిసైనికులు కొందరు హసన్‌పూరులో మేళతుతో వెళ్లుచుండిరి. త్రోవలో మసీదు లన్నదని శాంతిసైనికులతోనున్న మహమ్మదీయ బాలురు చెప్పిరి. ఆమసీదుల యెదుట మేళము వాయించుట ఆక్షేపణీయమని వారు చెప్పిరి. ఈ సందర్భమున వాదోపవాదములు జరిగెను. మాటలు కొట్లాటలక్రిందికి దిగెను. రాళ్లు విస్తారముగా నుపయోగింపబడెను. చాలమందికి స్వల్పగాయములు తగిలెను. ఫక్షీఅహమ్మద్ ఖాసాను ముస్లిం లీగు శాంతిసైనికుని తలపై బలముగాగాయము తగిలెను. హసన్‌పూరువారు సబ్‌డివిజనల్ ఆఫీసరు 144 సెక్షనుక్రింద నోటీసు జారీచేసెను. ఎఫ్జిచోక్కాలవారు ఆప్రాంతము బయలుదేరి వెళ్లిరి.

(అ. ప్రె.)

(C. B.)

శ్రీమతి హీరావతిమన్ సుఖలాల్ చహాగన్‌లాల్‌గారు

సుజరాను బొంబాయిలోని విద్యాసంస్థలకు రెండులక్షలపైగా ఈమె విరాళము లొసంగెను.

క్షయరోగనివారణనిధి

భూరివిరాళము

బొంబయి, డిసెంబరు 8:—

క్షయరోగనివారణ నిధికి సర్ విట్టరు శాసూనుగారు 50,000 రూపాయల నిచ్చిరి.

(అ. ప్రె.)

ఇటలీనౌక అంటుకొనెను

అంగుచే పయన మాగిపోయెను

కలకత్తా, డిసెంబరు 8:—

ఇటలీనౌక కలకత్తాచేరుటకు నేటి యుదయము బయలుదేరిపోవలసి యుండెను. కాని గతరాత్రి అంటుకొనుటచే కొన్నిరోజు లాగిపోవుచు వచ్చెను. అందున్న పడకను దింపివేసిరి. (అ. ప్రె.)

ఇంగ్లండుతో వర్తకసంప్రతింపులు

అనధికారసలహాదారులతో
ప్రభుత్వము కీలకపరించునా?

అనధికారుల సమావేశము ముగియుట

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 4:—

ఇండియాతీరపు ఇంగ్లండుతో వర్తకసంప్రతింపులు గావించుచున్న, ఇండియా ప్రభుత్వ ప్రతినిధులగు సర్ జఫ్రుల్లాఖానుగారు తమ సలహాదారులగు అధికారులతో నేడు చాలసేపు మాట్లాడిరి మొట్టమొదట సంప్రతింపులకు సంబంధించిన కొన్ని సూచనలను ఇండియాప్రభుత్వము అనధికారసలహాదారుల ఎదుట పెట్టియుండెను. వారు వాటిని చర్చించి విచారించి తమ అభిప్రాయమును వెల్లడించియుండిరి. నిన్న ఇండియా ప్రభుత్వ కార్యనిర్వాహక కౌన్సిలుసభ జరిగెను అనధికారసలహాదారుల అభిప్రాయమును ఇంకను విపరముగా గమనించవలసినదిగ నిశ్చయింపబడెను. అందువలన ఇండియా ప్రభుత్వ వర్తకప్రభువులను సంప్రతింపులలో ఇండియా ప్రభుత్వ ప్రతినిధియగు జఫ్రుల్లాగారు, అనధికార సలహాదారులతో నేడుదయము చాలసేపు విపరముగ మాట్లాడిరి. నిన్ననే అనధికారసలహాదారులలో ఇద్దరు ఢిల్లీనుండి పయనమగుటకు రాత్రి రైలులో చోటు గూడరిజర్వు చేసుకొనిరి. జఫ్రుల్లాగారు నిన్న సాయంత్రం అవసరమగ వారిని టెలిఫోనులో పిలిచి, మరునాటివరకు ఆగవలసినదిగ అవసరముగ తెలియజేసిరి. నేటితో సంప్రతింపులు ముగిసెను. అనధికార సలహాదారు లందరు ఇండ్లకు బయలుదేరుచున్నారు.

ఇండియాప్రభుత్వ సుముఖవైఖరి

అనధికార సలహాదారులు తిన మూచవలపై తేల్చిన అభిప్రాయమును ఇండియా ప్రభుత్వము పరిశీలించి తుదినిర్ణయము చేసుకొని, ఇంగ్లండు ప్రభుత్వమునకు, వర్తకపుటొడంబడికకు యిండియాఅంగీకారం మరలు తెలియచేయును. మరల ఈలోగా అవసరమైనచో ఇంకొక మారు అనధికార సలహాదార్ల సమావేశము జరిపి వారితో మరల చర్చలుపలుపును అనధికార సలహాదారుల అభిప్రాయమును వీలైనంతవరకు ఇండియా ప్రభుత్వము పాటించు నుద్దేశ్యముతో నున్నట్లు నేడు అనధికార సలహాదార్లతో జరిగిన చర్చలనుబట్టి తెలియవచ్చెను.

ఇంగ్లండుకు ఇండియాకు బెనగిన అంశములు

ఒటావా ఒడంబడికప్రకారము సుంకము లేకుండ రానిచ్చిన వస్తువులను క్రొత్తఒడంబడిక ప్రకారము గూడ, ఇండియా నుండి ఇంగ్లండుకు ఎట్టి సుంకము లేకుండ రానిచ్చుటకు మాత్రమే ఇంగ్లండు అంగీకరించుచున్నది. ఏ ఇతర వస్తువులపై సుంకముల తగ్గింపులు చూపుట కంగీకరించుటలేదు. ఈసౌకర్యమునకు బదులు, ఇంగ్లండు తన వస్తువు లనేకములను ఇండియా తగ్గు సుంకములతో రానియ్యవలెనని కోరుచున్నది ఈబేరము చాల అన్యాయముగానున్నది. ఇండియాయొక్క వస్తువుల కనేకములకు, ఇంగ్లండు తగ్గు సుంకముల కంగీకరింపవలెనని ఇప్పుడు ఇండియా తరపున అనధికార సలహాదారులు ఏకగ్రీవముగా కోరిరి. ఇండియా ప్రభుత్వము వారి అభిప్రాయమును పరిశీలించి తుది నిర్ణయములు ఇంగ్లండుకు తెలియజేయు నప్పటికి చాలకాలముపట్టును ఇండియా ప్రభుత్వము సుముఖముగా మెలగునను మాత్రము కల్లుమన్నది.

జనవరిలో జఫ్రుల్లాగారి లండను పయనము

జఫ్రుల్లాగారు లండనుకు, ఎస్. ఎ. ఆర్. పిళ్లైగారితోను తమ కార్యదర్శితోను లండనుకు జనవరి మధ్యలో ఇంగ్లండుతో సంప్రతింపులు కొనసాగించుటకు, పయనమగుదురని తెలియుచున్నది.

బొంబయి నేతపరిశ్రమ విచారణసంఘము

చేయవలసిన సిఫార్సులనుగూర్చి చర్చించిరి

బొంబయి, డిసెంబరు 8: —

నిన్న బొంబయి నేతపరిశ్రమసంఘమువారు సమావేశమై శాశ్వతిక సిఫార్సులనుగూర్చి అవలంబించవలసిన పద్ధతినిగూర్చి విల్లుయజమానులు పనివాండ్రతో చర్చించుటకు ఆలోచించిరి. ఇంకను అన్నివిల్లులనుండి ప్రత్యుత్తరము లేదు. 4 తేదీకి అన్నివిల్లులనుండి ప్రత్యుత్తరము వచ్చునను కొనుచున్నారు. వీటి ననుసరించి చేయవలసిన సిఫార్సులనుగూర్చి ఆలోచించుటకు విచారణసంఘమువారు త్వరలోనే ఆలోచించెదరు. (అ. ప్రె.)

రామనాథాయణకళాశాల ప్రారంభము

బొంబాయిగవర్నరు తెరచెను

బొంబయి, డిసెంబరు 8:—

నేను నిండోలగనున బొంబాయిగవర్నరు లండీగారు రామనాథాయణ రాయలుకళాశాలను తెరచిరి. (అ. ప్రె.)

యం. అండ్ యస్. యం. రైల్వే

యం. అండ్ యస్. యం. యావత్తు రైల్వే మీద

"మీయిష్టము వచ్చినట్లు ప్రయాణముచేయు" టికెట్లు.

యం. అండ్ యస్. యం. & యస్. ఐ. ఆర్. యావత్తు రైల్వేలమీద

"మీయిష్టము వచ్చినట్లు ప్రయాణముచేయు" టికెట్లు.

యం. అండ్ యస్. యం. రైల్వేలో కొంతభాగము, జి. ఐ. పి. రైల్వేలో కొంతభాగము మీద

"మీయిష్టము వచ్చినట్లు ప్రయాణముచేయు" టికెట్లు.

యం. అండ్ యస్. యం. రైల్వే తాలూకు "జోన్సు" లో

"మీయిష్టము వచ్చినట్లు ప్రయాణముచేయు" టికెట్లు.

క్రిస్టమస్ సెలవుదినములలోను, సంవత్సరాది సెలవుదినములలోను జారీ చేయబడును.

పూర్తివివరములు కలిగిన చిన్న పుస్తకమును మీ చేరువగనున్న స్టేషను నుండి తీసికొనుడు లేదా దిగువ అడ్రసుకు వ్రాయుడు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు,
యం. అండ్ యస్. యం. రైల్వే,
మద్రాసు.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ యిన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

చార్టర్డ్ బ్యాంకు బిల్డింగ్సు, పో. బా. నెం. 182, మద్రాసు.

ప్రెసిడెంటు:—గౌ॥ వి. రామదాసు పంతులుగారు, బి. ఏ. బి. యల్.

ప్రభుత్వయాజమాన్యము, ఆడిటు, రాబడిపన్ను, స్టాంపుడ్యూటీ లేకపోవుట, మితవ్యయముతోగూడిన సమర్థనీయమగు పరిపాలనానిర్వహణము, బాల్యదశలోనున్న ఈ సంస్థ యొక్క ఆర్థిక సుస్థిరత్వమునకు తోడ్పడుచున్నవి.

ఈ సొసైటీవారు యావజ్జీవితము పాలసీలకు రు 1000 లకు సాలుకు రు 15/- చొప్పునయున్నూ, యండోమెంటు పాలసీలమీద రు 10/-ల చొప్పునయున్నూ మొదటి వ్యాల్యుయేషన్ నందే బోనసులను డిక్లేరు చేసిరి. మరియు ఇండియా ప్రభుత్వమువారిదగ్గర ఉంచవలసిన 2 లక్షల రూపాయిల ధనమును కట్టిరి.

తక్కువ ప్రీమియములు, హెచ్చులోనములు, పూర్తిరక్షణ మున్నగు సౌకర్యములను క్రమాభివృద్ధి గాంచియున్న ఈ భీమాకంపెనీ ఒసగుచున్నది

యేజెన్సీపద్ధతులు కడు ఆకర్షణీయమైనవి.

వివరములకొరకు:— వి. వెంకటచలం,
యం. ఏ. బి. యల్., సెక్రటరి.

Listeri



మారిస్ డీసల్ ఇంజన్లు

హిందూదేశములో స్టాకు ఉన్నది.

వాల్కార్టు బ్రదర్సు,
ఇంజనీర్లు
మద్రాసు & కొచ్చిన్.

అలసించి ఆశాశంగము చెందవద్దు

గ్రంథకర్తలకు, వ్యాసకర్తలకును

చింతామణి

పారిభాషిక పదకోశము

శారీరకశాస్త్రము, జ్యోతిషము, వృక్షశాస్త్రము, రసాయనశాస్త్రము, లలితకళలు, భూగోళశాస్త్రము, గణితము, భౌతికశాస్త్రము, వైద్యశాస్త్రము, రాజనీతిశాస్త్రము, న్యాయశాస్త్రము, జంతుశాస్త్రము - వీనికి సంబంధించిన ఆంగ్ల పారిభాషిక పదములకు సరియైన తెలుగుపర్యాయపదముల గ్రంథము. దాదాపు 15 వేల పదములు. అనేక సంవత్సరములు అష్టకష్టములు పడి సమకూర్చినది. తెలుగులో నిప్పటికిట్టి గ్రంథము లేదు.

దఫ్ఫాలకొలది వ్రతులకు ఆర్డరులు వచ్చుచున్నవి. కావలసినవారు త్వరపడవలెను.

250 పుటలకు పైబడిన డెమ్మీసైజు గ్రంథము.

వెల రు. 1½ మాత్రమే.

ఆంధ్రగ్రంథమాల,
నెం. 2 తంబుచెట్టివీధి, మద్రాసు.

ప్రజలు: పౌరసత్వపు హక్కులు

రాజ్యాంగమునకు ముఖ్యలక్షణములు

(మంతెన సుబ్బరాజు, బి. ఏ. బి. ఎల్.)

లోగడ మనము సంఘము, దేశము, ప్రభుత్వము, స్వాతంత్ర్యము రాజ్యమునకు ముఖ్య లక్షణములని తెలిసికొంటిమి. ఇప్పుడు వీనిలో నొక్కొక్కదానిని గూర్చి ప్రత్యేకముగా విచారించెదము. ఇందు మొదటిది సంఘము. దీనికి ప్రజలనియు, పౌరులనియు కూడా నందురు. ఒకప్పుడు, సంఘమునగల వ్యక్తులందరు పౌరులుగా పరిగణింపబడక, కొన్ని తరగతులేర్పడియుండెను. నేడట్టి విభేదము సామాన్యముగా వాగరికతారాజ్యములం దెచ్చటను లేదనియే చెప్పవచ్చును. పొరుడనగా, పౌరసత్వపు హక్కులు గలవాడని యర్థము. ఈహక్కులను పొందుటకు నేటి సంఘములయందు ప్రతివ్యక్తియు అర్హుడే యనుచున్నాడు. ఈ అర్హతను గూర్చి విచారించుటకు ముందు, పౌరసత్వపు హక్కులనగా నెట్టివో తెలిసికొనుట యవసరము. అందు ముఖ్యమైనవి:—

(1) వాక్స్వాతంత్ర్యము:-ఏ విషయమును గూర్చిగాని నిర్భయముగా తన యుద్దేశ్యమును వెల్లడించుటకు ప్రతి పౌరునకును హక్కుగలదు. ఇతరులు వెల్లడించిన యభిప్రాయములను న్యాయబుద్ధితో, తనకుతోచిన విధముగా నిమర్శింపవచ్చును.

(2) సభా స్వాతంత్ర్యము:-ఒక న్యాయసమ్మతమైన కార్యమును సాధించుటకు పదుగురు కలసి యొకసంఘముగా నేర్పడవచ్చును. ఆ సంఘసభ్యులు సభలుజరుపవచ్చును. అందు వారి యుద్యమ సూత్రములను, విధానమును నిర్ణయించుకొన వచ్చును.

(3) వృత్తి స్వాతంత్ర్యము:-ప్రతి పౌరుడును ధనార్జనవిషయమున నీతి విరుద్ధముగాని యే వృత్తినైనను వలంబింపవచ్చును.

(4) మత స్వాతంత్ర్యము:-ఎవరిచ్చ వచ్చిన మతమును వారు స్వీకరించవచ్చును. భక్తి, ప్రార్థన మొదలుగాగల ఆధ్యాత్మిక విషయములందు ప్రతి పౌరుడును పరిపూర్ణ స్వాతంత్ర్యమును కలిగియున్నాడు.

(5) శాసనముయొక్క దృష్టిలో పౌరులందరు సమానులు. జాతి మత భేదములుగాని, స్త్రీ పురుష విచక్షణగాని పాటింప బడజాలదు.

(6) ప్రభుత్వోద్యోగములకు, అధికారములకు సంబంధించిన యర్హతలయందు జాతిమతభేదములు, స్త్రీ పురుష భేదమును నుండజాలదు.

(7) ఏ పౌరుడుగాని దేశమునందెచ్చటికైనను వెళ్లవచ్చును; యెచటనైనను నివసింపవచ్చును; ఆస్తిని గడించవచ్చును.

(8) ప్రతిపౌరునకును ఆత్మసంరక్షణార్థము తగిన యాయుధములు ధరించుటకు హక్కుగలదు. ఇట్టివే మరికొన్ని హక్కులను దూపవచ్చును. ఈ హక్కులనే వ్యక్తి స్వాతంత్ర్యములని కూడ వ్యవహరించెదరు.

పౌరసత్వపు హక్కుల స్వభావమును గూర్చి గొప్ప వాదోపవాదములు గలవు. ప్రభుత్వము తన శాసనములద్వారా పౌరులకు ప్రసాదించిన హక్కులే పౌరసత్వపు హక్కులనియు, ప్రభుత్వము ప్రసాదించనట్టి హక్కులు ప్రజలకు డగెరవనియు, కొందరి శాస్త్రజ్ఞుల వాదన. అట్లుగాక, మరికొందరు పౌరసత్వపు హక్కులను నట్టివి ప్రభుత్వశాసనముల కతీతములనియు అవి ప్రజలకు జన్మతః కలుగుచుట్టినవనియు, అట్టి హక్కులపందు ప్రభుత్వ మెప్పుడును జోక్యము కలుగచేసుకొనగూడదనియు సిద్ధాంతీకరించుచున్నారు. పౌరసత్వపు హక్కులు కేవలము ప్రభుత్వముయొక్క ప్రసాదమని యెంచిన యెడల, అట్టి హక్కులను రద్దుచేయుటకుగాని, సవరణ చేయుటకుగాని ప్రభుత్వమునకు హక్కుండును. లేక అట్టివి ప్రజల జన్మహక్కులనియు, అవి ప్రభుత్వము మంజూరు చేసినవి కావనియు అంగీకరించినయెడల ప్రభుత్వమునకు వాటిని రద్దుచేయు యధికారముండనేరదు. ఈ విషయమును, ముందు ప్రభుత్వాధికారములను గూర్చి చర్చించు సందర్భమున విపులముగా విమర్శించెదము. ప్రస్తుతము పౌరసత్వపు హక్కులను పట్టివి కొన్ని గలవని తెలిసికొనిన చాలును. అందరికి పౌరసత్వపు హక్కులు గలవా?

సంఘమునందుగల వ్యక్తులందరికిని పౌరసత్వపు హక్కులను పొందుఅర్హతకలదా? నేడీప్రశ్నకు సమాధానము అర్హతకలదని, పూర్వమునందొకప్పుడు సంఘమునందు పౌరులనియు, బానిసలనియు రెండు తెరగులను వ్యక్తులుండెడివారు. పౌరసత్వపు హక్కులను కలిగినవారే పౌరులు. బానిసలనగా యిట్టి యర్హత లేనివారు. ఒకప్పుడు స్త్రీలును పౌరసత్వపు హక్కుల కనర్హులుగానే పరిగణింపబడిరి. రానురాను కొంత కాలమునకు సంఘము బానిసత్వమును నిర్మూలము జేసి యీ భేదమును తొలగించెను. ఈ యన్యాయమిప్పుడు పూర్తయినంత ఘోరముగా నెందును లేనప్పటికిని, కొన్ని రాజ్యములందు మరియొక రూపమున చెలామణి యగుచునే యున్నది. కాని మొత్తము మీద నాగరికతగల రాజ్యము లన్నిటిలోనును యిప్పుడు ప్రతివ్యక్తియు పౌరుడనియే చెప్పవచ్చును. తాత్కాలికముగా పౌరుడీ హక్కులను కొన్ని కారణములచే గోలుపోవచ్చును. ఘోరములకు కొన్ని నేరములు చేసి శిక్షింపబడినవారు కొంతకాలమువరకీ హక్కులకు దూరమగుచున్నారు. యుక్తాయుక్తజ్ఞానములేని అల్పవయస్కులు బుద్ధిచాంచల్యులకు మొదలగువారు యీ హక్కుల కనర్హులుగా నెంచబడుచున్నారు. కాని యీ యనర్హతలు నిమిత్తమాత్రములు: శాశ్వతములు గావు. అల్పవయస్కుడు వయః పరిపక్వము పొందుటతోడనే పౌరుడగుచున్నాడు. అట్లే బుద్ధిచాంచల్యునకు బుద్ధిస్థిమితి మేర్పడుటతోడనే యీ హక్కుల కర్హత కలగుచున్నది. పౌరసత్వపు హక్కులందరికిని యేర్పడియున్నను, లేకున్నను, పొందుట కర్హతమాత్ర మందరికివి గలదు. కావున నేటికాలమున సంఘమునకును పౌరులకును భేదములేదనియే చెప్పవచ్చును.

పౌరుడగుటకు పద్ధతులు

ఒకానొక రాజ్యమున పౌరుడగుటకు ముఖ్యమగు మార్గము లెవ్వియనిన(1) ఆరాజ్యమున పౌరులగు తల్లిదండ్రులకు జన్మించుట (2) ఆదేశమున ఒక నిర్ణీతకాలము నివసించుట (3) అందు ఆస్తిని సంపాదించుట. విదేశీయులపైన తెల్పిన 2, 3 మార్గములద్వారా యొకానొక రాజ్యమున పౌరులు గావచ్చును. సాధారణముగా విదేశీయులొకరాజ్యమును ప్రవేశించినప్పుడు వారికట్టి హక్కులను యుండనేరవు. కాని అట్టివారి విషయమున జూపవలసిన మర్యాదలు కొన్ని గలవు. ఈ విషయము అంతర్జాతీయ నిర్ణయములకు సంబంధించినది గనుక యిచ్చట వదలివేసెదము.

దేశము

సామాన్యభావమందు దేశమనగా యొక ప్రత్యేకజాతి నివసించెడు సీమ యని యర్థము. ఇదుల కుదాహరణముగా, చైనాదేశమునగల చైనాజాతివారు నివసించెడు సీమ; బ్రిటిష్ దేశమనగా, బ్రిటిష్జాతివారు నివసించెడు భూమి రాజకీయ శాస్త్రమున దేశమనగా యొకానొక రాజ్యముయొక్క యాక్రమణయందున్న భూభాగమని వ్యక్తమగుచున్నది. అనగా యా రాజ్యముయొక్క యధికారము భూమిపైనెంతవరకు చేలామణియగునో యంతవరకును గల దేశమంతయు ఆ రాజ్యమునకు చెందిన దగుచున్నది. బ్రిటిష్ దేశమనిన బ్రిటిష్ వారుండెడి బ్రిటిష్ దీవులేగాక, కెనడా, దక్షిణాఫ్రికా, ఇండియా, ఆస్ట్రేలియా మొదలగు బ్రిటిష్ ప్రభుత్వమునకు లోబడిన సీమలన్నియునని, గ్రహించవలెను. సాధారణముగా రెండుదేశములకు మధ్యపరిహద్దు సముద్రమో, పర్వతములో లేక నదియో యైయుండును. ఇట్టి ప్రకృతిసిద్ధమగు సరిహద్దులేనపుడు గుర్తుగా రాళ్ళను పాతుట మూలముగా హద్దు నిరూపింపబడుచున్నది. సరిహద్దు సముద్రమైనపుడు తీరమునుండి యొకటుపాకి పేల్చిన దానికంటు యెంతదూరము పోవునో అంతవరకు గల సముద్రభాగము కూడా ఆరాజ్యమునకే చెందుచున్నది.

లేక నదిగాని పర్వతముగాని సరిహద్దున యున్న ఆ నదిలేక పర్వతము లేదో యొకప్రక్కనున్న రాజ్యమునకు చెందును. కొన్నిచోట్ల యిరు ప్రక్కలవారును సమాన హక్కులు కలిగి యుండవచ్చును. తరువాత దేశమునకు పైనున్న ఆకాశ మంతయును, లోనున్న భూగర్భ మంతయును ఆ రాజ్యమునకే భుక్తమగుచున్నది.

మన విద్యావిధానము ఏలా వుండాలి?

సత్యమూర్తిగారి సూచనలు

నిర్బంధ ప్రాథమికవిద్య: బాలబాలికలకు ఒకే పాఠశాల

మదరాసు, డిసెంబరు 4:—

'భారతదేశంలో విద్యావిధానం ఎలా వుండాలి?' అనే విషయాన్నిగురించి నిన్న సాయంత్రం రాయపేటలో మెస్టన్ కాలేజీలో వుపన్యసిస్తూ శ్రీ సత్యమూర్తిగారు తమ అభిప్రాయాలను వెలువరించారు. మెస్టన్ కాలేజీ ప్రిన్సిపాలుగారు అధ్యక్షత వహించారు.

సత్యమూర్తిగారు యిలా వుపన్యసించారు.

మనదేశంలో ప్రజాప్రభుత్వం నెలకొని ఆదర్శప్రాయంగా పరిపాలనసాగాలని మనమంతా కోరుచున్నాము. అలాజరగాలంటే, దేశంలోని ప్రతివ్యక్తికీ, మనదేశపుసమస్యలు, అంతర్జాతీయ సమస్యలు తెలియాలి. అందుకు విద్య అవసరం. దేశంలోని జనులలో నూటికి నూరుమంది విద్యావంతులై వుంటేనేకాని, ప్రజాప్రభుత్వం సరిగా సాగదు. స్వరాజ్యసంపాదన మనకు ఎంత అవసరమో, దేశంలో విద్య అంత అవసరం. కాని, యిప్పటినుంచీ, నిర్బంధప్రాథమికవిద్యావిధానాన్ని అమలులో పెటినప్పటికే, దేశమంతా విద్యామయం కావాలంటే అధికము మీద పంచవర్షాలు పడుతుంది. అందుచేత నాలుగైదేళ్లలో నే దేశములోని ప్రజలందరికివిద్య నేర్పాలి అనినుడము ఆశించినట్లయితే, వయోజన విద్యావిధానాన్ని అమలులో పెట్టాలి.

వయోజనవిద్య

వయోజనవిద్యఅంటే పెద్దవాళ్లనందర్నీ పాఠశాలకు పంపించి, పలకలతోటిపుస్తకాలతోటి చదివించక్కరలేదు. ట్రావెలింగులైబ్రరీలక్కరలేదు. వూరూరు తిరిగి, గ్రామస్థులకు రాజకీయ, సాంఘిక, చారిత్రిక, విషయాలను బోధించేవారు కావాలి. సినిమాలవల్లనూ, రేడియోలవల్లనూ, ప్రజలకు యెంతో విజ్ఞానాన్ని కలిగించవచ్చును. తమిళదేశంలోని సినిమాలను చూస్తే అసహ్యము కలుగుతోంది, డబ్బు దోచుకోడానికి, పౌరాణికగాథలను, అసహ్యమైన బూతుగాథలనూ సినిమాతీస్తున్నారు. కాని, ప్రజలకు విజ్ఞానాన్ని కలిగించే సినిమాలను మనవారు తియ్యటం లేదు.

మనదేశీయుల అజ్ఞానం చాలా ఎక్కువగా వుంది. ఆఅజ్ఞానాన్ని పోగొట్టడానికి మనంచెయ్యవలసినకృషి చాలా ఎక్కువగావుంది. దీనికోసం, టాకీ సినిమాలను, రేడియోలను ఉపయోగిస్తే ఎక్కువసేపు జరుగుతుంది మదరాసులోనూ, తిరుచినాపల్లిలోనూ బ్రాడుకాస్టింగు స్టేషనులు పెట్టి వాటివల్ల ఎంత మంచి లాభం పోందగలమో చూస్తున్నాము. 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం, బ్రాడుకాస్టు చెయ్యవలసిన అంశాలు యే రాష్ట్రంలో ఆ రాష్ట్ర ప్రభుత్వమువారి యిష్టము ప్రకారము చేసికొనవచ్చును. దాంట్లో, కేంద్రప్రభుత్వంవారు జోక్యముకలుగజేసుకోడానికి వీలులేదు. గ్రామస్థులకు విద్యను యివ్వాలంటే వారికి విద్యాలభాన్ని బోధించి వారిమనస్సుకు నచ్చచెప్పాలి. వారి అవసరాలను కష్టసుఖాలను వారికి బోధించాలి.

గ్రామపెద్దలు

ఇన్నాళ్లూ గ్రామపెద్దలుగా వున్నవారిలో, కొత్తరకాన్ని యేర్పాటు చెయ్యవచ్చును. నిరుద్యోగులై గ్రాడ్యుయేట్లనూ అండర్ గ్రాడ్యుయేట్లనూ పల్లెటూర్లకి పంపించాలి. పంపించేముందు వారికి ఆరునెలలు ట్రేయినింగు యివ్వాలి. ఒక్కొక్కరికి 5 సంవత్సరముల కాలము, ప్రభుత్వమువారే మాసవేతనము యివ్వాలి.

వార్తాపత్రికలను గ్రామస్థులకు చదివినిపించడమూ, గ్రామోద్యోగులలో వుండే లంచగొండితనాన్ని పోగొట్టడమూ, ప్రజలహక్కులను వారికి తెలియపరచడమూ మొదలగు విశాల గ్రామోజ్జీవనం కొనసాగించెయ్యడమే అతనివిధి. సంవత్సరాల తరువాత సరకర్మ వెంటువారు, అనితికి జీతం యివ్వక్కరలేదు.

అతనివల్ల తమ గ్రామానికి లాభం కలిగిందనీ, కలుగుతోందనీ గ్రామస్థులు గుర్తించినట్లయితే, గ్రామస్థులే అతన్ని, అతనికి కావలసిన సౌకర్యాలన్నీ కలిగించి తమ గ్రామంలో అటి పెట్టుకుంటారు.

ఏదో కొంతవరకు చిన్నప్పుడు చదువుకొన్న, పెద్దవారు వారి చదువును మరిచిపోకుండా ట్రావెలింగు లైబ్రరీలను యేర్పాటు చెయ్యవచ్చును. చక్కని అందమైన పుస్తకాలను అచ్చువేసినట్లయితే, ప్రతివారూ, ఆ పుస్తకంలో ఏముందో చూద్దామనుకుంటారు. చక్కని భావములో వ్రాయించినట్లయితే, ఒక్క పదిపంక్తులు చదవగానే ఆ పుస్తకాన్ని కొని చదువుకుందామనుకుంటారు. అందుచేత, చక్కని భావములో అందంగా పుస్తకాలను అచ్చువేయించి ట్రావెలింగు లైబ్రరీలలోవుంచాలి.

నిర్బంధ ప్రాథమికవిద్య

వార్ధా విద్యావిధానం ప్రకారం, బాలబాలికల కందరకూ, అయిదోఏడు మొదలు, పన్నెండో ఏడువరకూ నిర్బంధ విద్యాబోధన వుండవలసినదే, ఈ విద్యాబోధ మాతృభాషలో జరగాలి. ఉచితంగా లభించాలి. మన దేశంలో దరిద్రదేవత తాండవిస్తూన్నప్పుడు, దరిద్రుల బిడ్డలకు ఉచితవిద్యాబోధ యిచ్చితీరవలసినదే. విద్యాపన్ను అనేపేరుతో భాగ్యవంతులనిగ్గరనుంచి ఎక్కువపన్ను వసూలు చేసి, బీదల బిడ్డలకు చదువు చెప్పించాలి.

స్కూళ్లలో పాఠాలు చెప్పవలసిన టెక్స్టు బుక్కులను, అనుభవశాలురైన ఉపాధ్యాయుల చేత వ్రాయించి, ప్రభుత్వంవారే ప్రచురించాలి. బీదబాలురకు ఆ పుస్తకాలను ఉచితంగా యివ్వాలి. టెక్స్టుబుక్కులను నిర్ణయించడంలో అపరిమితమైన లంచగొండితనం వ్యాపించివుంది. అందువల్ల పాడుపుస్తకాలు ఎన్నో, టెక్స్టు బుక్కులవుతున్నాయి. యీపద్ధతి పోవాలి.

రోజుకు నాలుగుగంటలచొప్పున, వారానికి ఆరురోజులు విద్యాబోధనచేస్తే చాలు. అంతకన్న ఎక్కువకాలం విద్యాబోధనకు అవసరం లేదు.

వృత్తివిద్యలు

ప్రాథమిక విద్యావిధానంలోనే, బాలబాలికలకందరికీ ఏవో చేతిపనులను నేర్పవచ్చును. కాని, ఆ చేతిపనులు వారి భుక్తికి సంపాదనకొరకు మాత్రము నేర్పరాదు. అంత చిన్నతనంలోనే, భుక్తి సంపాదనను గురించి వాళ్లకి చెప్పడం చాలా అన్యాయం.

సంగీతం, డిల్లు, జాతీయ వ్యాయామక్రీడలు, పరిశుభ్రత మొదలైనవి బాలురకు చిన్నప్పటినుంచీ నేర్పాలి. పిల్లల్ని ఒకవూరునుంచి యింకొకవూరు, ఎక్స్కర్షనులమీద తీసుకొని వెళ్లడం మంచిది.

బాలురకూ, బాలికలకూ ఒకే పాఠశాల వుండాలి. చిన్నప్పటినుంచీ కలసిమెలసి వున్నట్లయితే స్త్రీ పురుష భేదాన్ని పాటించడం తగ్గి, బాలబాలికలకు కామజ్ఞానం పోతుంది. అందువల్ల సంఘానికి చాలా మేలు కలుగుతుంది ఎలిమెంటరీ స్కూళ్లకి పురుషులకన్న స్త్రీలే ఉపాధ్యాయులుగా వుండటం మంచిది.

ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు సరియైన జీతం, ఉద్యోగం పైన నమ్మకం ఉంటేనేకాని, వారు నిశ్చింతతో పని చెయ్యలేరు. వారికి గౌరవం, మర్యాదలు వుండకపోతే వారు సరిగా పని చెయ్యలేరు. ఈ విషయంలో ప్రభుత్వంవారు శ్రద్ధతీసుకోవాలి. టీచర్లు పంచాయితీ బోర్డుల ఆధిపత్యంలో పనిచెయ్యాలి. వారి ఉద్యోగాలు మాత్రం, రాష్ట్రప్రభుత్వం వారిచేతులో వుండాలి.

విద్యార్థులకు పాఠశాలలలో దేశభక్తిని నేర్పాలి. మంచి నడతను నేర్పాలి. కాని మతబోధ పాఠశాలలో నేర్పనక్కరలేదు. మనదేశంలోని ప్రతివారూ నాలుగు భాషలు నేర్చుకోవాలి. మాతృభాష; సంస్కృతము, ఇంగ్లీషు, హిందూస్తాని.

యెలిమెంటరీ మిడిలరీ ట్రైనింగు కూడా మన పాఠశాలలో పెట్టడం చాలా అవసరం. సెకండరీ పాఠశాలలను, జిల్లాబోర్డు వారి ఆధీనంలో నుంచి తీసివేసి, రాష్ట్ర ప్రభుత్వమువారి అధీనంలో వుంచాలి.

మన విశ్వవిద్యాలయాలు, ఒకొకటి ఒకొక శాస్త్రాన్ని ప్రత్యేకంగా బోధించడానికి పూనుకున్నట్లయితే, ప్రతి విశ్వవిద్యాలయానికీ, దేశంలోని అన్ని మూలల నుంచీ విద్యార్థులు వస్తారు. అంతర రాష్ట్రీయ సౌమ్యభావాన్ని పెంపొందించుకోడానికి విద్యార్థులకి అవకాశము కలుగుతుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టప్రదాన సమయములో ఉపన్యసిస్తూ ప్రధాన మంత్రి యిదే అభిప్రాయాన్ని వెలువరించారు. ఇది చాలా చక్కని అభిప్రాయము.

పై అభిప్రాయాలను తెలియపరుస్తూ, లలిత కళలను పెంపొందించ వలసిన ఆవశ్యకతను గురించి శ్రీ సత్యమూర్తిగారు వివరించారు.

డోర్నకల్ అధ్యక్షప్రభువు (బిషన్)

వీరు గత ఏప్రిల్ ఆరంభమున మనదేశమును విడిచి ఇంగ్లండు అమెరికా దేశములను దర్శించిరి. ఈనెల 29 వ తేదీని డోర్నకల్ అధ్యక్షమండల మంతటను జయప్రదముగ జరుగబోవు తమ రజతోత్సవమును (Silver Jubilee) కొద్ది దినములు ముందుగ (2-12-37 న) డోర్నకల్ చేరిరి.

16-వ ఆంధ్ర రాష్ట్రీయ వైద్యసమ్మేళనము

పార్వతీపురమున జనవరి 3, 4, 5 తేదులలో జరుగును

విజయవనగరం, డిసెంబరు 2:—

ఆంధ్రవైద్యమండలి ప్రధానమంత్రి కవిరాజ శంభర సూర్యనారాయణశాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు:—

పైనమ్మేళనము విశాఖపట్టణముజిల్లా పార్వతీపురమున 1938 సం॥రం జనవరి 3, 4, 5-వ తేదీలయందు శ్రీయుత పసునూరి వీరభద్రస్వామిశ్రేష్ఠి బి. ఏ., ఎం. ఎల్. సి. ఆంధ్ర వైద్యసమ్మేళన పత్రికాసంపాదకులువారి అధ్యక్షతక్రింద జరుగును. నిబంధనలు మొదలగు వివరములు ఆహ్వానములయందు ప్రచురించడమగును. ఆంధ్రవైద్యులను, ఆయుర్వేద వైద్యాభిమానులును ఈసమావేశమునకు దయచేసి యిద్దాని జయప్రదముగా నొనరింప ప్రార్థితులు.

27-వ సి. భా. వైద్యసమ్మేళనము 1936 సం॥రం డిశంబరుమాసమున తుదివారములలో నాగపూర్‌నందు జరుగును. సమ్మేళనతిథి నిర్ణయము ఇంకను జరుగలేదు. నాగపూరునకువెళ్లు ఆంధ్ర వైద్యమండలి ప్రతినిధులు 3-వ తేదీకి పార్వతీపురం 16-వ ఆంధ్రరాష్ట్రీయ వైద్యసమ్మేళన తిథులు రెండుమూడుదినములు వెనుకకు మార్చడమగును. అట్లు మార్చుట సంభవించునపుడు విషయము పత్రికామూలమునను, ఆహ్వానములయందును డిశంబరు 16-వ తేదీలోపుగా ప్రచురించడమగును.

ఆయెడతెగని దగ్గును పోగొట్టుకొనుము

యెడతెగక యెల్లపుడు వేధించుచున్న దగ్గును జలుబును పోగొట్టుకొనుటకు అమోఘమైన చికిత్స పెప్సు బిళ్లలను వాడుటయే. ఇవి విమనివారకమైనవి. చప్పరించవలెను. అవి గొంతు రాచుకొని మాట సరిగా రాక బొంగురు పోయినపుడు గూడ బాగుగా పని చేయును.

పెప్సు బిళ్లలు నోటిలో కరిగినపుడు వాటినుండి ఔషధీకృతమైన ఘాటు వాసన బయలుదేరి శ్వాసముతో కలిసి సరాసరి గుండెలోనికి ఊపిరితిత్తులలోనికి వ్యాపించును. అందువల్ల అచట గల జబ్బు వెంటనే నిమ్మళించును. గొంతు శ్వాసనాళములు వాచినపుడు గూడ పెప్సు బిళ్లలు గుణమిచ్చి స్వస్థతగూర్చును. గొంతులో కఫమును తెగగొట్టి ఊపిరి ధారాళముగా ఆడునట్లు చేయును. పెప్సు బిళ్లలు, దగ్గు పడికము, జలుబు వగైరాలను మాన్పును.

ప్రతి పెప్సు బిళ్లకు చుట్టు తెల్లని పెరుసుకాగితము చుట్టబడియుండును. ఏ మందుల దుకాణములో నైనను పెప్సు బిళ్లలు సీసా ఒక రూపాయ వంతున అమ్మబడును.

ఏజంట్లు:—

దాదా అండ్ కో, లిమిటెడ్.

పి. టి. మద్రాసు

పెప్సు విమనివారకమైన ఆఘ్రాణగుళికలు

పెప్సు PEPS

బలహీనము, నరముల బలహీనము

రక్తహీని

మొదలగు వాటికి

Deschiens' syrup

డెస్చిన్సు సిరపును ఉపయోగించుము.

ఇది ఆరోగ్యమును, బలము నివ్వగలిగినదని, 80,000 వైద్యులుఒప్పుకొనియున్నారు. డెస్చిన్సు, పారిస్ అను మార్కును, గమనించుము. అన్నిచోట్లను దొరుకును.

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడునుగాని, చెవికి సంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును. చెవిటివారు స్వచ్ఛముగా వింటురు. చెవుడు కొంచెమైనను ఎక్కువగా నున్నను, పూర్తిచెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరములవలనగాని, నరములబలహీనతవలనగాని, గొంతునుపవలనగాని, ముక్కు మరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానము లేకుండ మానును. చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈ ఔషధముచే వందలకొలది చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. నర రు. గ, పోస్టేజీ అ. 9

ప్రతిమందుల దుకాణములో దొరుకును.

హోల్‌సేల్ స్టాకిస్టులు:—అప్పా అండ్ కంపెని, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

ENVIABLE!

Says "The Capital", The Well-known Financial Weekly of Calcutta.

"The Western India Life Insurance Company Limited, Satara City, is amongst those Indian Life Offices, that have from a very small beginning developed into a sound and well established concern in a manner which might be well envied b many of its larger competitors in the field."

Dated 26—8—37.

SPLENDID BONUS

Triennial Per Thousand Whole Life & Endowment

Rs. 75 Rs. 60

MANAGER,

WESTERN INDIA LIFE INSURANCE COMPANY Ltd., SATARA.

Messrs. Kommareddi Brothers,

Organizers for Northern Circars, Eastern Street, Ellore. (Dist. W. Godavari).

ఆంధ్రదేశవార్తలు

తణుకు

నూతన దేవాలయమున భగవత్ప్రతిష్ఠ

తణుకు, డిశంబరు 1:—

తణుకులో శ్రీరామ బాలభజన సమాజము వారిచే నూతనముగా నిర్మింపబడిన దేవాలయమున డిసెంబరు 6 వ తేదీ ఉదయం 8 45 గంటలకు శ్రీరామచంద్రుని ప్రతిష్ఠచేసెదరు. శతావధాని వెల్లిపిల్ల వెంకటశాస్త్రిగారు ఈమందిరప్రారంభోత్సవము జరిపెదరు. (ఉ. వి.)

కాకినాడ

విశ్వబ్రాహ్మణ మహాసభ

(ప్రత్యేకవిలేఖరి)

కాకినాడ, డిసెంబరు 3:—

కాకినాడ పట్టణ విశ్వబ్రాహ్మణ మహాసభ, 29-11-37 న జరిగినది. దీని గావించిన తీర్మానములలో శ్రీ కాశీవాసుని వాగీశ్వరరావు పంతులుగారి ఆరోగ్యము కోరుట కు, ఆంధ్రవిశారద తాపీ ధర్మారావునాయుడుగారికి కృతజ్ఞత తెలుపుటయు, రాజమండ్రిలో జరిగిన ఆంధ్రవిశ్వబ్రాహ్మణ బాలవితంతు వివాహ సంపర్కగణ సమస్యా పరిష్కార మహాసభా తీర్మానముల యెడల నిరసనమును తెలియబరచుటయు అనునవి ముఖ్యములు.

కడప

నిర్దోషియని వదలివేయుట

(స్వకీయ విలేఖరి)

కడప, నవంబరు 29:—

చిత్తేలు పోలీసువారివలన 307 సెక్షన్ క్రింద నేరము మోపబడిన కేసులో కడపజిల్లా జడ్జీగారు ప్రాసిక్యూషన్ వాదనను నమ్మక ఆసెషర్ల అభిప్రాయముతో ఏకీభవించుతూ నిన్న వెంకటిగాడు మరియిద్దరిని విడుదల గావించిరి. వెంకటిగాడు మలేయార్వరము కాపుగాస్థుడు. బక్కవాడు అను వానిభార్య ఎల్లిని తేవదీసుకొని వచ్చినట్లు కొన్ని నెలలు అయినతర్వాత ఆమెను భర్త మరల తీసుకొని వెళ్లినట్లు, బక్కవానిమీద కక్షితీర్చుకొనుటకై ముద్దాయి తిగలిగాతితో కొట్టినట్లు ప్రాసిక్యూషన్ వాదనముద్దాయి తా నాసమయమున అచట లేకలేవని వాదించెను.

రాజమండ్రి

మహాత్ముని ఆరోగ్యమును గురించి ప్రార్థనలు

(స్వకీయవిలేఖరి)

1-12-37 తేదీని బ్రహ్మానందభవనములో మ. రా. శ్రీ మారేపల్లి వెంకటసుబ్బరామశాస్త్రిగారి యాజకత్వమున జరిగిన సభలో మహాత్మునకు పత్యేకముగ ఆరోగ్యము కలుగుగాక యని కోరుచు మ. రా. శ్రీ అరవ అప్పనారాయణమూర్తిగారు ప్రార్థనలను జరిపిరి.

రాజమండ్రి వర్తకులలో నొకరగు శ్రీయుత అకుల పక్కిరాయణమూర్తిగారు నిన్న మూడు వేలమంది బీదలకు అన్నదానమును చేసిరి.

చెఱుకువాడ నరసింహంగారి ఉపన్యాసం

స్థానిక కాంగ్రెసుసంఘమువారి యాజమాన్యమున నిన్న సాయంకాలము పాలుచౌకలో బహిరంగసభ జరిగెను. ఈసభకు డాక్టరు కే. యల్. నరసింహారావు గారధ్యక్షత వహించిరి.

రానున్న మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకే వోట్లనిమ్మని హెచ్చరించుచు శ్రీయుత గాడేపల్లి సూర్యనారాయణశర్మగారుపన్యసించిరి.

మ. రా. శ్రీ చెఱుకువాడ నరసింహంగారు మాట్లాడుచు జమీందారిపద్ధతిని తీసివేయవలెననియు, ముక్తా అమరికము పద్ధతిని మన్నించవలెననియు, వడ్డీవ్యాపారము వృత్తిగా నుండకుండునట్లు ఏర్పాట్లు చేయవలెననియు, యిప్పుడు అమలులోనున్న కోర్టులు ప్రజలకు ఏమి లాభకారిగా లేవనియు, ప్రతిగ్రామములోను పంచాయితీకోర్టు లుండవలెననియు, జీతములను తగ్గింపవలెననియు, ప్రజల కుపయోగకరమగు బ్యాంకులు, సినిమాలు మొదలగునవి గవర్నమెంటు చేతులలోనే పూర్తిగా నుండవలెననియు నుడివిరి.

బంగాళీలకు బంగాళరాష్ట్రము ప్రత్యేకముగ అనేక సంవత్సరములనుంచి యున్నదనియు, కాని వ్యవహారమంతయు ఇంగ్లీషులోనే జరుగుచున్నదనియు, కాసనసభలలో, కోర్టులలో అదితన గవర్నమెంటు శాఖలలో పనిచుకియు తెలుగుద్వారానే జరుగవలెననియు, యీ పద్ధతి పంగీకరించియే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము కావలెనని కోరవలెననియు నుడివిరి.

ఆంధ్ర విశ్వవిద్యాలయము స్థాపింపబడి 11 సంవత్సరము లయినను యింతవరకు తెలుగు భాషకు ప్రాముఖ్యత రాలేదనియు, అన్నిశాస్త్రములు తెలుగు భాషలోనే నేర్పవలెననియు, యిప్పటున్న ఆంధ్ర విశ్వవిద్యాలయము పలువ ప్రజలకేమియు లాభము లేదనియు నుడివిరి.

అన్నిశాస్త్రములను తెలుగు భాషద్వారా నేర్పవలెనని ఆంధ్ర విశ్వవిద్యాలయము వారిని కోరుచు సభవారొక తీర్మానమును ఏకగ్రీవముగా గావించిరి.

వందనములతో సభ ముగిసెను.

గుంటూరు

తాలూకా గ్రంథాలయ ప్రారంభోత్సవము

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, నవంబరు 30:—

27-11-37 వ తేదీ గుంటూరు శారదా నికేతన భవనములో గుంటూరుతాలూకా గ్రంథాలయ సంఘము స్థాపించుటకు సభ జరిగెను. శ్రీయుత డాక్టర్ వి. యస్. శర్మ (ప్రొఫెసర్ హిందీ బర్గు జర్మని) వారిచే ప్రారంభోపన్యాసము గావింపబడెను. సభకు శ్రీయుత రాయపాటి వెంకటరావుపంతులుగారు అధ్యక్షతవహించిరి. గ్రంథాలయములనుగురించి, విశేషములందలి గ్రంథాలయములనుగురించి శ్రీ పంచపర్వి ఉపేంద్ర శర్మగారు ఉపన్యసించిరి. అధ్యక్షుని అంతోపన్యాసముతో సభ విరమించబడెను.

జీవకారుణ్య ప్రచారము

గుంటూరువారు నెలకొల్పబడిన జీవకారుణ్య సంఘమువారు జంతువులిని మన్నింపులకు ప్రతి పేటలోను అనేక ఉపన్యాసములు గావించుచున్నారు. దాని ఫలితముగా తెలుగుసంఘములోను మరి యితరసభలయందును చాలమంది జాతిర్లకు గావించు జంతుబలులకు చందాలు యిచ్చుచున్నారు. యీ వద్దు ఆదివారప్రాంతమున పాతగుంటూరులో జాతరలుచేయు పట్టుదలతో ప్రయత్నములు గావించుచున్నారు.

తాడేపల్లిగూడెము

పంచాయతీకోర్టు అధ్యక్షుని ఎన్నిక

(స్వకీయవిలేఖరి)

తాడేపల్లిగూడెం, డిశంబరు 4:—

తాడేపల్లిగూడెం గ్రామపంచాయతీ కోర్టుకు మొన్నటిరోజున అధ్యక్షునియెన్నిక జరిగినది. గ్రామమునసబుగారును, మిఖాసాదారులు నగు మ. రా. శ్రీ దామోదరపురపు వెంకటనరసింహ అప్పారావుపంతులుగారు పోటీలేకుండగ, నేకగ్రీవముగ అధ్యక్షునిగా నెన్నుకొనబడిరి.

గజదొంగ పట్టుబడుట

దొంగతనమునుచేయుటకు వచ్చుచున్నాడని వార్త తెలియుటచేత, యేలూరు కాపురస్తుడగు గజదొంగయు, నిదివరలో 15 శిక్షలు వనుభవించినవాడునగు మేదినిరావు తిరుతిరాయుడులను కన్నగానిని మా గ్రామపంచాయతికోర్టు అధ్యక్షుడును, గ్రామవెజిలెన్సుకమిటీ అధ్యక్షుడును, గ్రామమునసబుగారునగు, మ. రా. శ్రీ దామోదరపురపు వెంకటనరసింహ అప్పారావుపంతులు గారు మిసుల చాకచక్యముగా పట్టుకొని రిమాండులో నుంచిరి. వీనినిగురించి పోలీసువారు దర్యాప్తు జేయుచున్నారు.

ఆదవాని

పురపాలకసంఘ ఎన్నికలు

(స్వకీయవిలేఖరి)

ఆదవాని, డిశంబరు 3:—

రాబోవు ఆదవాని మునిసిపల్ ఎన్నికలకు బళ్ళారిజిల్లా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘమువారు పై ఎన్నికలకు ప్రతివార్డునకును కాంగ్రెస్ అభ్యర్థులను నిలువబెట్టి కాంగ్రెసుకు జయము కలుగునట్లు కా॥ లి॥ సోమయాజులుగారును, భీమసేనరావుగారును తీవ్రప్రచారములు సాగించుచున్నారు. ప్రజలు అందరు యేకగ్రీవముగా కాంగ్రెస్‌కే వోటుచేయ నిశ్చయించినారు. తప్పక కాంగ్రెస్‌కే జయముకలుగునని ఆశించుచున్నారు.

జుమ్మానమీదు దీపోత్సవము

ఆదవానియందుండు ఈమసీదునందు మహమ్మదీయులు సుమారు ఎనిమిదివందల విద్యుద్దీపములను నాలుగువేల రూప్యములనుఖర్చుచేసి అమర్చినారు. ఈమసీదు గాలిగోపురము సుమారు నూరు అడుగుల ఎత్తుగలదు. ఇంతటి మసీదు యింతటి కట్టడములు బళ్ళారిజిల్లాలో లేదు, 2 12-37 తేదినాడు ఎనిమిదివందల లైట్లనువెలగించి చాతుర్వర్ణ్యములవారిని లోపలకుప్రవేశింపజేసిరి.

అన్నదానము

మేజిపోకు సంజీవప్ప శ్రేష్ఠిగారు దీదలకు అన్నదానముజేయించిరి. సుమారు రెండువేలకు పైగా బీదలు సంతృప్తిగా భోజనముచేసిరని తెలియుచున్నది.

శ్రీపోడశనామ సప్తాహ మహోత్సవం

శ్రీ ఈశ్వరనామ సం॥రం మార్గశిర శుద్ధ 2-టికి పరియగు ఆంగ్లేయ సం॥ 1937 డిశంబరు నెల 4-వ తేది శనివారము మొదలు 10-వ తారీఖువరకు అఖండ దీపారాధనతో నఖండనామ సంకీర్తన భజన, పూజ, భక్తి, జ్ఞానయోగములు మున్నగు విషయములను గురించి ఉపన్యాసములు, హరికథా, భాగవత కాలక్షేపములు మున్నగు కార్యక్రమములతో వెంకటగిరి పురమునందు శ్రీసప్తాహ మహోత్సవము జరుపబడును. కావ హిందూశ్రేయోభిలాషులగు సహృదయులెల్లరు తమ తమ శక్త్యానుసారము విద్యాధన బలాదులచే తోడ్పడి నీ మహోత్సవమునందు పాల్గొని భగవత్ప్రీతిని సంపాదించి మానవ జన్మోద్దేశమును నెఱవేర్చుదురు గాక.

స్వామి నిత్యానంద.

తిరుచానూరు

కాంగ్రెసు సంఘము

(ప్రత్యేకవిలేఖరి)

తిరుచానూరు, డిసెంబరు 4:—

చేటిదినము తిరుచానూరు కాంగ్రెసు మహాసభ నిర్మూరుపల్లి కాంగ్రెసు స్పెషల్ ఆఫీసర్ శ్రీయుత హెచ్. యస్. సింహంగారి అధ్యక్షతను జరిగెను.

శ్రీయుతశ్రీధర్, కృష్ణస్వామి నాయుడుగారు అధ్యక్షులుగనూ, శ్రీయుతులు కె. నరసింహగారు, కాళ్యవర్తిగను, శ్రీయుతులు టి. యస్. భావ్యం అయ్యంగారు, సి. శృంగారం, కృష్ణం కృష్ణస్వామిపిళ్లై, కార్యదర్శులుగను ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

పద్మావతి బ్రహ్మోత్సవము

ఇచ్చట శ్రీ పద్మావతి తాయార్ల బ్రహ్మోత్సవము నవంబరు 30-వ తేది ఆరంభమైజరుగుచున్నది. ఇకవరలో నుండిన విగ్నగ్రీపములు కొన్ని నెలల క్రిందట తీసివేయబడిన విషయమై జనులకు కొంగతియుండినను పెట్రోమాక్సు దీపములు విరివిగా వేసియుండుటచే ఆకొరతి కొంతవరకు పీడియుచున్నది. మామూలు మేరకు పందిళ్లు వగైరాలు చేయబడినవి. దేవస్థానములో వర్ణము చేయవలసిన పోట్లన్నిటికిని ఈ ఏడు చక్కగా వర్ణము వేసియుంటున్నారు ఆరోగ్యశాఖవారు ఆరోగ్య సంరక్షణమునకు తగు యేర్పాట్లు చేసియున్నారు. మధ్యముగా జనులను ఉన్నవారులకు ప్రోత్సుచేయు అంశము మంచి వాడ్య (మేళము) ములేని విషయమును అందరును నిరసించుచున్నారు. అన్నదానం శ్రీనివాసదాసుల వారున్ను కీ॥ శే॥ గురునాథ శెట్టిగారి కుమారులును బ్రాహ్మణ భోజనములకు యేర్పాట్లు చేసియున్నారు.

ఆరవ

ఆంధ్ర హోమాపతీ సభ

కాకినాడ, డిసెంబరు 4:—

ఆంధ్రరాష్ట్ర హోమాపతిసంఘ కార్యదర్శిగారు కాకినాడనుండి యిట్లు వ్రాయుచున్నారు:—

ఈనెల 18, 19 తేదీలలో బళ్లారిలో జరుగదలచుకొన్న ఆరవ ఆంధ్ర హోమాపతీ కాన్ఫరెన్సు కొన్ని అని వార్యకారణాంతరములచే వస్తుతము వలుపుజేయబడినది.

మ॥ గో॥ సోషియలిస్టుపార్టీ సభ

భీమవరం, డిసెంబరు 3:—

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు సోషియలిస్టుపార్టీ కార్యనిర్వాహకవర్గము 6-12 37 తేదీ మధ్యాహ్నం 1 గంటకు ఏలూరులో, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషియలిస్టుపార్టీ ఆఫీసులో సమావేశమగును.

ఆలూరులో ప్లేగుబాధ

ఆలూరు, డిసెంబరు 4:—

దుర్భిక్షములో అధికనూపమన్నట్లు, మూడు నెలలనుండి, ప్లేగుబాధతో గూడా పుండు వంటి చలి తటాలున ప్రారంభమయినది. ఇట్టి చలి పది సంవత్సరములలో ఎప్పుడును వుండలేదనుచున్నారు. దీనినుండి జ్వరములు ప్రారంభమయినవి.

ఈ తొమ్మిది సంవత్సరములు మీదిమీద వానపు దెబ్బతినుటవల్ల రైతులు నిర్వీర్యులైయున్నారు. గవర్నమెంటువారు పశువులకు మేతకొనుటకై అప్పుల నిచ్చుచున్నారు.

ఈనెల 8 వ తారీఖున ఫామిన్ కమిషనరు ఈ తాలూకాలయందు సంచరించెదరని తెలియవచ్చుచున్నది. (ఉ. వి)

కీ. శే. శ్రీమతి రావిపాటి వెంకటరత్నమ్మగారు

ప. గోదావరిజిల్లా పల్లిపు ప్రాసిక్యూటగుగారైన శ్రీయుత రావిపాటి రామారావుగారి ధర్మపత్ని శ్రీమతి వెంకటరత్నమ్మగారు తమ 34 వ ఏటనే, మొన్న ఉదయము మరణించిరని దెల్పుటకు విచారించుచున్నాను. శ్రీయుత వెంకటరత్నమ్మగారి పురమందు స్త్రీజనోద్యమములో అధికముగా పాలొనుచుండెడివారు. శ్రీమతి క్లబ్బునకు కోశాధికారిణిగా నుండిరి. ఈమె సర్ కే. వి. రెడ్డినాయుడుగారి అభిమానాప్తురాలు. ఈమె, 20 దినములక్రితమే ప్రసవించి, అంగువలనవే మరణించిరి. ఈమెకు 9 మంది సంతానముగలరు.

కాకినాడలో ఉపన్యాసము

కాకినాడ, డిశంబరు 3:—

నిన్నసాయంకాలము 4 గంటలకు కాకినాడ మిషన్ సెకండరీగ్రేడ్ ట్రేయినింగు స్కూలు టీచర్స్ అసోసియేషనువారు శ్రీపాకి పూడి సత్యనారాయణగారిని ఆహ్వానింపగా ఆయన ఒక గంటకాలము "ఆంధ్ర రాష్ట్రావశ్యకతను" గురించి యుపన్యసించుచు తొల్లింటి ఆంధ్ర వైభవము ప్రారంభముతో నేటివరకుగల యావత్తు చరిత్రము స్థితిగతులను ప్రబోధకరముగా వివిధాంశములు చెప్పిరి.

రమణాశ్రమములో తపాలాఫీసు

తిరువణ్ణామలై, డిశంబరు 2:—

తిరువణ్ణామలై సమీపమున నుండు శ్రీరమణాశ్రమమున అక్కడి జనుల సౌకర్యార్థము ఒక బ్రాంచి తపాలాఫీసు డిశంబరు 1 వ తేదీ నుండి తెరవబడెననియు, యిక మీదట ఉత్తరములు వ్రాయువారు రమణాశ్రమము ఎస్సుపెరిమెంబల్ పోస్టాఫీసు యం. 496, తిరువణ్ణామలై - అని వ్రాయవలెనని ఆశ్రమ సర్వాధికారి తెలుపుచున్నాడు.

ఒరిస్సాలో కాంగ్రెసుప్రచారము

(ప్రత్యేకవిలేఖరి)

నారాయణపట్నం, డిసెంబరు 3:—

నవంబరు 28 వ తేదీని నారాయణపట్నంలో కాంగ్రెసుసంఘము స్థాపింపబడినది. ఈప్రాంతములకు కాంగ్రెసుసంఘము వొక్కటిమాత్రమే వున్నది. జయపురం ఏజన్సీలోచేరిన నారాయణపట్టణం చుట్టుపట్ల కోరు, కొండకోర, జాతాపు మొదలగు జాతులవారు సుమారు 50 గ్రామములవారు ఆనాటిసభకు హాజరయిరి.

మహాగాజశ్రీ మల్లవరపు వెంకటరామమూర్తిగారు ఆనాటిసభకు అధ్యక్షులుగా ఆహ్వానింపబడిరి. శ్రీయుత బరాటం జగ్గారావుగారిచే ఆహ్వానసంఘముతరపున ఆహ్వానింపబడిన తరువాత రామమూర్తిగారు గంభీరముగా రెండుగంటలసేపు నారాయణపట్టణ గ్రామస్థులకును, వచ్చిన కొండజాతులవారికిని ఉపన్యసించిరి. సులభముగ శైలిలో వారందరికి కాంగ్రెసుఅవసరమో, మహాత్మాగాంధిగారెవరో, కాంగ్రెసు చేయుచున్న కృషి, ప్రతివారును ముఖ్యముగా బీదవారును, కష్టజీవులును, కాంగ్రెసూందు చేరవలసినఆవశ్యకత, కాంగ్రెసుచేసిన త్యాగము, ప్రస్తుతము కాంగ్రెసుచే పాలింపబడుచున్న ప్రభుత్వవిధానము, కాంగ్రెసువారు ఏయేపనులు చేయుటకు నిశ్చయించుకొన్నారో విపులముగ చెప్పిరి. తరువాత కొండజాతులందు జరుగుచున్న వెట్టి కొట్టుల డోలీలలోమనుష్యులనుమోయుటకూలి యివ్వకనే కూలిపని వెట్టిగా చేయించుకొనుట, తక్షణం కొండవారు మానివేయవలసినదిగాకోరిరి. మహాత్మాగాంధిగారికి అత్యంత ప్రియమగు మద్యపాననిషేధము ముఖ్యముగా అంతటకు జరుగునట్లు చేయగోరిరి. ఇంతేగాక కొండవారలకు పూజ్యనీయములగు మూరనిచంద్రభగవానులతోపాటు గాంధిమహాత్మునికూడ పూజించమనియు, యెల్లప్పుడు కాంగ్రెసునే నమ్మి యుండమనియు, విశేష సంఖ్యాకులు కాంగ్రెసువారు చేరి, గ్రామ కాంగ్రెసుసంఘములు స్థాపింపమనియు కోరిరి. ఆఖరున వారిని, అవసరమైనచో ఒరిస్సారాష్ట్ర (కాంగ్రెసు) ప్రభుత్వప్రధానమంత్రిగారగు విశ్వనాథదాసుగారికిని తెలియపరచు కొమ్మని హెచ్చరించుచు సభ ముగించిరి.

అంతట నారాయణపట్టణం సంఘమునకు మ॥ బరాటం జగ్గారావుగారు అధ్యక్షులుగను మ॥ కొత్తకోట చినపట్టాభి నారాయణగారు కార్యదర్శిగను యెన్నుకొనడమయినది. కొందనిని సభ సంఘముగ కూడ ఏర్పాటుచేసికొనిరి.

ప్రొద్దుటూరు

గ్రిగ్గు పోటీపందెముల ఫలితములు

(స్వకీయవిలేఖరి)

ప్రొద్దుటూరు, డిశంబరు 5:—

నవంబరునెల 30 వ తేదితో ప్రారంభింపబడిన గ్రిగ్గుపోటీ పందెములు నిన్నటితో ముగిసిపోయెను. నిన్నటి సాయంత్రము 5 గంటలకు కడపజిల్లా కలెక్టరుగారగు శ్రీయుత వి. యస్. హెజమోడీగారు విజయముగాంచినవారికి బహుమతులను బంచిపెట్టిరి. పుటుబాలునందు రాజంపేట హైస్కూలు విద్యార్థులు విజయముగాంచియుండిరి. బాస్కెట్‌బాలునందును, హాకీయందును ప్రొద్దుటూరు హైస్కూలువిద్యార్థులు విజయము పొందియుండిరి. క్రికెటు వాలీబాలులందు కడప హైస్కూలు విద్యార్థులు గెల్చిరి. గ్రిగ్గు బహుమానము పోటీ పందెముల మార్కుల నన్నింటిని లెక్కింపగా ప్రొద్దుటూరు హైస్కూలు విద్యార్థియగు యం. కృష్ణస్వామియను బాలున కొసగబడెను. ఇంటరు ఛాంపియన్ షిప్ బహుమతి ఈ యూరి సుభాసింగను బాలున కొసగబడెను. జూనియర్ ఛాంపియన్‌షిప్ బహుమతి కడప హైస్కూలు విద్యార్థియగు ఆర్. రామానుజాచార్యుల కొసగబడెను. బనగానపల్లి నవాబుగారి రజతపాత్రము గుణముల నన్నింటిని లెక్కపెట్టగా ప్రొద్దుటూరు హైస్కూలునకు వచ్చెను. దాని నొసగుచు కలెక్టరుగారు హైస్కూల్ విద్యార్థులను కొనియాడిరి. టెన్నిస్ పందెములందు శ్రీయుత జి. సుబ్బరావు శ్రీయుత యం. వి. నాయుడు గెల్చిరి.

బహుమతు లొసగిన యనంతరము కలెక్టరుగారు పోటీపందెముల విలువను గురించియు ప్రొద్దుటూరు వారులు "ఒలింపిక్" మాదిరి యీ పందెముల నెరవేర్చిన, శ్రద్ధను చేర్చుకొనియాడిరి. ఇకపైన మండలము డెచ్చటనైనను యిదేమాదిరి జరిగిన చూపరులకును, విద్యార్థులకును మిక్కిలి లాభకరమని నొక్కివక్కాణించిరి, జిల్లా పుర్యోగస్థు లందఱును విజయముచేసి యీ కార్యము మిక్కిలి విజయముగా నెరవేర్చినందున కెల్లకిని కృతజ్ఞతను హైస్కూలు ప్రధానోపాధ్యాయులు తెలియజేసిరి.

ఆంధ్రవైద్యవిద్వత్సంఘ సర్వసభ్య సమావేశము

పొలకొండ, డిసెంబరు 3:—

ఈనెల 16 వ తేదీ మధ్యాహ్నము 2 గంటల నుండి శ్రీమాన్ వై. వి. ఎ. భాస్కరరావు మహాశయులు యం. యల్. ఎ. వారి అధ్యక్షతను జరుగును. వార్షికనివేదిక, సంఘమునకు కావలసిన తీర్మానములు చర్చించబడును.

బెంగాల్ - నాగపూర్ రైల్వే కంపెనీ, లిమిటెడ్.,

(ఇంగ్లాండులో ఇన్ కార్పొరేటు కాబడినది)

క్రిస్టమస్ తగ్గింపు చార్జీలు

1937

1, 2 ఇంటరు తరగతుల ప్రయాణీకులకు 1¼ చార్జీ చొ॥

3 వ తరగతి ప్రయాణీకులకు 1¼ చార్జీ చొప్పున

రానుపోను ప్రయాణమునకు యేర్పాటు చేయబడినవి.

1937 డిసెంబరు 14 వ తేదినుండి 31 వ తేదివరకు రెండుదినములు చేరి టిక్కెట్లు అమ్మబడును.

తిరుగు ప్రయాణము 1938 జనవరి 17 వ తేది అర్ధరాత్రికి ముగియవలెను.

తగ్గింపు చార్జీ టిక్కెట్లలో ఉపయోగింపబడని సగము టిక్కెట్లకు సొమ్ము వాపసు చేయబడదు.

వర్లాకిమిడి లైట్ రైల్వేమీదను, మోర్వంజి రైల్వేమీదను తగ్గింపు చార్జీలులేవు. ఈ రైల్వేలబాదుగను, యితర రైల్వేలమీదుగను ప్రయాణము చేయువారికి బి. యన్. రైల్వే తగ్గింపుచార్జీలతో పోవుటకు త్రూ టిక్కెట్లు యివ్వబడును.

ఒకటి రెండు తరగతుల క్రిస్టమస్ తగ్గింపు టిక్కెట్లు కలిగినవారికి మోటారుకారులకు తగ్గింపు రిటరన్ టిక్కెట్లు

రానుపోను ప్రయాణమునకు ఒకచార్జీ బి. యన్. రైల్వేమీదుగవున్న యే రెండు స్టేషనుల నడుమ అయినను మోటారుకారును దింపుటకు సౌకర్యమున్నచోట్ల, కారు యజమాని పూచీమీదనే)

చార్జీల యేర్పాట్లు

తరగతి	కనీసపు దూరము	రిటరన్ చార్జీ యేర్పాటు.
1, 2 తరగతులు	101 మైళ్లు	1¼ సింగిల్ జర్నీ చార్జీలు
ఇంటర్ (మెయిల్ ట్రెయినులు)	201 ,,	1¼ ,, ,,
డిటో (యెక్స్‌ప్రెస్ లేక ఆర్డినరీ ట్రెయిన్లు)	101 ,,	1¼ ,, ,,
3 వ తరగతి (మెయిల్ ట్రెయిన్లు)	201 ,,	1½ ,, ,,
(యెక్స్‌ప్రెస్ లేక ఆర్డినరీ ట్రెయిన్లు)	151 ,,	1½ ,, ,,

వివరములకొరకు:—

స్టేషన్ మాస్టర్లు లేక పబ్లిసిటీ ఆఫీసర్ కలకత్తా.



నేడు మాక్లీన్‌తో పండ్లు తోముకొంటివా?

ఔను! నిజమే సుమా!

మాక్లీన్స్ పెరోక్సైడ్ టూత్‌పేస్టు వాడుట. యెంతో ఆనందముగా నుండును. అది కమ్మనివాసన, రుచికలది. అంతకంటె ముఖ్యమైనదంగతి—మాక్లీన్స్ వాడుట యనగా మీపండ్లు తెల్లగాను పరిశుభ్రముగాను నుండునట్లు చేసికొనుట యని యెరుంగవలెను. చిగుళ్లకుగూడ మాక్లీన్స్ మంచిది. చిగుళ్లు గట్టిపడును. వేయేల? నోరంతయు ఆరోగ్యముగాను హాయిగాను నుండును. ఇంకొకదంగతి, మాక్లీన్స్ సూక్ష్మక్రిములను సంహరించును. ఇది ఒప్పుకొనదగిన విషయము.

ప్రతిమందులోను స్టోరులోను అమ్మబడును.



"జపానుసేనలు చీనావదలిపోలేదు"

:o:

రాజీసంభాషణలు జరుపచియాంగుకేషేక్‌గారి పరకు

జర్మనీరాయబారి సంధిప్రయత్నములు భగ్నమగుట

—(o)—

"సెటిల్మెంటులోనికి ప్రవేశింప జపానుసేనలకు అధికారమున్నది"—
బ్రిటిష్‌పోలీసు కమీషనరుకు జపానుసేనాని తాఖీదు

రెండు బ్రిటిష్‌నావలపై బాంబులు వేయబడుట

హాంకో, డిశంబరు 4:—

చైనా జపాను దేశములకు సంధికుదుర్చుటయందు జర్మని రాయబారి డాక్టరు టాల్‌మన్‌గారు జెనరలు చియాంగుకేషేకుగారితో జరుపుచున్న సంభాషణలు నేటిదినము ముగిసినవి. జపానుసేనలు చయినాలో యుద్ధం సాగించుచున్నంతకాలము రాజీవిషయమై ఆలోచించుటకు వీలులేదనియు, జపానుసేనలు చయినావదలిపోయిన చయినాప్రభుత్వము వారుసంధికై సంభాషణలు జరిపెదరనియు చియాంగుకేషేకుగారు జర్మనిరాయబారికి స్పష్టపరచినట్లు తెలియుచున్నది.

షాంఘాయ్, డిసంబరు 8:—

చయినావారి ప్రోత్సాహమువల్లనే జర్మని రాయబారి మధ్యవర్తిత్వమునకు పూనుకొనిరనియు ఈతగాదాయందుకూడ ఒకరాజ్యము జోక్యముకలుగజేసికొనుటను జపాను అంగీకరింపదనియు పలువురు అభిప్రాయపడుచున్నారు. జపాను పత్రికలుకూడ ఈధోరణియందే ఈవిషయమై విమర్శలను ప్రకటించుచున్నవి. మధ్య ఐరోపాదేశములను పరిష్కరించుకొను విషయమున జర్మని బ్రిటనుదేశములు పరస్పరస్నేహసంబంధములు వృద్ధిచేసికొను యుండుటచే ఈ పనియమున జర్మని అధికారులు మార్గప్రాచ్యసమస్య విషయమున నివృత్తిపాటలద్దితో మధ్యవర్తిత్వము పలుపుట యసంభవమనియు కొకుమిను ఫించనుపత్రిక వ్రాయుచున్నది. సంధికుదుర్చుటకై ఎవరు ప్రయత్నించినను దూరప్రాచ్యదేశము నందలి స్థితిగతులను చక్కగను తెరిగి స్థిరమగు శాంతి ఏర్పడుటకు అనుకూలమగు సూచనలను గావించుట అవసరమని యోమియురిషింధనపత్రిక వ్రాయుచున్నది.

అధికార ప్రకటన

హాంకో, డిసెంబరు 6:—

డాక్టరు ట్రాట్‌మన్ జెనరలు చియాంగుకేషేక్‌గారి సంభాషణలవల్ల ఏమియు తేలలేదని అధికార ప్రకటన గావింపబడినది.

సెటిల్మెంటులో విషమపరిస్థితులు

షాంఘాయ్, డిసెంబరు 4:—

నేటిదినము ఉదయము నాలుగు గంటలకు నిండుగ జపానుసేనలు ఫ్రాన్సు రాజ్యభాగము ప్రవేశింప ప్రయత్నింప ఫ్రాన్సు అధికారులు లారీలను అడ్డగించిరి. మరఫిరంగి మోటారుబండ్ల ఆగాధభటులు ఫ్రాన్సు రాజ్యభాగపు పరిహద్దులద్దకాపలా యుంచబడిరి. అర్ధరాత్రివరకు అడ్డుగు లారీలు బస్సులు నిలిపియుంచబడెను. కొన్ని నిమిషములలము జపాను అధికారులు ఫ్రాన్సు అధికారులతో వాగ్వివాదము జరిపి గాని ఫ్రాన్సు వారు తమ పట్టుదలను వదలలేదు. ఈ విధముగ ఒక గంటకాలము జరిగినపిమ్మట ఫ్రాన్సు పోలీసు కాపలాతో జపాను సైనికుల లారీలు ఫ్రాన్సు రాజ్యభాగము ప్రవేశించినవి.

బ్రిటిష్ పోలీసుకమీషనరుకు తాఖీదు

షాంఘాయ్, డిశంబరు 4:—

జపానుసేనాని జెనరలు మాట్సుయిగారి పక్షమున శాంఘాయ్ లీలకు సుమోటోగారు బ్రిటిష్ పోలీసు కమీషనరు మేజరు గెరార్డుగారికి ఈక్రిందిసందేశ మందజేసిరి:—

షాంఘాయ్ సెటిల్మెంటులో అన్నిభాగములందును ప్రవేశింప జపానుసేనలకు సంపూర్ణాధికార మున్నది. నిన్నటిదినము జరిగిన బాంబు ప్రయోగమువంటి దురంతములు మరల జరుగకుండునట్లు షాంఘాయ్ మునిసిపలు పోలీసువారు తగుచర్య తీసికొనవలెను. పోలీసువారు తీసికొనుచర్యలు అసంతృప్తికరముగ నున్నచో సెటిల్మెంటు శాంతిని సంరక్షించుటకై తగుచర్య తీసికొనుటకు జపాను అధికారులకు హక్కు యున్నది. సెటిల్మెంటు జపానుకు ప్రతికూలమగు ఉద్యమములను నిరోధించు మునిసిపలు పోలీసువారు అసమర్థులని జపానువారికి తోచిన ఈ విషయమై తగుచర్య తీసికొనుటకు జపానువారికి హక్కు యుండును.

ఈ తాఖీదును మునిసిపలు సంఘమువారి ఎదుట చర్చకుపెట్టి వారినిర్ణయమును జపాను అధికారులకు తెలుప గెరార్డుగారు అంగీకరించిరి. ఈవిషయమై వెంటనే ప్రత్యుత్తరం పంపుటకు తమకు అధికారములేదని మేజరు గెరార్డుగారు తెలిపిరి.

షాంఘాయ్, డిసెంబరు 5:—

నేటిదినము జపాను విమానములు నూరుగంటలపై బాంబులను వేసినవి. ఇవి ఎనుమునుయంగలుపడినదనియు రెండు బ్రిటిష్ నావలపై కొంత బాంబులు పడినవనియు నావలు తగులబడినవనియు చాల నష్టము కలిగినదనియు వార్తవచ్చినది. యీ నావలపై పెద్ద యూరోపియనుజాతు పతాకము లుంచబడియుండెను. కాని ఎవ్వరు మరణించలేదు.

నాన్‌కింగుపై దాడి

జపానుసేనలు 22 మైళ్లదూరమున నుండుట

షాంగుహే, డిశంబరు 4:—

చింగుయాంగునుండి కుయాంగు వరకు 25 మైళ్ల ముఖమునకై నావారు గావించుకొని పంపకుణపు టేర్పాటులను ధ్వంస మొనర్చి నాన్‌కింగు నగరమును స్వాధీన పరచుకొని జపానువారు యీ ప్రాంతమునకు అధికముగ సేనలను తీసికొని వచ్చుచున్నారు.

నాన్‌కింగు, డిశంబరు 6:—

జపానుసేనలు నాన్‌కింగుకు 22 మైళ్లదూరమునన్నున్న కుయాంగు నగరము చేరినవి. అచ్చట యుద్ధమునందు ప్రేల్చబడుచున్న ఫిరంగి గుండ్ల ప్రేలుడు శబ్దము నాన్‌కింగునగరమున వినబడుచున్నవి. ఏక్షణమునందైనను నోటీసు ఇవ్వకనే నగరమును వదలుటకు సిద్ధముగ నుండవలయునని అమెరికా కాన్సులు నాన్‌కింగునందలి అమెరికా ప్రజలకు హెచ్చరిక తెలిపియున్నారు. నేడు జపాను విమానములు నగరము లోపలనున్న మింగు విమానాశ్రయముపై బాంబులను వేసి ధ్వంస మొనర్చిరని ఒకవార్త వచ్చినది.

చైనా యుద్ధనావ పట్టుబడుట

హాంగుహే, డిసెంబరు 5:—

కియంగినగరము పరిసరమున యాంగుటుకీ నదియందున్న నింగుహే యుద్ధనావను జపానువారు స్వాధీనపరచుకొని రని వార్త వచ్చినది. చైనా యుద్ధనావనుండి ఫిరంగిగుండ్లు ప్రేల్చబడుచున్నను జపాను యుద్ధనావయందలి నావికులు అతి సాహసముతో చైనానావ ప్రవేశించి స్వాధీన పరచుకొనిరి. నింగుహే యుద్ధనావ చైనా క్రూయిజర్లు అన్నిటికంటె మిగుల శ్రేష్ఠమైనది. 1932 సంవత్సరమున మంచుకో యుద్ధము జరుగుచున్నసమయమున చయినా ప్రభుత్వమువారి ఉత్తరపు ప్రాంతజనులు కంచెనివారి వారును నిర్మించిని చయినాప్రభుత్వమువారి పరమొచ్చిరి.

ఉత్తరచైనా స్వాతంత్ర్యరాజ్యము

టోకియో, డిసెంబరు 4:—

ఉత్తరచయినాలో ఏర్పడిన స్వాతంత్ర్య రాజ్యము నిజమగు చయినాప్రభుత్వముగ పరిగణింపబడనియు పీపింగు ప్రభుత్వమే చయినా ప్రజలందరిపక్షమున వ్యవహరించు అధికారము కలిగియుండునని యు నాన్‌కింగునగరము జపాను సేనలకు లభించగానే నాన్‌కింగుప్రభుత్వము కోలుకు స్థానకప్రభుత్వముగ పరిగణింపబడునని యు జపాను అధికారులు పీపింగునుండి తంతివార్త పంపుచున్నారు.

చయినా పాంగుహేను కొత్తగా నియమించుట

షాంఘాయ్, నవంబరు 6:—

పూర్వపు రాష్ట్రపు పౌరుడగు సూసీచెనువారు చైనా పాంగుహే మునిసిపలిటీ మేయరుగ నేడు ప్రకటించుకొనిరి. ఈ అధికారమును తనకొరకు తోడ్పడినందులకు సూసీచెన్‌గారు జపాను సైనికాధికారులకు కృతజ్ఞత తెలిపిరి. ఇంతకుముందు మేయరుగ నున్న యూగారు హాంకాకు పెడలిపోయిరి.

చైనా ఆక్రమణ

జెనీవా, డిసెంబరు 5:—

మంచుకోరాజ్యమును ఇటలీప్రభుత్వమువారు అంగీకరించుట మితిసిద్ధాంతములకు విరుద్ధమగు కార్యమని ఆక్షేపించుచు చీనాప్రభుత్వమువారు మితిసంఘమునకు ఆక్షేపణ తెలిపిరి.

బహిష్కరణోద్యమము నిషేధింపబడుట

రంగూను పోలీసుకమీషనరు ఉత్తరువు

రంగూను, డిసెంబరు 4:—

జపాను సరకులను బహిష్కరింపవలయునని ప్రోత్సహించుచు ఎట్టి ప్రకటనలను గాని పోస్టర్లు గాని రంగూనులో ప్రచురింపకూడదని పోలీసు కమీషనరుగారొక ఉత్తరువు ప్రకటించిరి. రంగూనులో జపాను సరకులను బహిష్కరించు ఉద్యమమై ప్రచారమొనర్చ ఒక సంఘము ఏర్పరుపబడియున్నది. ఈసంఘపు అధికారులకు నగరము లోపలనున్న చీనావారికి ఈ ఉత్తరువు ఆశ్చర్యము కలుగజేసినది.

ఇండియా బ్రిటిషు

పత్రికా రాయబారములు

డాక్టరు సుబ్బరాయన స్థానే పట్లాకిమిడి మహారాజును నియమించుట

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, డిసెంబరు 5:—

ఇండియా బ్రిటిషువారి రాజ్యాంగ సంస్కరణ విషయమున అధికారులతో డాక్టరు సుబ్బరాయనుగారి స్థానమున పట్లాకిమిడి మహారాజుగారిని నియమించుటవలన ప్రజల కెట్టి అభ్యంతరములు కలుగవు. సుబ్బరాయనుగారు భూస్వాముల ప్రతినిధియైనను వారు జాతీయ దృక్పథమునుండియే పని చేసెదరు. సుబ్బరాయనుగారు మంత్రిపదవిని స్వీకరించుటకు ఇంగ్లాండునుండి మదరాసునకు వచ్చినపుడు పర్ పురుషోత్తందాసు తాకూర్దాసు, జి. డి. బిర్లా, సేఠు కస్తూరిభాయి లాలు యిగార్లు మున్నగు అధికారుల ఎలహాదారులకు చాల విమర్శపీకలిగినది. వీరి సంఖ్య తగ్గిపోయినది. వీరిపుడు సుబ్బరాయనుగారికి తంతివార్త పంపిరి అంగువలన అధికారప్రతినిధునను అధికారపలహాదారునను తమపద్ధతిని మార్చుకొనిరి.

పంజాబులో యూరోపియనులసంఖ్య విస్తారముగా లేదు గాని వున్నవారందరును భారతదేశ లాభమునకు ప్రతికూలురేకాని అధికారపలహాదారులలో వారి ప్రతినిధి యగు ఎడ్వర్డు బెంథాలు గారు మాత్రము భారత ప్రతినిధులతో నేకలసి పనిచేసిరి. ఇపుడు బెంథాలుగారి స్థానమున రాబర్ట్సుగారు నియమింపబడిరి. ఇతడు ప్రత్తిబట్టలవర్తకమునకు సంబంధించినవాడు.

పంజాబు వ్యవసాయదారుల ప్రతినిధి పర్దాను బహదరు దాతారుసింగుగా రిదివరకే పలహాదారుగానున్నారు. మాంటిగొమరీలో ప్రత్తిపంటను గూర్చి వీరు చాలశ్రద్ధగా పనిచేయుచున్నారు. ఇపుడు అమెరికాలో ప్రత్తిపంట చాల అధికమగుటచే ప్రత్తివర తగ్గిపోయినది. ఇదివరకు ధరలు నిగ్గకుండుటకు అమెరికావారు ప్రత్తితోటలను తగ్గించుచుండిరిగాని యీసారి చీనా జపాను యుద్ధమువలన అంతర్జాతీయ విషయస్థితిగతులను వారటుల చేయలేరు. ఏలనగా ఏరిమియమునకయిన ప్రత్తి కొనుబడి చాల అధికముకాగలదని వారాశించుచున్నారు. ఇపుడు ఇండియాదేశపు ప్రతిర చాలతక్కువగానున్నది. కావున బ్రిటిషుదేశమువారితో వడబడికుదురుటకు ప్రతివర్తకులను చాలమందిని దొరతనమువారు అధికారపలహాదారులను చేర్చిరి. ఇండియాదేశపు ప్రత్తి విస్తారముగా కొనుటకు బ్రిటిషుదేశమువారంగీకరించుకెడల పడంబడికి జరగవచ్చును

ఒటావాఒడంబడికకు బదులుగా నీయొడంబడికను చేయవలెనని అనేక కారణములవలన వీరు కోరుచున్నారు. ఇంగ్లాండు అమెరికా దేశములవారి వాణిజ్యపడంబడికకు మిత్తముగూడ రాయబారములు జరుగుచున్నవి అటావా పడంబడికకు గద్దుకియవలె నని 1933 లోనే భారతశాసనసభవారు తీర్మానించిరి. దానిని గూర్చి అభిప్రాయపడుచు చాల అందోళములచేయుచున్నారు ఆపడంబడికను రద్దుచేసి మరల తాజాగా పడంబడికలు జరుగవలెనని ఇండియాను ఫెడరేషను గూడ నిర్ణయించిరి ఇండియాను పంపబడిగోనెపంచుట (జిలాటి) మున్నగు టిమీద దిగుమతివల్ల కేసుబడెనని డుండీవర్తకులు తోడుచున్నారు ఇండియాదేశపు ప్రత్తి విక్రయించుటకు తగిన స్థలము కావలెను జపానువారు ఇండియాదేశపు ప్రత్తి కొనగు

ఈ వారములో ఫెడరల్ కోర్టు తెరువబడునుగాని కొన్ని సంవత్సరములవరకును యీ కోర్టులో పని చాల తక్కువగా నేయుండును.

వైమానిక ప్రమాదము

లండను, డిశంబరు 5:—

ఇంపీరియలు ఏరువేస్ కంపెనివారు సిగ్నస్ అనువిమానము నేటిదినము బ్రిండిసీవద్ద భగ్నమైనదనియు ప్రయాణమువర్తుచున్న 18 మంది లోపల ఇద్దరుతప్ప మిగిలినవారందరును మరణించినారనియు వార్తవచ్చినది

లండను, డిశంబరు 4:—

బెల్జియంరాజు గారు నారిల్లీ 8 తో నేటి దినము ఇంగ్లాండు వచ్చిరి

డెల్బాస్ బెక్ సంభాషణలు

వార్సా, డిసంబరు 4:—

ఫ్రాన్సు విదేశాంగమంత్రి డెల్బాస్‌గారు నేటిదినము పోలాండు విదేశాంగమంత్రి డాక్టరు బెక్‌గారితో దీర్ఘకాలము మాట్లాడిరి. కాలనీ సమస్యగురించి పోలండుమంత్రి డెల్బాస్‌గారితో సంప్రదించెదరని ఊహింపబడుచున్నది.

స్పెయిను యుద్ధము

సారగోసా రంగము

బార్సిలోనా, డిశంబరు 4:—

సరగోసరంగమున తిరుగుబాటుదారుల సేనలపై ప్రభుత్వసామాన్యులు బాంబులువేసినవి. సేనలకు ఆయుధసామగ్రికి ఎక్కువగ నష్టము కలిగినదని తెలియుచున్నది. రోడ్లు తెగిపోయినవనియు బండ్లరాకపోకలకు అభ్యంతరం మేర్పడినవనియు వార్తవచ్చినది.

ఫెడరల్ కోర్టు

ప్రారంభోత్సవము

"ప్రభుత్వానితో సరిసమానమగు అధికారము గలదు"

అడ్వొకేట్ జనరల్ మిత్తరుగారి ప్రసంగ

క్రొత్తఢిల్లీ, డిశంబరు 6:—

నేడు సోమవారము ఫెడరల్ కోర్టు ప్రారంభమగుదినము. ఈ మహోత్సవమును తిలకించుటకు ఇండియాలోని అన్ని ప్రాంతములనుండి ప్రముఖులగు వకీళ్లు, ఇండియా ప్రభుత్వకార్యనిర్వాహక సభ్యులు, ఇండియా ప్రభుత్వశాఖా కార్యదర్శులు, ఢిల్లీ మిత్రవర్గము, రాష్ట్ర ప్రభుత్వములు మరియు ఆ ఆ రాష్ట్ర ప్రభుత్వపు ఉద్యోగియ దనరములను హాజరైరి.

ఫెడరల్‌కోర్టు న్యాయమూర్తులకు స్వాగతము: మిత్తరుగారి ప్రసంగము

ఇండియా ప్రభుత్వముయొక్క అడ్వొకేటు జనరలగు బి. యల్. మిత్తరుగారు ఫెడరల్ కోర్టు న్యాయమూర్తులకు స్వాగతి మొనరుచు ఇట్లు వ్యవహరించిరి:—

మీకు స్వాగతి మొనరు భాగ్యము నాకు లభించినది. క్రొత్త రాజ్యాంగచట్టమును గురించి పందియముదయించినపుడు తుది నిర్ణయము చేయు మహోన్నత బాధ్యత మీ దగుదియే.

ఫెడరల్‌కోర్టుయొక్క అపూర్వ విశేషములు

అన్ని రాష్ట్రములపైన అధికారముగల కోర్టును నిర్మించుట కిండియా దేశచరిత్రలో ఇదియే ప్రథమ ప్రయత్నము. రాష్ట్రప్రభుత్వములకు రాష్ట్రప్రభుత్వమునకు మధ్య యుదయించు తగవులను ఇండియాప్రభుత్వమే తీర్చుచుండెను. ఇప్పుడాతగవులను ఈ ఫెడరల్ కోర్టు విచారించి తీర్చివేయును. ఇండియా అంతటిపైనను అధికారముగల ఈ కోర్టుమూలమాన ఇండియాయొక్క ఐక్యత, ఇండియాలో క్రొత్తరాజ్యాంగచట్ట ప్రకారము రాజకీయాభివృద్ధి చెకూరునని ఆశలుకలుగుచున్నది.

ఈదేశమును ఆంగ్లేయులు పరిపాలించుటకు మూలమగు కలిగిన లాభములలో కల్లదేశములో ఏకరూపమగు చట్టపరిపాలనము చాలముఖ్యమైనది. ఈ చట్టపరిపాలనము హైకోర్టులు నిష్పక్షపాతముగ నోరిమిచు ప్రజల మెప్పుబడిసిన సంగతి తెలిసిన విషయమే. హైకోర్టులకన్నను ఉన్నతమగు ఈ ఫెడరల్ కోర్టు ఇదివరకటికు ప్రజామోదము బడయుటకు ఎంతో అవకాశమున్నది.

క్రొత్త రాజ్యాంగచట్టము చాల క్లిష్టమైనది. ఇంతదనుక ప్రభుత్వమునకుండిన పర్యవేక్షణాధికారమును ఇతరులకు ఈ రాజ్యాంగచట్టము పంచియిచ్చినది. ఆపంచియిచ్చుటలో తొందరపాటు లేండి అధికారమును ఎవరును దుర్వినియోగపరచకుండ, అనేక మార్గములు విధించుచు ఒకరిపై ఇంకొకరి కధికారముండునట్లు నిర్మాణమొనర్చుచున్నది. కావున అమలుకు ప్రతిబంధకాలతో రాజ్యాంగచట్టము నిండియున్నది. కాన వీటిని తేల్చుట కష్టమైనపనికాగ. అర్థము చేసికొనుటకు తేల్చుటపైనకి ఈరాజ్యాంగచట్ట ప్రకారము ఇండియాలో రాజకీయాభివృద్ధి కల్గుట ఆధారపడియుండును. ఈమహాభారము ఈకోర్టుపైనున్నది.

ప్రభుత్వముతో సమానమగు అధికారము

ఒక పంక్తి శాసనసభలు చేయు చట్టములు క్రొత్త రాజ్యాంగచట్టము ప్రకారము ప్రమాణము లేనాయని ఈకోర్టు నిర్ణయింపవలసి యున్నది. ప్రభుత్వములయొక్క అధికారము క్రొత్త రాజ్యాంగచట్టము విధించిన పరిమితుల ప్రకారము పరిపరితిపరుచు యు ఈకోర్టుయొక్క బాధ్యత. కాబట్టి ప్రభుత్వముతో సమానమగు ప్రాముఖ్య మీపంస్థకు గలదు.

తీర్పులనమలుపరుచు అధికారమేలేదు?

తీర్పులు చేయుటతప్ప, తీర్పులను తగవుదారులను బలవంతముగా ననుసరించునట్లుచేయు అధికారము ఇతర అన్నికోర్టులకుండునట్లు ఈకోర్టున కెందుకొరగలేదని అడుగవచ్చును. ఫెడరల్ కోర్టుకంటే అన్నికోర్టులు నడుచుకొనవలసి యుండునుగాన, ఈకోర్టుతీర్పులకు భిన్నముగ జరుగునేమో అని శంకింప నవసరములేదు. ప్రభుత్వము లోకవేళ తీర్పుల ధిక్కరించు మోని పూర్వము ప్రాంతభేదమనుటలో హైకోర్టులకు ప్రభుత్వములకు కలిగిన వివాదములనుబట్టి శంకింపవచ్చును. కాని నేటి యీ ఉత్సవమునకు, కేంద్ర రాష్ట్రప్రభుత్వప్రతినిధులు హాజరై యున్నారు. ఫెడరల్ కోర్టుపట్ల ప్రభుత్వములకు గల గౌరవమున కిది నిదర్శనము కావున, ప్రభుత్వములు ధిక్కరించునను భయమును నిరాధారమే.

వకీళ్లకు ఏజెంట్లుండు పద్ధతి చాలామంచిది

హైకోర్టులనుండి గొప్ప వకీళ్లు ఫెడరల్ కోర్టుకు మొదటమొదట కొద్ది మంది తాత్కాలికముగా ప్రాక్టీసు చేయుటకు వచ్చినను, అనంతరకాలములో ఈ కోర్టులోనే ప్రాక్టీసుచేయుట కలవాటుపడెదరు. వకీళ్లలో గొప్పవారిని ఫెడరల్ కోర్టు నాగి కొనగలదు. చట్టమును సరిగ పరిపాలించుటకు కోర్టు లెట్లుండవలెనో, కోర్టు పరిధిగల వదుచులకు, గొప్ప వకీళ్లంత అవసరమనుట అతిశయోక్తి కాదు. ఈ వకీళ్లు మధ్యవర్తులు తెరగతి విభేదములను ఫెడరల్ కోర్టువారు పృచ్ఛింపక తగిన నిబంధనలను చేసిరి. ఈ వివరములను వ్రాతిపూర్వకముగ తయారుచేసి ఫెడరల్ కోర్టు వకీళ్లకు అందిచ్చుటకు (ఇంగ్లండులో సాలిసిటర్లవంటి) ఏజెంటులు వారి కుండవలెనని నిబంధనలలో నిర్ణయించబడినందు చేత కోర్టులో వ్యవహార పరిష్కారము, తొందరగా జరుగుటకు చాల తోడ్పాటు కలుగును. ఫెడరల్ కోర్టులో వకీళ్లకు న్యాయమూర్తులకు అతి స్నేహపూర్వక సంబంధములు నెలయునని ఆశించెదను. ఫెడరల్ కోర్టు నిర్మాణము భారతదేశము యొక్క గొప్ప భవిష్యత్తుకు సూచన."

* * * *

వకీళ్లతరఫున తేజబహదూర్ సప్రూగారి స్వాగతము

మిత్తరుగారి తర్వాత సర్ తేజబహదూర్ సప్రూగారు ఫెడరల్ కోర్టు న్యాయమూర్తులకు హృదయపూర్వకముగ స్వాగతమును తెలియజేసి

న్యాయమూర్తుల జవాబు

మిత్తరుగారికి, సప్రూగారికి ఫెడరల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి యనుచితముగ ఏమీ ధానము చెప్పిరి.

గౌరవార్థమగు విందు

న్యాయమూర్తులు, పేదు కౌన్సిలు పరిషత్తులో విందొసగబడెను. లేడీ విలింగ్డను పార్కులో న్యాయమూర్తి గౌరవార్థము పార్టీలు ఏర్పాటు చేసిన విందు, నేడు మధ్యాహ్నము జరుగును.

(ఆ. ప్రె.)

సందేశములు

"పార్టీభావాని పరిపాలనలోనున్న భారతదేశమున న్యాయవిచారణ ప్రారంభిస్తున్న నేడీ "సుప్రీంకోర్టు" వృద్ధిలోనికి రావలెనని నేనుకోరుచున్నాను. నిష్పక్షపాతము ఈ కోర్టు కార్యక్రమమును నిర్వహించునని నేనునమ్ముచున్నాను" అని గ్రేటుబ్రిటన్ లార్డు చాన్సలరు సందేశమును పంపిరి

"తనపై ఉంచిన బాధ్యతను తటస్థతగా నిర్వహించి, ఫెడరల్ కోర్టు బ్రిటిషు సామ్రాజ్యములోని న్యాయవిచారణకు మంచిపేరును సంపాదించు ననియే నేను నమ్ముచున్నాను" అని కెనడా చీఫ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్ లిమన్ డఫ్‌గారు సందేశమును పంపిరి.

సామ్రాజ్యములోని తదితర ఫెడరల్ కోర్టు భారతదేశపు ఫెడరల్ కోర్టు కార్యనిర్వహణ అభివృద్ధిని ఆతురతతో గమనించుచుండును. బ్రిటిషు న్యాయవిచారణపద్ధతుల ననుసరించి ఫెడరల్ కోర్టు భారతదేశము తనవిశిష్టతనుగుర్తించి సక్రమముగా నిర్వర్తించుననియే నేను నమ్ముచున్నాను. ఆస్ట్రేలియా ప్రధాన న్యాయమూర్తి సర్ జె. జి. లాథంగారు సందేశమును పంపిరి.

సర్ మారిస్ గయిర్‌గారి ఉపన్యాసము

సర్ మారిస్‌గయిర్‌గారు భారతసంస్కరణ విధానమార్పులను గొంతి తిరువు మార్చుటించిరి. ఈ కోర్టు ఏర్పడుటవలన భారతదేశ అభివృద్ధి ప్రమాదము నున్నదని వీరు చెప్పిరి. రాజకీయపక్షములతో గాని ప్రభుత్వములతో గాని ఈకోర్టుకు ఎట్టి బాధ్యతయు ఉండదు. స్వతంత్రత్వదృష్టితో తన విశిష్టధర్మమును నిర్వర్తించును. భారతదేశ అభివృద్ధికే ఈ కోర్టు వారు పల్లెప్పుడు కోరుచు దురని వీరు చెప్పిరి.

(ఆ. ప్రె.)

రాజకీయ ఖైదీల విడుదల

కలకత్తా వారు అపేక్షించుట

కలకత్తా, డిసెంబరు 4:—

కుమారి మీనాక్షి దత్తు అధ్యక్షతన యం. యల్. ఎ. గారి అధ్యక్షతన నేటి సాయంకాలము ప్రసిద్ధావందపార్కులో అధ్యక్షతన బహిరంగ సభ జరిగెను.

ఎట్టి మినహాయింపులు కోరకుండా రాజకీయ ఖైదీలందరిని వెంటనే విడుదల చేయవలెనని రు, 7 మ్రాయుల కాంగ్రెసు ప్రభుత్వములవారు మిగతా రాష్ట్రీయ ప్రభుత్వములకు మార్గదర్శిగా ఉండవలెననియు సభవారు తీర్మానించిరి. ఈయన్యాయపడిన ప్రభుత్వ ప్రకటనపట్ల సభవారు తమ అసమ్మతిని వెల్లడించిరి. (ఆ. ప్రె. స్పె)

భారత క్రైస్తవులు

స్థానిక సంస్థలలో హెచ్చుప్రాతినిధ్యము కోరుట

లక్నో, డిసెంబరు 4.—

మునిసిపాలిటీలలోను, జిల్లాబోర్డులలోనుకనుకు హెచ్చు ప్రాతినిధ్య మొసంగవలెనని భారత క్రైస్తవుల తరపున కన్వార్ సర్ మహారాజ సింగు, ప్రొఫెసరు అహమ్మదు షా, డాక్టరు జే. కె. ఘోషు గారు స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి అ. గౌ॥ శ్రీమతి విజయలక్ష్మి పండిత్‌గారికి విన్నవించిరి. (ఆ. ప్రె. స్పె)

అస్సాములో జవహర్లాలు

పండితుని పర్యటనము

—(o)—

సిల్చారులో స్వాగతము

సిల్చారు, డిశంబరు 5:—

16వ ఏండ్లక్రితము గాంధిమహాత్ముడిచటికి వచ్చినపుడు ప్రజలెటుల అభిలాషోత్సాహముతో స్వాగతమొసగిరో అట్టి అభిలాషోత్సాహముతోనే నేడు పండిత జవహర్ లాలుగారికి స్వాగతమొసగిరి. లాండీనుండి సన్మానసంఘాధ్యక్షుడు రాయసాహెబు మారచంద్రగారును జవహర్‌లాలుగారును కేడేచటికెగ్గిరి. రైల్వేస్టేషనీనాడు చాలపౌరులును సమావేశమైరి. నేడు సాయంకాల మచటనున్న విసిపలు మైదానమునందు బహిరంగసభ జరిగినది. పదివేలమంది వచ్చిరి. 50 మంది యూరోపియనులు స్త్రీలును పురుషులును గూడ వచ్చిరి.

మొదట వందేమాతరం పాటను పాడిరి. అపుడు యూరోపియనులుతప్ప మిక్కిలినవారందరును లేచి నిలువబడిరి. కాచారు పౌరులను విద్యార్థిసంఘమును, వర్తకుల సంఘమును వేరు వేరుగా సన్మానపత్రములను సమర్పించిరి. వర్తకసంఘమువారు 500 రూపాయిలుకూడ నిచ్చిరి.

ఈ గౌరవమంతియును కాంగ్రెసుకే. నాయకులందరును మహేంద్రజాలకులు వారు తలచినంతిమాత్రముచే స్వ జయమవచ్చును అని మీరెవ్వరును తలపగూడదు. అది వట్టిభ్రమ అది నిజమైనచో మన కెన్నడో స్వరాజ్యము వచ్చియుండవలసినదిగాని అది యింకను రానేలేదు. ప్రజల సహాయము లేకున్న నాయకు లేమియును చేయజాలరు ప్రజలందరును కాంగ్రెసులో చేరవలెను అని నెహ్రూగారు నుడివిరి (ఆ. ప్రె.)

కీ॥ శే॥ నవాబు

సర్ అబ్దుల్ ఖాయంఖాన్

గవర్నరుగూడ అంత్యక్రియలకు హాజరగుట

పెషావరు, డిసెంబరు 4:—

పరిహద్దుగాంధి కాసంసభ ప్రతికూలపక్షనాయకుడు, మాజీప్రధానమంత్రి అగు నవాబు సర్ అబ్దుల్ ఖాయంఖాన్‌గారు క్రిందటిరాత్రి మార్డన్ జిల్లాలోని తోపీలో చనిపోయిరి. నిర్యాణవార్త తెలియగానే ప్రభుత్వకార్యాలయములును, కోర్టులును వెంటనే మూసివేసిరి.

అంత్యక్రియలు నేడు జరిగినవి. గవర్నరు, విద్యాశాఖ, పారిశ్రామికశాఖ మంత్రులుగూడ అంత్యక్రియలకు హాజరైరి.

నవాబు సర్ అబ్దుల్ ఖాయంఖాన్‌గారి కుటుంబమునకు ప్రధానమంత్రి డాక్టరు ఖాన్ సాహెబ్‌గారు తమయోదార్పు సందేశమును పంపిరి. (ఆ. ప్రె.

దంపతుల మర్మరణము

మోటారు ప్రమాదము

బొంబాయి, డిశంబరు 5:—

సర్ హర్కిషన్ జీ లోన్ జీ అడ్వాణీ గారి సోదరుడగు పానన్ పాలావాస్ జీ, దీక్షా అడ్వాణీ భార్యలు గూడ పూనా నుండి మోటారుకారులో వచ్చుచుండగా దారిలో కారుటైరు బద్దలైనది. కారు ప్రక్కనున్న గుంటలోపడి చెట్టుకు డీకొనెను. దంపతులిద్దరు చనిపోయిరి. డ్రైవరుకు బలమైన గాయములు తగిలెను. (ఆ. ప్రె స్పె)

చిటగాంగు యువకులు

నిషేధము తొలగింపబడుట

చిటగాంగు డిశంబరు 4:—

విప్లవాందోళన ఉద్యమమునకు చెందినవారని అనుమానించిన చిటగాంగు యువకులపై ఎదివరలో నిషేధముగలదు. జిల్లామేజస్ట్రేటు నుండి వ్రాతిమూలమున అనుమతిలేనిదే వీరు బయటికి వెళ్లకూడదు. ప్రస్తుతము ఈనిషేధమును జిల్లామేజస్ట్రేటు రద్దుచేసిరి అనుమానించిన యువకులకు అధికారులు ఒకవిధమైన కార్డులను ఇచ్చిరి. ఈ కార్డులను పొగొట్టుకొనిన ఇదివరలో శిక్షణాం జరిగినవా చెల్లించవలసియుండెను. ఈ జరిమానాను గూడ జిల్లామేజస్ట్రేటు రద్దుచేసిరి. (ఆ. ప్రె.)

వంగరాష్ట్ర

కాంగ్రెసు సభ్యులు

2,56,859 మంది చేరి

కలకత్తా డిసెంబరు 4.—

బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు తమ రాష్ట్రములోని కాంగ్రెసు సభ్యుల జాబితాను అఖిల భారతీయ కాంగ్రెసు సంఘమునకు పంపిరి గ్రామముల నుండి 91,230 మంది; పట్టణముల నుండి 165, 629 మంది కాంగ్రెసు సభ్యులుగా చేరిరి. మొత్తము 2,56,859 మంది. వీరిలో 4,000 మంది సభ్యత్వము విషయమై పేచీ వచ్చినది. ఇందులకు సర్దుపాటు జాబితాలను అలహాబాదు పంపిరి. (ఆ. ప్రె.)

ఆంధ్రపత్రిక
1937-వ సం॥ డిశెంబరు నె॥ 6-వ తేది
సోమవారము

ప్రధానమంత్రి వివరణ

ఋణభారనివారణ చట్టమును సిద్ధమొనర్చుటయందు తాము అవలంబించిన సిద్ధాంతములను ప్రధానమంత్రి గౌ॥ రాజగోపాలాచారిగారు నిన్న కాంగ్రెస్ భవనమునందు జరిగిన సభయందు పూర్తి వివరించిరి ఒక్క వ్యవసాయ పరిశ్రమయందున్నవారికొరకు మాత్రమే తాము చట్టము నుద్దేశించితిమని వారు తెలిపిరి ఇ రవృత్తులయందున్నవారును, పాలకజనులును తమకుగూడ నిట్టి సహాయము గావలెనని కోరవచ్చును అందన్యాయ మెద్దియును లేదు. దేశీయ ఆర్థిక నిర్మాణమున కంతకును వ్యవసాయమే పునాది. అగుచే మంత్రివర్గము వారు మొదట వ్యవసాయకులు శిథిలము గాకుండ కాపాడుటకు పూనుకొరి. ఇది మమను ఉపేక్షించుటయని ఇతరులు భావింపరాదని ప్రధానమంత్రి గారు పల్కిరి. వ్యవసాయేతరులు ఆ వాక్యము నంగీకరించి, తమను గూడ ఈ చట్టమున చేర్చవలెనని ఆందోళనను వదలి ఓర్పువహించి యుండవలెనని వారు కోరెదరు.

ఒక్క వ్యవసాయకులకే ఈ చట్టము ముద్దేశింపబడినదని అంగీకరించుచో, ఈ చట్టమువలన నాయాదర్శ మెంతవరకు సాధింపబడునను విషయముమాత్రమే చర్చనీయ మగును. స్థానికసంస్థ చే అర్ధ సంవత్సరమునకు అర్ధరూపాయి కంటె హెచ్చు వృత్తిన్ను విధింపబడినవారి నందరను గూడ వ్యవసాయేతరులని నిర్వచించుటవలన నిజముగ వ్యవసాయకులగు వేలకొలది ప్రజలకు ఈ చట్ట మేవిధమగు రక్షణమును నొసగచాలకున్నది. మన దేశమున మునిసిపాలిటీలు స్థానికసంస్థలు గల ప్రాంతములజీవనమునకును, వ్యవసాయ పరిశ్రమకును ఎక్కువ భేదము లేదు. మేమిదివరకు సూచించినటుల ఏదో స్వల్పముగ వ్యవసాయము గలిగి ఆ యాదాయము చాలక దానిని పాలికోమక్తాకో అమరకము చేసి మునిసిపాలిటీగల పట్టణ ప్రాంతముల కరుదెంచి అచట నేదయో వృత్తిని గూడ సాగించుకొనుచున్న వ్యవసాయకులు వేలకొలది గలరు. వారికి ప్రధాన జీవనాధారము భూము లేకాని వృత్తికాదు. ప్రధానమంత్రి గారు నిన్న నంగీకరించినటుల వారు నివసించునవియును పెద్ద పట్టణములు గావు. ఎవరో అధ్యక్షుడును, సభ్యులును వున్నందుచే పురపాలక సంఘములుగ నున్నవి. చెన్న నగరమునందు వలె నెల 1 కి రు 100 ల కంటె తక్కువ ఆదాయము గలవారందరును, వృత్తి పన్ను నుండి మినహాయింపబడుచున్న యెడల, అంత కష్టముగ నుండకపోవచ్చును. కానిఅటులగాదు. మునిసిపాలిటీలలో నెల 1 కి 25 రూపాయిల ఆదాయము గలవారు గూడ వృత్తి పన్ను చెల్లింపవలసియున్నది. వృత్తి పన్ను చెల్లించువారిలో నిజముగ వ్యవసాయవృత్తిని పూర్తిగ వదలి వేరు వృత్తి నవలంబించువారికిని, వ్యవసాయ వృత్తియందే యుండి, ఇతర వృత్తిని ఉపవృత్తిగ నవలంబించువారికిని ప్రభుత్వమువారు విచక్షణ్ణ చేయవలెను. వ్యవసాయవృత్తియందున్న వారికందరకును రక్షణ మొసగవలెనను చట్టము నందలి మూలసిద్ధాంతము అంతవరకును, పూర్తిగ సిద్ధింపగు. ఏది ఉపవృత్తి, ఏది ప్రధానవృత్తి అను విషయమును నిర్ణయించుట కష్టసాధ్యముగాదు. అంగీకగ అవసరమగుచో, స్థానికసంస్థల సరిహద్దులందున్న ఆస్తిపన్ను సందర్భమున నిర్ణయించినటులనే, న్యాయమగు నెలసరి ఆదాయమును నిర్వచించి అంతకు లోబడిన ఇతర ఆదాయముగల వ్యవసాయకుల కీచట్టమును వర్తింపజేయవచ్చును.

జమీందారీరైతులకు రెండువత్సరముల పూర్వపుశిస్తు బకాయిలను రద్దు చేయుటకు మరతుల విధించుటకు ప్రధానమంత్రిగారు దెలిపిన కారణములు యుక్తియుక్తముగ గనుపింపవు. ఏవిధమగు మరతులేకుండ శిస్తుబకాయిలు రద్దుచేయుచో, రైతు లికమీద ఉద్దేశపూర్వముగ చెల్లింపక గుజస్తు చేయుచుండ వచ్చునని యు, తిరిగి అపుడా బాకీలను రద్దుచేయవలెనని గోరవచ్చునని యు జమీందారులు భయపడుచున్నారనియు, వారి భయముల తొలగించుటకుగాను, ప్రస్తుత రెండు ఫసలీల శిస్తుల చెల్లించినవారికే ప్రతిబకాయిలు రద్దుచేయబడునటు విధింపబడెననియు రాజగోపాలాచారిగారు దెలిపిరి. అట్టి భయములు జమీందారులకే యుననేల, పాహుకారులకును, ఇతరఋణదాత లందరికునుగూడ వుండవచ్చును. కొన్ని వత్సరములలో నిట్టి చట్టమునే తిరిగి తెచ్చుకొనవచ్చును ఉద్దేశముతో రైతులు వడ్డీలు చెల్లింపక బుద్ధిపూర్వకముగ గుజస్తు చేసెదరని ఇతర వడ్డీవ్యాపారులు మాత్రము భయపడరాదా? అట్టిభయములను మంత్రివర్గమువా రీచట్టమున నాలోచించరా? ఈ చట్టము ప్రకారము బాకీలు మొత్తమును ఇన్ని నెలలలోగా చెల్లించిన యెడలనే వడ్డీ రద్దునిబంధనలు వర్తించునని షరతు నేర్పరిచియుండిరా? లేదు. అటులనే జమీందారైతులకుగూడ శిస్తు బాకీలను ఏవిధమగు షరతును లేకుండ రద్దుచేయుట ధర్మము.

ఈ చట్టమువలన రైతుల పరపతి పడిపోవునని కొందరు జోస్యము చెప్పుచుండిరి. చెన్నరాష్ట్రీయ కేంద్ర సహకారబ్యాంకు అధ్యక్షులగు గౌ. వేమవరపు రామదాసు పంతులుగారు నిన్నటిసభ కధ్యక్షత వహించుచు అట్టి భయములు పూర్తిగ నిరాధార మైనవని ప్రకటించిరి. తరతరములుగా వడ్డీ రూపమున పేరుకొని యున్న ఋణభారమునుండి రైతులు విముక్తులై బయటబడెదరు. ఇకమీద నూటికి ఆరుకంటె ఎక్కువవడ్డీ చెల్లింప నవసరము లేదు. తేలికపడిన రైతులు, తమ వార్షికాదాయముతో తాము గావించు ఋణముల సక్రమముగ తీర్చుటకు శక్తులగుదురు. బాగుపడుదురు. పెట్టుబడిపై న్యాయమగు వడ్డీ సంపాదించుకొనగోరువారికిని మంచి వ్యాపారము లభించును. ఈ చట్టమువలన రైతునకు బాకీల తీర్చుటకు శక్తి లభించునయు అందుచే సహకార పరపతిసంఘముల యొక్కయు, భూమితనఖా బ్యాంకుల యొక్కయు వ్యాపార మధికమగునని రామదాసు పంతులుగారు తెలియజేసిరి. కనుక రైతునకు పరపతి లభింపదనియు రైతున కికమీద ఋణ మొసగుట సురక్షితముగాదనియు చెప్పుట సరిగాదు. రామదాసు పంతులుగారి సందర్భమున చట్టమునందు రైతుల సహాయార్థ మొనర్పబడిన నిబంధనల నింకను విశాల మొనర్పదగునని పల్కిరి. అట్టివానిలో నొకటి సహకార పరపతి సంఘములకు వడ్డీరేటునకు గూడ ఈ చట్టమును వర్తింపజేయుట. హెచ్చువడ్డీల రూపమున వసూలుచేసిన ధనము సెట్రలు బ్యాంకులం దనేక "నిధుల" రూపమున నిలువయున్నవి. అందుచే ఇంతవర కా సంఘములు వసూలుచేయుచున్న హెచ్చు వడ్డి బాకీలను వీనలుచేటు బాకీలను రద్దు చేసినను, ఆ బ్యాంకుల కెక్కువ నష్టముండదు. రైతులకు మాత్రము చాల సహాయముగ నుండును. సెలక్టు కమిటీయందు శాసనసభ్యు లిందు కవసరమగు మార్పు లొనర్చెదరని నమ్మెదము. ఈ లోగా, ప్రజ లందరును చట్టము శాసనసభయం దేకగ్రీవముగ నామోదింపబడునటుల ప్రచార మొనర్పవలెను.

నైజాం-ఫెడరేషను

నైజాం ప్రభుత్వము ఫెడరేషనులో చేరుటను గూర్చి యొక ప్రకటనము చేసిరి. అందు ఒక్క విషయమును ముఖ్యముగ దెల్పిరి. ఫెడరేషనులో చేరుటను గూర్చి జరిగిన యంశములన్నింటిని గ్రంథరూపముగ ప్రచురించెద రనియు దానిపై ప్రజాభిప్రాయము యేవిధముగ నుండునో దానిని నైజాం ప్రభువుగారును కార్యనిర్వాహకవర్గమును జాగ్రత్తగ పరిశీలించెదరనియు స్పష్టము చేయుచున్నారు.

ఇది మిగుల ప్రశంసనీయమగు విషయము భారతప్రభుత్వ శాసనము ప్రకారము నిర్మింపనున్న ఫెడరేషను నందు స్వదేశసంస్థాన ప్రజాప్రాతినిధ్యము లేదను నంశము నీసందర్భమున జ్ఞాపక ముంచుకొనవలయును. తనకు గల ప్రాథమిక రాజ్యాధికారము నెంతవరకు త్రుంచెదరను నంశము మాత్రమే యిందు ప్రాధాన్యము వహింపరాదు. ఈభావము బలుటయు వారి సంస్థానములందలి శాసనసభలందే ప్రజల కెంతవరకు ప్రాతినిధ్యము కలదను విషయమును ముఖ్యము. అచట ప్రాతినిధ్య మెక్కువై ప్రజావారి త్తులు నిర్ణయించు విధమున ప్రభుత్వము నడుచుటయే కావలసినది. నైజాంప్రభువు ఆమూర్గముల జరుగవలసిన సంస్కరణమును జరిపి ఫెడరేషనులో చేరువిషయమునను స్వీయప్రజాభిప్రాయమును దెలుసుకొనుటయేగాక బ్రిటిషురాష్ట్రములందు వ్యాపిచియున్న అభిప్రాయమునుగూడ తెలుసుకొనగోరెదము.

ఫెడరేషను యేర్పడకుండుటకు స్వదేశసంస్థానము లల్పసంఖ్య చేరకున్నజాలును. అటుల చేరకుండుటకు గాని చేరుటకుగాని ఇంతవరకు స్వీయస్వత్వములనుగూర్చిమాత్రమే ఆలోచించుకొనుటయు వాని విషయముల రాయబారములుజరుగుటయుగనుచున్నాము. భారత రాజప్రతినిధి నైజాంసంస్థానమునకు వచ్చుచున్నారన్నను ఆవిషయమునుగూర్చి చర్చించుటకే వచ్చుచున్నారను ఊహయేర్పడుటలో తప్పేమియును లేదు. అప్పటికిని ప్రజాభిప్రాయమును దెలుసుకొనిదే యిట్టి నిర్ణయమును జేసుకొనుటలేదని నైజాంప్రభువుగారు దెల్పుటలో నౌదార్యముకు జూపియుండిరి. ఆ యౌదార్యము ఫెడరేషను తత్వమును గూర్చి సంపూర్ణముగ పరిశీలించుటకును, బ్రిటిషు రాష్ట్రాభిప్రాయముతో సమరసముగ నుండునట్లును విస్తరించునని మాత్రము ఆశించుచున్నాము.

ఫెడరలు కోర్టు

ఢిల్లీలో ఫెడరలుకోర్టు ప్రారంభోత్సవము నేడు జరిగినది. గ్రేటుబ్రిటను లార్డు ఛాన్సలరుగారును, కెనడా, ఆస్ట్రేలియా ప్రధాన న్యాయమూర్తులును ఆశీస్సులనుబంపిరి. ఈ సందేశములందు కేంద్ర న్యాయస్థానము ఐక్యమును సాధించు సంశమును ప్రధానముగ దెల్పిరి. బ్రిటిషు న్యాయప్రతిష్ఠను గాపాడగోరిరి.

ఈ దేశమున నింకను ఫెడరేషను రాకముందే ఫెడరలు కోర్టు యేర్పడినది. అందు కవసరము నుగలదు. రాష్ట్రీయ స్వాతంత్ర్యము యేర్పడగానే కేంద్ర ప్రభుత్వముతో సంబంధము విడిపోయినది. చట్టము ప్రకారము పాలనాంశములందు చేసిన విభజనయు నీ న్యాయస్థానావసరమును వెల్లడిచేయుచున్నది. ఒక అంశము రాష్ట్రములకు సంబంధించినదా కాదా యని చట్టమునందు వివరించియున్నను సందేహాస్పదములగు విషయములనేకముగలవు. యుద్ధపు కవాతును జేయు స్థలనిర్ణయమున రాష్ట్రములందు గల స్థలమును గూర్చి భారతప్రభుత్వము నిర్ణయించుట కధికారము కలదా యని భారతశాసనసభలో కిందటసారి చర్చకు వచ్చెను. అవునని ప్రభుత్వపక్షము కాదని సభ్యులును వాదించిరి. కాని తుదకు ఫెడరలు కోర్టే ఆ విషయమును నిర్ణయము చేయవలసి యుండును. ఇట్టి వెన్నో రాష్ట్రములమధ్యను రాష్ట్రములకును స్వదేశ సంస్థానముల మధ్యను, రాష్ట్రములకును కేంద్రప్రభుత్వమునకును కలుగుచుండును. వాని నిర్ణయమునందు ప్రభుత్వ కార్యనిర్వాహకులు కాక ప్రత్యేక మొక న్యాయస్థానము నిర్ణయించుటలన నిష్పాక్షికనిర్ణయము లేర్పడుటకు నందియుండదు.

ఈ కోర్టుయొక్క ప్రాముఖ్యమును అడ్వొకేటు జెనరలు సర్ ప్రజేంద్ర మిత్తిరుగారును, ప్రధాన న్యాయమూర్తి సర్ మారిసు గ్వయరుగారును తమ సందేశములందు వివరించియుండిరి. భారతదేశ భవిష్యదభివృద్ధికి సంస్థ దోహదముగ నుండుటకు శక్తివంతమైనదే కాక పాటుపడెదమని. భారత ప్రభుత్వ నిర్మాణము [illegible] ఫెడరేషనుకు ప్రధానము కట్టు యిదియనిరి. వారు చెప్పిన మాటలకు అతిశయోక్తి యేమియునులేదు. [illegible] లన్నియును చట్టము కు లోబడియుండును. అదివారు [illegible] మొనగునో [illegible] కాని సదాశయములతోనే కార్యభారము జరుగుట ఆచార [illegible] ఆయాశయములు సఫలము కావలెనయు మేము కోరెదము.

"జమీందారులను రద్దు చేయుట నాకు ఇష్టమే"

"కాని రైతు దౌర్జన్యము నుపయోగింపరాదు"

బీహారు రాజకీయసభలో ప్రధానమంత్రి ప్రకటనము

పాట్నా, డిసెంబరు 4:—

"బీదలను యిబ్బందిపెట్టువారిని నేను శిక్షింపదలచుచున్నాను. కాని ఋజుప్రవర్తనలు భయపడవలసి యవసరము యెంతమాత్రము లేదు" అని బీహారుప్రధాని శ్రీ కృష్ణ సింహగారు పాట్నాజిల్లా రాజకీయసభలో సభ్యులనుద్దేశించుచు చెప్పిరి మంత్రులు ప్రజల ప్రతినిధులనియు, ప్రజలు తమ్ము విమర్శించవచ్చునని, వారు చేయు విమర్శ మంత్రులకు ఏహ్యమగునదిగా నుండవలెనని ఆయన చెప్పెను కాంగ్రెస్ మంత్రులు అనేకమార్పులు చేయదలచుచుండిరి కాని మంత్రుల అధికారములు పర్యాప్తములగునట్లు తాము చేయజాలకయుండిరి. ప్రజలకు మేము సేవకులమనియు, అట్టి తోడ్పాటు మాకు కావలెననియు, అట్టి తోడ్పాటు లేనిది తాము పదవులలోనుండుట నిరర్థకమనియు ఆయన చెప్పెను.

బీదలకు మ త్రిత్వరగు చేసిన పనులను ఆయన వివరించెను. టెనెన్సీబిల్లును తాము ప్రతిపాదించితిమనియు [illegible] తాము చర్యగైకొంటిమనియు, లంచగొండితనము నిర్మూలించుటకు తాము ప్రయత్నించుచుండిరనియు ఆయన చెప్పెను. ప్రజలు ఓర్పు గలిగి యుండవలెనని ఆయన చెప్పెను

రయితు జమీందారీ పనులను గూర్చి ప్రస్తావించుచు దౌర్జన్యమునకు రయితులు గురి వుండరాదని ఆయన చెప్పెను. తమ ఆశయములను ఫలవంతముకొనుటకు వారు దౌర్జన్యహింసా ధోరణి నవలంబింపవలె. జమీందారీలను రద్దుచేయుట తమకు ఇష్టమే. కాని అందుకై దౌర్జన్యము నుపయోగించు యెడల తాము [illegible] కల్లంగడులను తీసివేసినచో ప్రజలకు సౌఖ్యము, సంపత్తు హెచ్చునని ఆయన చెప్పెను.

పోలీసుపని తాలపడ్డ మైనదియు, పోలీసులు గాంధిమహాత్ముని దౌర్జన్యరహితసిద్ధాంతమును చక్కగా నవలంబింతురనియు ఆయన చెప్పెను.

ఆరోగ్యశాఖామంత్రియగు జాల్ ఛౌదరీ గారును, జాతీ నారాయణలాల్ గారును ప్రసంగించిరి. చౌకీదారీపదవిని రద్దుచేయవలెననియు, గౌరవమేజిస్ట్రేట్లను గద్దుచేయవలెననియు, కూలిలేనూలీల యిబ్బందులను తొలగింపవలెననియు సభవారు తీర్మానములు గావించిరి

సభకు హాజరుకాలేకపోయిన రయితులు వచ్చిరి.(అ.ప్రె.)

చిత్తూరుజిల్లాలో గౌ॥ రాజన్ గారి పర్యటన

మదనపల్లిపురజనుల వినతిపత్రము

(స్వకీయలేఖిని)

మదనపల్లి, డిశంబరు 5:—

నేటిదినము మదనపల్లి పురజనులు మద్రాసు ప్రభుత్వపు ఆరోగ్యశాఖామంత్రియైన డాక్టరు టి. యస్. యస్. రాజనుగారికి ఈ క్రిందిరీతిని ధరఖాస్తును సమర్పించిరి.

మ పల్లి గవర్నమెంటు ఆస్పత్రి వర్జనుడాక్టరుగారు వారు చేయవలసిన దైనికకృత్యములు చక్కగ శెశకువరిగ నిర్వర్తించుట లేదనియు, ఆస్పత్రికి తరచు యిష్టమువచ్చినట్లు వచ్చి, సకాలమునకు రాక మందుతీసికొన వచ్చువారు ఆస్పత్రికి వచ్చినవారు చాలకాలము వలవలచెట్టుచున్నారనియు, బీదవారలకు వలసినంత శ్రద్ధ తీసికొనక చక్కగ వారిని పరీక్షించుట లేదనిరి.

అంతియేకాక మిక్కిలి ముఖ్యముగా డాక్టరు ఆస్పత్రిలోనే నివాసస్థానము చేయవలయునని రనియు, బీదవారల దగ్గరకుగూడ వారిని చూడవలసివచ్చునని చెప్పి పుచ్చుకొనుచున్నారనియు, పెక్కుమంది వ్యయములు లేని వారలు ఆస్పత్రికి వచ్చి వారి తాపత్రయములు తెలియుండుట కేలనుకొనుచు వెళ్ళుచున్నట్టి స్థితిలో, [illegible] పెక్కుమంది నిరాశ, తెలిసిరి.

డాక్టరుగారి ఆఫీసు భవనము, మిగిల్చిన [illegible] కదుగుగ నున్నవి [illegible] ఆస్పత్రి [illegible] రోగస్థులకు పెక్కుమంది [illegible] గల్గిన [illegible] పెక్కుమంది [illegible] వారిని [illegible] చారింపుటకు [illegible] వారు [illegible] రోగులు [illegible] తెలిపిరి. —

డాక్టరుగారి పరిస్థితులు [illegible]

డాక్టరు [illegible] జనులగారు [illegible] (కి ప్రెసు) [illegible] ఆస్యుగారు [illegible] ఏ. వీ. [illegible] తూర్పు [illegible] పలు విధములకు విన్నవించిరి. డాక్టరు రాజనుగారి చిత్తూరునగరు నిన్నటిదినము ఆరోగ్యశాఖ వస్తువులను తెలియజేయుటకై వచ్చియుండిరి.

పలువురు [illegible] యీయాదిగను ఆస్పత్రియొక్క ఆవరణమున శ్రీయుత [illegible] ఆస్యుంగారి ఆధ్యక్షతక్రింద [illegible] పౌరసభ [illegible] పౌరులు [illegible] ఋణదాతి [illegible] త్రియ్యుడు [illegible] పరిశీలించుట [illegible] పొరుగులకు [illegible] ఎమర్పించిన [illegible] పట్టణమున నీటివసతులు లేవనియు, స్థానిక ఆస్పత్రిలో స్త్రీ వైద్యురాలు లేదనియు [illegible] ప్రశస్తులుచే నీటివసతి ఆవశ్యకమనియు జెప్పిరు మంత్రిగారికి కోరి. పై వసతులు కల్పించుటకై ఆయన ఖర్చుల నిమిత్తి తాము [illegible] పన్నుగీస్తి కొంత భరించెదమని తెలిపి ఆమోదమును దెల్పిరి పట్టణము మురుసుకొనవలె వసతులు కల్పి పరమపుణ్యమని కోరిరి

ఋణదాతలు [illegible] పత్రి [illegible] ఋణపరిష్కారచట్టము గూర్చి [illegible] అభిప్రాయము [illegible] దెలియకేయుచు, బిలు [illegible] చేర్చబడిన వడ్డీ రద్దుబాటు (బకాయి వడ్డీలు) తప్ప కంతమాత్రమును నచ్చ లేదనియు, ఆ యుద్దేశ [illegible] ఆ వ్యాపారము యు విస్మరించుచున్నారని [illegible] మంత్రిగారు పై పన్నాములకు ప్రత్యుత్తరము ఈ క్రిందిరీతి నొసంగిరి.

డాక్టరు [illegible] జనులగారు [illegible] పౌరులు [illegible] గ్రామములందు తమపౌరకార్యములు [illegible] కొంతవెచ్చను పన్నులు [illegible] ధరించెదమని చెప్పినందులకు [illegible] పంతిసించు, ఈవగకే ప్రభుత్వము గారు ప్రతిపల్లెకుందు నీటివసతి కల్పించు ప్రయత్నించుచున్నదనియు, మా గ్రామము పంచాయతీ గ్రామమగుటచే [illegible] కై [illegible] జనాభాల్యము యొక్క ఆరోగ్య నిమిత్తమై [illegible] శ్రద్ధవహించుచు [illegible] కై ఆయూరి [illegible] ప్రసంగించినందును పీసు [illegible] ఉమ్మడి [illegible] కై నీళ్ళు పల్లియందలి [illegible] ఏర్పాట్లు [illegible] వింపవలయునని. ఆ గ్రామము యొక్క ఆస్పత్రిలో స్త్రీ వైద్యురాలిని నియమించుటకుగూర్చి విన్నవము ప్రస్తుతము ప్రభుత్వమువారికి ఎక్కువ [illegible] బ్యయమని చెప్పి, ప్రభుత్వమువా రిప్పటి [illegible] ప్రణాళిక నవలంబించి అన్ని ఆస్పత్రులందున స్త్రీ వైద్యుడాక్టరులను గౌ [illegible] ప్రయత్నము చేయుచున్నారనియు ఆయన చేసిన వైద్యుడు [illegible] ప్రజలను విడిచి [illegible] చెప్పిరి

ఋణపరిష్కారచట్టము గూర్చి [illegible] పల్లు [illegible] రైతుల పరిస్థితులను తలచుకొని [illegible] చేయబడినదనియు, అందువలన వ్యవసాయదారులు గాపపడనవనియు, [illegible] లేవనియు లేవని చెప్పి [illegible] తమకు [illegible] పై ఆధారభారము [illegible] కోరిరి

చిత్తూరు వకీలుగారు శ్రీయుత కె. శ్రీనివాసులు సెట్టిగారు గ్రామములందలి ఆస్పత్రులపైగల [illegible] పరిపాలన (జిల్లాబోర్డుల పరిపాలనయొక్కయు)—రద్దుపరచి జిల్లాబోర్డు పరిపాలనందే అధికారము యుండునని కోరిరి

అంతటితో సభముగిసెను. మంత్రిగారు అనంతపురమునకు వెళ్లిరి.(అ.ప్రె.)

విమర్శలకు బొంబాయి ఆర్థికమంత్రి జవాబు

ఋణవిరామము విషయమై ప్రభుత్వపద్ధతిని సమర్థించుట

స్వాతంత్ర్యమునకై కార్మికులు ప్రయత్నించవలసిన ఆవశ్యకత

బొంబాయి, డిసెంబరు 4:—

రయితు [illegible] పరిష్కరించుటలో హెచ్చరికతో నడువవలెననియు, నిజస్థితులను గుర్తెరింగి సంచరింపవలెననియు నేటిపాలకాంగ్రెసు పరిశీలనకు ప్రజల ఆశ్వాసపత్రములకు ప్రత్యుత్తరమొసంగుచు ఆర్థికమంత్రియగు ఏ. బి. లాతేగారు చెప్పిరి. ఇందుకు ఉదాహరణ మిచ్చుచు వ్యవసాయదారులకు సంపూర్ణముగా ఋణవిరామ మొసంగు నీర్మయము ఆవలంబించుచో వ్యవసాయదారులకు పరపతిపుట్టదని తానును, తనతోడి మంత్రులును చెప్పియుండినమాటలకు మర్మవాలుద్ధిలేని విమర్శకులకు అపార్థము చేసికొనిరని ఆయన చెప్పెను. వ్యవసాయదారుల ఋణభారమును తగ్గించువిషయమున బొంబాయి మంత్రులు పరిష్కరింప నిష్టము లేనివారుగానుండిరని వారు చెప్పనుండి ఇది విశ్వసింపకూడ ఈ సమస్యను పరిష్కరించుట అత్యావశ్యకమని ప్రభుత్వవారు గ్రహించియుండిరి. రైతులకు స్థిరమైన పరిహారములకు మంత్రివర్గమువారు ఉద్యమించుటలోనే యుండుచుండిరి. ఋణదాతలు యొంతగావలెనో స్థిరపరచుటకు నిర్ణయించి, వ్యవసాయదారుల ఋణములను తీర్చుటకు ఆలోచించుచుండెను [illegible] కాంగ్రెసు ప్రభుత్వవారు [illegible] పక్షపాతముతో ప్రవర్తింపచేసెదరు, కాగ్రెసు [illegible] పక్షపాతముతో [illegible] చేయుటకు తాము [illegible] విచారించుచుండిరి. చిన్న వ్యవసాయదారులకు అవ్యయపుటు [illegible] శ్రేయోరూపమగు అవశ్యకతను లాతేగారు ప్రకటించిరి ఇట్టి పిల్లపాటి [illegible] ప్రభుత్వమువారు [illegible] సమకూర్చుచు [illegible] ఆర్థికములనని ఆయన చెప్పెను. ఇప్పటికి పై వ్యవసాయదారులు [illegible] విద్య, శక్తి లేక [illegible] పై [illegible] పడునట్లు చేయవలెను [illegible] చేయుటకు ప్రభుత్వమువారి ప్రయత్నములు వ్యర్థములు అగునని చెప్పెను.

కార్మికులు ప్రతిష్ఠాపనకొరకు, తమ బలమును వృద్ధిచేసికొనవలెనని లాతేగారు చెప్పిరి. [illegible] కార్మికయాజమాన్యతగాదాలలో కాంగ్రెసు ప్రభుత్వవారు [illegible] తటస్థవైఖరితో ప్రవర్తింపవచ్చును, కార్మికులు. [illegible] కలిగియుండుటకు కాంగ్రెసువారు [illegible] అంగీకరించి [illegible] చెప్పెను. [illegible] మంత్రి [illegible] ప్రభుత్వమువారి [illegible] తమ [illegible] ఆలోచించుచుండెను [illegible] ఆర్థికాభివృద్ధికి [illegible] ఆయూరి [illegible] ప్రసంగించినందును పీసు [illegible] ఉమ్మడి [illegible] కై నీళ్ళు పల్లియందలి [illegible] ఏర్పాట్లు [illegible] వింపవలయునని. ఆ గ్రామము యొక్క ఆస్పత్రిలో స్త్రీ వైద్యురాలిని నియమించుటకుగూర్చి విన్నము ప్రస్తుతము ప్రభుత్వమువారికి ఎక్కువ [illegible] బ్యయమని చెప్పి, ప్రభుత్వమువా రిప్పటి [illegible] ప్రణాళిక నవలంబించి అన్ని ఆస్పత్రులందున స్త్రీ వైద్యుడాక్టరులను గౌ [illegible] ప్రయత్నము చేయుచున్నారనియు ఆయన చేసిన వైద్యుడు [illegible] ప్రజలను విడిచి [illegible] చెప్పిరి

ఋణపరిష్కారచట్టము గూర్చి [illegible] పల్లు [illegible] రైతుల పరిస్థితులను తలచుకొని [illegible] చేయబడినదనియు, అందువలన వ్యవసాయదారులు గాపపడనవనియు, [illegible] లేవనియు లేవని చెప్పి [illegible] తమకు [illegible] పై ఆధారభారము [illegible] కోరిరి

చిత్తూరు వకీలుగారు శ్రీయుత కె. శ్రీనివాసులు సెట్టిగారు గ్రామములందలి ఆస్పత్రులపైగల [illegible] పరిపాలన (జిల్లాబోర్డుల పరిపాలనయొక్కయు)—రద్దుపరచి జిల్లాబోర్డు పరిపాలనందే అధికారము యుండునని కోరిరి

అంతటితో సభముగిసెను. మంత్రిగారు అనంతపురమునకు వెళ్లిరి.(అ.ప్రె.)

లోధియను ప్రభువు

బులాభాయి దేశాయిగారి విందు

బొంబాయి, డిశంబరు 4:—

లోధియను ప్రభువుగారి గౌరవార్థము శ్రీయుత బులాభాయి దేశాయిగారు నేటి సాయంకాలము తమ భవనమున విందొకటి చేసిరి. విందాగమించిన వారిలో బొంబాయి ప్రభుత్వ మంత్రులు, సుప్రసిద్ధ కాంగ్రెసు వాదులు, పత్రికాప్రముఖులు, హైకోర్టు న్యాయమూర్తులు, ఉన్నతోద్యోగులు మున్నగువారు 600 మందికి పైగా గలరు. పుష్పములతో లోధియను ప్రభువుగారు పరిణయము చేసుకొనిరి. నేటి రాత్రి బయలుదేరి లోధియను ప్రభువుగారు ఢిల్లీ వెళ్లెదరు. (అ. ప్రె. ప్రె.)

కళింగం అయ్యంగార్లు తదితరులతో పుంగనూరు పయనమైరి.

పుంగనూరిలో స్వాగతము

పుంగనూరు గ్రామములో నేటిదినము గౌ॥ డాక్టరు రాజనుగారికి పౌరుల తరపున అఖండమైన స్వాగతము మొసంగబడెను. చిత్తూరు జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శియైన శ్రీ. ఆర్. వేంకట రెడ్డిగారు పౌరు తరపున స్వాగతపత్రమును సమర్పించిరి. పన్నాలపత్రములో తమ గ్రామమునందును రిపబ్లిక్కులందును మలేరియా జ్వరము మిక్కిలియుగ వ్యాపించియున్నదనియు మంగళకాలంలో పరిస్థితియందు లేదనియు తమ యూరియందలి ఆస్పత్రి బాగుగ పనిచేయుచున్నదనియు, పెక్కుమంది రోగులు ఆస్పత్రి మందుకై వచ్చుచున్నారనియు, కాని స్త్రీ వైద్యురాలు లేకపోవుట బాధించుచున్నదనియు నివేదించుకొనిరి

మంత్రిగారు ప్రత్యుత్తరము మొసంగుచు నీటి వసతులను కల్పించుకై విన్నపములు ప్రజల తరపున వచ్చుటకు బె ఆయాంచాయితీల తరపున సంఘపడవలయుననియు, ఆ యాఖర్చుల నిమిత్తమై ప్రజలుకూడ పన్నులద్వా కొంతవరకు డబ్బు భరింపవలయుననియు చెప్పిరి.

ప్రజలు ప్రజాప్రభుత్వముయొక్క విలువను గుర్తించినందుకు అందరినుండి "మితిమీరిన సుఖములు [illegible] ప్రతినిధులద్వారా ప్రభుత్వతిని [illegible] తమ [illegible] పనులు [illegible] న్యాయపనులు [illegible] రిశ్వతిమంత్రిగారు కాడులోమదనపల్లికి వెళ్ళిరి.

"రైతుల కష్టనివారణమే ఆంధ్రోద్యమ ఆశయము"

"అఖిలాంధ్రుల భాష, సభ్యత, అభిరుచులు యేకమే"

"నిజాంరాష్ట్ర భవిష్యత్ప్రతిభ త్రివిధప్రాంత సమాఖ్య నేర్పరచుటపై ఆధారపడియున్నది"

6 వ నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ

శ్రీ మందుముల నరసింగరావుగారి అధ్యక్షోపన్యాసము

భూమారెడ్డిగారి ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసము

(స్వకీయవిలేఖరి)

నిజామాబాదు, డిసంబరు 6:—

బ్రిటిషుప్రాంతములలోని ఆంధ్రులకును, నిజాంరాష్ట్రాంధ్రులకైన మనకును భాష, సభ్యత, అభిరుచులు యేకమైనప్పటికిని రాజకీయపరిస్థితులు లేదు. వారి యభివృద్ధిని మనమును వాంఛించువారమే. బ్రిటిషుప్రాంతములలోని ఆంధ్రులు భాషాప్రయుక్త సిద్ధాంతముపైన తమకు ప్రత్యేకరాష్ట్రనిర్మాణ మవసరమని ఆందోళన సల్పుచున్న పరిస్థితులలో, ఇక్కడియాంధ్రులకు ఎన్నడైనను తమ సోదరాంధ్రులలో కలిసికొనుటకు వాంఛ యుద్భవించునేమో యని కొందరికి భీతి కలుగుచున్నది. ఈ భయభీతులు నిరాధారములని మనయీయుద్యమము నడపువారికి యీయుద్దేశము లెన్నడును లేవనియు, ఇది కేవలము దురాహ్యామనియు నేను ఘంటాపథముగా చెప్పుచున్నాను. భాషాప్రయుక్తమైన జాతీయతతో బాటు యావద్భారతజాతీయాభివృద్ధినే వాంఛించుసంకల్ప మున్నవారిలోనే నేనొకడను. నేను వారకు ఆంధ్రుడను, దానితో బాటు భారతీయుడను గత అర్ధశతాబ్దమునుండి భారతదేశములో సాగుచున్న జాతీయోద్యమము యావద్భారతదేశమునకు సంబంధించినదే. ప్రతిభారతీయుడు జాతి, మత, భాషాభేదములు పాటింపక యీయుద్యమమునకు సమానప్రతిపత్తితో సాహభూతిని చూపుచున్నాడు. అఖిలభారతసమాఖ్య యేర్పడు అవకాశములు కల్గుబవల ప్రాంతీయజాతీయతాభివృద్ధి కాకతప్పదు. కాని భారతదేశసంరక్షణ ఇతరదేశములతో వ్యాపారము, విదేశీయరాజకీయ వ్యవహారములు అన్నిప్రాంతీయులవారికి సమష్టిసంబంధముగల యంశములు గనుక ప్రాంతీయజాతీయతతో బాటు యావద్భారతజాతీయతయుండుట అనివార్యము" అని నేడు ఇచట సమాశేషమైన ఆరవనిజాంరాష్ట్రాంధ్రమహాసభ అధ్యక్షతవహించుచు శ్రీయుత యం. నరసింగరావుగారు ప్రకటించిరి.

తెలంగాణా ప్రాంతీయులకు మాత్రమే సంబంధించినవికావనుట సర్వవిధాంశమైనదంగతి. ఈ విషయములు యావద్రాష్ట్రమునకు సంబంధించినవి ఈ ధనము ఘనకార్యమును నిర్వహించవలసిన భారము మనపై యున్నందున్నందు మనము రెండు భిన్న భిన్న శక్తులయొక్క సంఘర్షణలను ఎదుర్కొనవలసి వచ్చుచున్నది. నవీనభావములకును, పురాతన దృఢసంకల్పములకును, ప్రాచీనవీన సాంప్రదాయములకు పరస్పర సంఘర్షణ జరుగును మనసమస్యలు అనుకూలములకు అవకాశమున్నవి. కాలము విపరీతముగా అగపడుచున్నందున మన భవిష్యత్తు కష్టతరమైన విషయమును ఎదుర్కొనవలసి యున్నది.

శ్రీయుత యం. నరసింగరావుగారు

"రైతు" పత్రికా సంపాదకులను వీరు ఆరవ నిజాంరాష్ట్రాంధ్ర మహాసభకు అధ్యక్షతవహించిరి. (V. N. R.)

ఆంధ్రోద్యమము

ప్రస్తుతము మనల నెదుర్కొనుచున్న సమస్యలాలోచించుటకు పూర్వము, ఆంధ్రోద్యమమును గురించి, నాయభిప్రాయములను నివేదించుకొనవలెను. ఈ వుద్యమమునుగూర్చి కొందరిలో అపోహలు వ్యాపించి అనుదినము వెల్లడియగుచున్నవి. కొంద రెవరైన మన యీ వుద్యమమును గురించి పందేహములను, అనుమానములను వ్యక్తపరచినచో మన శౌర్యము కాగూడదు. అటుల సందేహించువారల గురించి, వారియొక్క సమర్థ్యాభావములను, పరుద్దేశములు గ్రహించుచు వారి బహిరంగ అభిప్రాయప్రకటనకు మనము పంతసించి, మనమ మనయొక్క దృఢసంకల్పమును స్పష్టపరచవలెను. ఈ ఉద్యమము, యీరాష్ట్రములోని (74,00,000) డెబ్బది నాల్గులక్షల తెలంగాణా వాసులకు సంబంధించినది. మతిము, జాతి, వర్గము, వృత్తివిషయక లేని యుద్యమము. ఇది కేవలము భాషాప్రయుక్తమైన ఒక సుబాసు సంబంధించిన యుద్యమము కాని దీని నింతవరకు కూడ సంకుచితపరచక విశాలమగు దృష్టి ఏర్పరుపబడినది. తెలంగాణా ప్రాంతములోని ఏ వ్యక్తియైనను జాతి, మత, విభేదము పాటింపకుండ మాతృభాష ఏ భాషనను ఆంధ్రులనుండి వేరుపోవు వీలులేదు. ఈ కారణమువల్ల యీయుద్యమము సూబాసు సంబంధించిన దని చెప్పవచ్చును. సూబాలో నివసించే ఆంధ్రులలో పస్పర అనురాగోత్పత్తి, వారి అభివృద్ధి మారములు నిరుమిషములకై వుద్భవించినది

మనరాష్ట్రము త్రివిధములగు తెలంగాణా, మహారాష్ట్ర, కర్ణాటకము అను భాగములలో వృతమైయున్నది. అందుచేత ఒక సూబాసు బంధించిన యుద్యమమును విమర్శించువారు, దీనిని గమని చవలెను మనయుద్యమము వుచ్చతాపతికి చెందినవారికి కాదు. సామాన్యము సంబంధించిన యుద్యమము, దీనిని సామాన్యమునకు తమ మాతృభాష గుండె తమ వ్యవహారములకు నుబోధించుటలను. ఈ దేశములో నాటికి 95 మంది అక్షరాస్యులు నిరక్షరైనవారు, యీ వ్యధనగు వుద్యమము యొక్క ప్రాముఖ్యము మరింత అధికమైనది.

తమకు, ఆంధ్రులు, తెలంగాణీయులు ఆంధ్రదేశములను పదములలో వ్యత్యాసము ఏమియు లేదు ఈ ఉద్యమమునకు జాతి, మతి, మతముతో సంబంధ లేదు. ఈ దేశమునందే జనించి ఇక్కడనే జీవనోపాయముల సంపాదించుకొని, తుదకు ఇక్కడనే మృతినొందనున్నవారు రైతులును వారందిలు ఆంధ్రులే.

ప్రాంతీయజాతీయత - అఖిలభారతజాతీయత

మహోన్నతమైనవిశ్వజాతీయతాదర్శముదృష్టి యందుంచుకొందరు మహాశయులు భాషాప్రయుక్తమైన సూబాలకు సంబంధించినయుద్యమము జృంభిణవలన యావద్భారత జాతీయతాభివృద్ధి పథములో నిరోధములు వచ్చునని సుముఖులు గారు, ఈ నిరోధమునకు తెల్పుకారణములు, పూర్తిగా నిరాధారములుకావని నేను అంగీకరించుచున్నాను. భాషాప్రయుక్తమైన జాతీయతతో పాటు, యావద్భారత జాతీయతాభివృద్ధిని వాంఛించు సంకల్పమున్నవారిలో నేను ఒకడను. నేను వారకు ఆంధ్రుడను, దానితో బాటు భారతీయుడను. వాయావిమానములు, రైళ్ళు, మోటారులు, మొదలైనవాటి పై వాయువేగ మనోవేగముతో విహరించుటకు రాకపోకల సౌకర్యము లేని ప్రాచీన భారతదేశములో గూడ అఖిలభారతజాతీయతాసంకల్పము యుండినది అప్పుడే భాషాప్రయుక్తరాష్ట్రము లుండెను. మానవ జీవితమునకు సంబంధించిన యుద్దేశములు, పవిత్రయాత్రాస్థలములు మున్నగునవాటితో అందరికి సమష్టిసంబంధము వున్నందువలన, భారతదేశములోని వివిధప్రాంతములందు మేము అఖిలభారతీయులమనే సంకల్పము లుండినవి. గత అర్ధశతాబ్దమునుండి భారతదేశములో సాగుచున్న జాతీయోద్యమము యావద్భారతదేశమునకు సంబంధించినదే. ప్రతి భారతీయుడు జాతి, మత, భాష, విభేదము పాటింపక యీ యుద్యమమునకు సమాన ప్రతిపత్తితో సాహభూతిని చూపుచున్నాడు. అఖిలభారత సమాఖ్య (ఫెడరేషన్) ఏర్పడు అవకాశములు కల్గుబవలన ప్రాంతీయజాతీయతాభివృద్ధి కాకతప్పదు. భారతదేశమువంటి విశాలమైన దేశములో ప్రాంతీయజాతీయత వుండితీరును. కాని భారతదేశ సంరక్షణ, ఇతర దేశములతో వ్యాపారము, విదేశీయ రాజకీయ వ్యవహారములు అన్ని ప్రాంతీయులవారికి సమష్టిసంబంధముగల యంశములు గనుక ప్రాంతీయజాతీయతతో బాటు యావద్భారతజాతీయత ఉండుట అనివార్యము. ఈ రెండు జాతీయతలను వాటివాటిపరిమితిలో కాపాడికొంటే ప్రాంతీయజాతీయతవల్ల యావద్భారత జాతీయతకు ఆటంకములు కలుగనేర వని నా దృఢవిశ్వాసము.

మన ప్రత్యేక రాష్ట్రీయత

భారతదేశమునం గున్న భాషలలో హిందీ, బెంగాలీ, ఆంధ్రము, గుజరాతీ, మహారాష్ట్రము, తమిళ, మళయాళము, కర్ణాటకము ఇవి ముఖ్యమైనవి. తెలుగుమాటలాడువారిసంఖ్య మూడవ సంఖ్యపై నున్నది. యావద్భారతదేశములో, తెలుగు మాతృభాషగాగలవారిసంఖ్య రెండుకోట్ల పదరకంటె అధికముగా నున్నది. సుమారు రెండు కోట్లు మద్రాసు, పాంతములో నున్నారు. వీరు తమకు భాషాప్రయుక్తరాష్ట్ర విధిజనసిద్ధాంతము ననుసరించి తమకు ప్రత్యేకరాష్ట్రము కావలయునని ఆందోళన సల్పుచున్నారు. బ్రిటిషుప్రాంతములలోని ఆంధ్రులకును, నిజాంరాష్ట్రాంధ్రులమైన మనకును, భాష, సభ్యత, అభిరుచులు ఏకమైనప్పటికిని రాజకీయపరిస్థితులు వేరు. మనము మ. ఘ. వ. నిజాంప్రభువుగారి పౌరులము. మన అభ్యుదయము, నిజాంప్రభుత్వముతో సంబంధించినది. బ్రిటిషు యిలాకా ఆంధ్రుల రాజకీయాభివృద్ధి, అక్కడిప్రభుత్వముతో సంబంధించినది. వారియభివృద్ధి మనమును వాంఛించువారమే బ్రిటిషుప్రాంతములోని ఆంధ్రులభాషాప్రయుక్తసిద్ధాంతముపైన తమకు ప్రత్యేకరాష్ట్రనిర్మాణ మవసరమని ఆందోళన సల్పుచున్న పరిస్థితులలో మన యిక్కడియుద్యమమును గురించి, ఇక్కడి యాంధ్రులకు ఎన్నడైనను తమ సోదరాంధ్రులలో కలిసికొని చేరుటకు వాంఛ యుద్భవించునేమో యని కొందరికి భీతి కలుగుచున్నది. ఈ భయభీతులు నిరాధారములని మన యీ యుద్యమమును నడపువారికి, యీ యుద్దేశము లెన్నడును లేవనియు, ఇది కేవలము దురూహ్యమనియు నేను ఘంటాపథముగా చెప్పుచున్నాను.

ఎన్నో శతాబ్దములనుండి యీ రాష్ట్రములో భాషాసూత్రముపైన ఆంధ్రమహారాష్ట్ర కర్ణాటకులును, మతముల ననుసరించి హిందూ మహమ్మదీయులును ఏక ప్రభుత్వ పరిపాలనమందు ప్రశాంతజీవితము గడపుచున్నందున, వీరిలో కొన్ని చారిత్రక సాంప్రదాయము లేర్పడి, ప్రత్యేక రాష్ట్రీయభావము వుద్భవించినది. ఈ ప్రత్యేక సాంప్రదాయమువలన కలిగిన ప్రత్యేకరాష్ట్రీయభావము నిజాంరాష్ట్రములోని వివిధ మతస్థులందు సమష్టి జాతీయతాభావమును కలిగించుటయేగాక, దక్షిణోత్తర భారతీయుల భిన్న భిన్న పద్ధతులను కేంద్రీకరించు సన్నివేశములు కలుగుటకు పూర్వాపకాశము కలిగియున్నది. కనుకార్థ మేమనగా, హైదరాబాదు రాష్ట్రీయులలో, అనేక అంతరంగికశక్తులు అణగియున్నవి. ఈ శక్తులు భారతదేశీయుల సాంఘికజీవితమొక్క వివిధశాఖల యభివృద్ధికి సహకారి కాగలవు. ఈ అంతరంగికశక్తులను బృహాపరచక, ఉపయోగపరచుకొనవలెను. దేశభాషలకును, దేశీయ నాగరికతలకును, దేశీయుల ప్రతిభకును, దోహదమొసంగి, రాష్ట్రాంధ్రులయొక్క పర్యావసయములకు బలమును కలిగింపవలసియున్నది! హైదరాబాదు రాష్ట్రీయులయొక్క భవిష్యత్ప్రతిభ, స్విట్జర్లాండు దేశమువలె త్రివిధులగు ప్రాంతముల సమ్మేళనమువలన కలుగు నొకవిధమగు సమాఖ్య నేర్పరచుటపై యాధారపడియున్నది. ఇదియే మన ఆశయముగా నుంచుకొనవలెను. ఈ ఆశయమునే "అఖిల హైదరాబాదీయత" యనదగును. ఈయాశయ మే జనసామాన్యమునకు సంతృప్తికరముగను, సుఖదాయకముగ నుండగలదు. ఇప్పుడు కావలసినది దూరదృష్టి, రాజనీతి

ఈ యావద్విషయముల చిక్కులను కేవల బుద్ధిబలముచే విడదీయజాలము. సుహృద్భావము, విశాలహృదయము అవసరము. ప్రస్తుతము మనల నెదుర్కొనుచున్న సమస్య భిన్నభిన్న సంప్రదాయములను నిర్మూలించుటకాదు. ఏలనన వాటిని సమన్వయించి లాభము పొందవచ్చును. అపోహలు, అనుమానముల తొలగించుటయే ప్రస్తుతాంశము. ప్రజలను ప్రజాహితతత్పరులను గురించి ప్రభుత్వమునకు ప్రభుత్వముపట్ల ప్రజలకు ప్రజాహితతత్పరులకు పరస్పరవిశ్వాసము ఏర్పడి ఒకరి నొకరు సమన్వయించుకొనవలెను. ప్రజలకు ప్రాథమిక హక్కులను స్వాతంత్ర్య అభిప్రాయముల ప్రకటన, వాక్స్వాతంత్ర్యము లభించవలెను. ప్రజలు తమ ఆర్థిక రాజకీయ హక్కులను తమ తమ, మతముల లేక వర్గముల పునాదులపై అపేక్షించకూడదు. మతము, వర్గములపైన ఆర్థిక రాజకీయ హక్కులను ఆధారపరచుకొనుట అసమంజసమే కాక వివిధమతస్థుల పరస్పర సంఘీభావమకు భంగకరము. స్వల్పవిషయాదులలో పోట్లాడుస్వభావము మనకు అలవాటుచున్నది. మతి స్వాతంత్ర్యము కావలసినదే. ప్రతివ్యక్తికి [illegible] యు [illegible] వుండవలయును. కాని యీ స్వాతంత్ర్యతత్పరుల్లు [illegible] మతస్థులకు, లేక వివిధమతస్థులవారికి [illegible] వైషమ్యములు వుద్భవించి శాంతికి భంగము కలుగకూడదు. ఈ రాష్ట్రములోని జమీందారులు, జాగీర్దారులు మతప్రచారక వ్యవహారములలో తమకు సౌకర్యము లేర్పరుచుకొనవలసి వుటచే యధికారమైనవిషయము, రాజకీయ అవసరములనుబట్టి సంఖ్యను హెచ్చించు వుద్దేశముతో మతప్రచార మక్రమము. అల్పసంఖ్యాకులను నిర్మూలించుట కాని అసంభవము. వర్తమాన కాలము జ్ఞానప్రదమైనది. అందుచేత నూతన పరిస్థితులకు సంబంధించినదే మరల ప్రతీకారమై తీరును. కావున యిట్టి మతప్రచారక ప్రయత్నముల నిరోధించుటయే మంచిది. ఇది సంఘమునకును రాష్ట్రమునకును శ్రేయస్కరము.

నూతన యుగము

ప్రస్తుతము సంఘము భూతికాలమునుండి విడదీయలేని ఒక నూతన దృష్టిని ప్రకటించుచున్నది. ఇప్పుడు నూతనాభివృద్ధి పొందిన ఒక తెగవారు అన్ని విషయములను మతపరమములకు, మతములే కారణభూతములైనవని నిర్ధారణ చేయుచున్నారు ఇంకొక తెగవారి అభిప్రాయము ప్రకారము ఏమతము మన సాంఘిక సమస్యల విడదీయుటకు సహాయపడజాలదో ఆ మతము నిరుపయోగము. సంఘ సంస్కర్తలకును సనాతనులకును, జాగీర్దారులు, జమీందార్లు కర్షకులకును, ఫ్యాక్టరీ యజమానులకు కార్మికులకును, సాహుకార్లకును ఋణగ్రస్థులకును, పరస్పర భిన్నోద్దేశములనుబట్టి సంఘర్షణలు సాగుచున్నవి. ఇంతేకాదు, సవర్ణులతో నీచజాతుల వారికిని, పురుషులతో స్త్రీలను, ముసలివారితో యువకులను, ప్రభువులతో బాటు ప్రజలును, స్వాతంత్ర్యమునకై, సమానహక్కులకై పోరాడుచున్నారు. ఇందులో ప్రతివారు తమను యింకొకరితో పోల్చి తాము పీడింపబడుచున్నామని తలచుచున్నారు. ఇవి ప్రస్తుత సాంఘిక పరిస్థితులు. ఈ పరిస్థితులను దేశముయొక్క ఆర్థికపరిస్థితి మరింత కలవరపరచినది. దేశములో ధాన్యోత్పత్తి అతి విస్తారముగ చున్నప్పటికిన్ని, దేశీయులు అన్నమో రామచంద్రా యని చిల్లడిల్లుచున్నారు. ద్రవ్యవంతులవద్ద ధనము పుంజీభవ్యము నాయండియు నిష్ప్రయోజనమగుచున్నది. ఈ ద్రవ్యవంతులు తమ ధనమును యేవిధముగా వుపయోగ పరచవలయునో తెలియక నేట్టి స్థితిలోనున్నారు. లోకులు పనిచేయుటకు సంసిద్ధులైయున్నారు. కాని పనియే లభించుటలేదు. దేశములో నీటి వసతులు, ఆనకట్టలు, కాలువలు, ప్రవహించు ఏర్పాట్లుండికూడ రైతులు విడిచిపెట్టుచున్న భూములసంఖ్య పెరుగుచున్నది. ఈ పరిస్థితులు సంతృప్తికరమైనవి కావు.

హరిజనసమస్య

మనసంఘముయొక్క అసమానతకు కారణము ఒక స్త్రీపురుష విభేదమేగాక వర్ణవిభేదముకూడ ముఖ్యకారణము. స్పృశ్యతా స్పృశ్యతాభేదము ఒకానొకప్పుడు అప్పటిపరిస్థితులనుబట్టి సకారణముగా ఏర్పడినను ఏర్పడియుండవచ్చును. కాని వర్తమానకాల పరిస్థితులు ననుసరించి, యీతత్వమును స్థిరీకరింపజాలము. సంఘముయొక్క అవయవములలో ఏదియైని యొకఅవయవము బలహీనమైనచో సంఘము మొత్తము ఎంతబలహీనమగునో ఆలోచింపదగిన విషయము. ఈ అస్పృశ్యులలోనే అలజడి గలిగి తమదుర్గతిని తెలుసుకొని స్వతంత్రతకై పోరాడుచున్నట్టి యీసమయమున అగ్రజాతులవారు యీసాంఘిక హెచ్చుతగ్గులను స్థిరముగా నుంచుటకై పోరాడకూడదు. సాధారణమైన మానవహక్కులను పొందు అవకాశమును కలిగించి సహాయపడవలయును. ఇది న్యాయసమ్మతమైన విధానము. దీనితో బాటు వాయభిప్రాయప్రకారము మనసోదరులగు హరిజనులకు నిజమయినసమస్య, కడుపునిండ తిండికలిగించుట, యని రూఢిగ చెప్పుచున్నాను. వారు ఏ మతము నవలంబించినను, ఏతత్వమును స్వీకరించినను వారికి కడుపునిండ తిండివీర్పాటు కానిచో సంఘములో వారికి యిప్పుడున్నస్థితికన్న హెచ్చుస్థితి కలుగజాలదు. వారికి తిండి, బట్ట వారియింట పరిశుభ్రత, వారిపిల్లల విద్యకయి ఏర్పాటులు జరిగినచో, వీరు క్రమముదాటు అంత్యజుల మనియు నీచులమనియు వంశపరంపరగా వచ్చుచున్న భావమును మార్చుకొనజాలుదురు. ఈదృష్టితో యీసమస్యను, కర్షకకార్మికసమస్య అనవచ్చును. భగేలాగానపనము మన ప్రభుత్వమువారు చేసినందులకు సంతోషించవలయును.

కొన్ని సత్యములు

కర్షకులసమస్యనగా, లక్షలకొలది ప్రజలు నిరుపేదలనను దౌర్భాగ్యము మరియు వుపవాసములయొక్క యథార్థసంచరిత్ర. ఈసమస్య ఒక మన తెలంగాణాకు లేక మనరాష్ట్రమునకే ప్రత్యేకించినదికాదు. యావద్భారతదేశమునకు సంబంధించినసమస్య. నాగరికతగల దేశములలో నీదలు, బిక్షాటనపరులు, అను రెండుతెగలే గలవు. కాని భారతదేశమున యీ రెండుతెగలతోబాటు వీరికి గల రెండు ప్రత్యేకనాగరికతలు గూడ గలవు. ఒకటి పల్లెటూర్ల నాగరికత మరియొకటి పట్టణముల నాగరికత.

మనము రైతులనే మనసంఘమునకు చెన్నుకుకయని చెప్పుకొనుచు గర్వించుచున్నాము. వీరి పాత్రిగ్రామము పైనవల్లనే మనము సుఖప్రదముగా జీవితమును గడుపుచున్నందున వీరిని సంఘమునకు చెన్నుకుకయని అనుచున్నాము కాబోలును. ఇదిమన భారతదేశము యొక్క ప్రత్యేకత. మన హైదరాబాదురాష్ట్రము యీ పరిస్థితినుండి విడదీయబడ జాలదు. బ్రిటిషు రాజ్యదేశములో యీసాంఘిక అసమానత్వమును గ్రహించి, దీనిని బాగుపరచుటకై తీవ్రమగు ప్రయత్నములు పల్లబడుచున్నవి కాని మనము కను యీ పరిస్థితిని బాగుగా గ్రహించనందుకు విచారపడవలసి యున్నది.

రాష్ట్రీయ ప్రభుత్వము లేర్పడినందున కాబోలు ప్రతివిషయమందును నవీనసృష్టి ప్రభుత్వములం గా ఏర్పడుచున్నది. ఇక్కడి మనము ప్రతివిషయమందు కూడ ఎంతమాత్రము మార్పును సహించక "వున్నది వున్నట్లుగానే యుండవలెను" అను పురాతన సిద్ధాంతములను కఠినముగా అవలంబించు సాంప్రదాయము కలిగియున్నాము. మనలో ప్రభుత్వాధికారులు గాని, లేక అధికారేతర ప్రజాహిత సేవాతత్పరులు గాని యిదే సాంప్రదాయమునకు లొంగియున్నారు. మనలో ఇదే పెద్ద లోపము.

గ్రామములు

మనదేశము వ్యవసాయకదేశము కాన మన సాంఘిక, ఆర్థిక నిర్మాణమునకు, గ్రామాదులే పునాదులు కావలెను. ఈ గ్రామాదులే నూటికి తొంబదివంతు జనసంఖ్యతో కూడియున్నవి. గ్రామములయొక్కయు, గ్రామీణులయొక్కయు, సుస్థితుల పటము ప్రదర్శించి, లేక లెక్కలపట్టికను జూపించి మీ కాలయాపనము చేయను. కాని మన సాంఘిక, ఆర్థిక నిర్మాణపునాదులు కదలివవని మాత్రము చెప్పుటకు సాహసించుచున్నాను. ప్రాచీన సాంఘిక ఆర్థిక విధానముయొక్క సుగుణములు అంతమొంది, అందులోని దుర్గుణములు మాత్రము నిలిచిపోయినవి. ప్రాచీనకాలమందు ప్రతిగ్రామము, ఒకప్రత్యేక కూటముగా నుండినది. ఇప్పుడు అది అంతమొందినది. గ్రామాదులు మూగులైనట్టియు, యూథవిశ్వాసప్రియులైనట్టియు, నిరక్షరకుక్షులైయుండునట్టి కర్షకుల కాటపట్టగుచున్నవి.

కక్షుడు, అభియోగములు, గ్రామాదుల ప్రత్యేక లక్షణము లైనవి. గ్రామీణుల విలువ గలసమయము, భూసేద్యము, పైరు పంటల పనులలో ఉపయోగపుచుటకు మారుగ అభియోగములు జరుపుకొనుటకే వినియోగింపబడుచున్నది.

ఇవి యన్నియు రైతుయొక్క అసహాయతను బహిర్గతపరచు యథార్థములు.

గ్రామస్థుల ఋణము

రైతుల ఋణబాధ నివారణకయి ప్రభుత్వము వారు కొన్ని శాసనములు చేసిన సంగతి తమకు తెలియును. కాని ఆశాసనము లన్నియు నిష్ప్రయోజనము లయినవి. ప్రథమమున ఋణము మొత్తమును దాని కారణములను తెల్పవలయును. ఋణదాతలపైన ప్రభుత్వమువారి యధికారము వల్ల కట్టుబాట్లు లేని ఋణస్థుల ఋణము పెరిగిపోవుచున్న సందర్భములో శాసనములవల్ల ఋణదాతలపైన ప్రభుత్వము అధికారమును కలిగించుకొనవలయును. భూమి, చిన్నచిన్న తునుకలై లాభకారి కాజాలక పైరుపంటలు లేక, పశువులు క్షీణించుచుండ, వుద్యోగములు దొరకక ఋణభారాధికమగుసందర్భములలో యీ లోపములను సవరించు పద్ధతులపైన ప్రభుత్వము వారు తమ వ్యవసాయకవిధానమును నిర్మించుకొనవలయును. ప్రస్తుతము వ్యవసాయక ఋణమునుండి విముక్తి నొసగుటకై తొందరగా నివారణోపాయములు అవలంబించవలయును. ఇతర దేశీయ సంస్థానములలో, భావనగరము, త్రావంకూరులోను, యీ లాటివిషయములు శాసనములు గావింపబడినవి. భావనగరు సంస్థానముయొక్క జనసంఖ్య 500000 లుండియు, అక్కడి వ్యవసాయకుల ఋణము మొత్తము 1932 సంవత్సరములో 8600000 వరకు నుండినది. భావనగర ప్రభుత్వము యీ ఋణమును 20½ లక్షల 50 వేలకై త్రింపివేసి పరిహారణజేసి యీ ఋణభారమును తమ స్వాధీనపరచుకొనినది. మన రాష్ట్రములోనూడ యీలాటి ప్రయత్నములు గావింపబడు టత్యవసరము.

నీటిపారుదల (ఆబ్‌పాషి)

దేశములోని ప్రతి నీటిబిందువును వ్యవసాయ పనులకు ఉపయోగపరచుకొనవలెనని తెలవిచ్చిన తాహారాత్ శాఖమంత్రిగారి అభిప్రాయమును అభినందించుచున్నాను. దేశములో ఏ ప్రదేశము కూడ వ్యవసాయమునకు అక్కర రాకుండవుండకూడదు. తెలంగాణా ప్రదేశములు ఎక్కువ సస్యవంతము కావలెనన్నచో యీ ప్రాంతములోని దక్షిణ తూర్పు భాగములో విరివిగా ప్రవహించుచున్న జలధారములను ఉపయోగపరచుకొనవలెనని వాక్రుచ్చిన తాహారాతుశాఖ మంత్రిగారి అభిప్రాయము మిసల చక్రమువలెనాను, సత్యమువలెనాన్నది. ప్రతి నీటిబిందువును భూమిపై ప్రవహించనీ, ఆకాశమునుండి కురియనీ, వృథాపోనివ్వకూడదని ముక్తకంఠముతో సెలవిచ్చినారు శాంతియోచెప్పు సెలవుజేసినిజాంప్రభుగారు

(11వ పేజీ చూడుము)

నిజామాబాదు, డిశంబరు 6:—

నేడిచట సమావేశమైన నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీ భూమారెడ్డిదేశాయిగారు ప్రతినిధులకు, రాష్ట్రాంధ్రులకు స్వాగత మొసగుచు ఇట్లు నుడివిరి:—

మన మహాసభను ఆహ్వానించిన ఈ నిజామాబాదుజిల్లా ఒక కాలమున కాకతీయ సామ్రాజ్యములో ముఖ్యభాగమై కీర్తి గాంచి యుండినది ఆంధ్రజాతి శౌర్యధైర్యములకు రెడ్లకీర్తి రంగస్థలమై యుండెను.

ఈ జిల్లా ఇప్పటికాలమునందును ఒక తెలంగాణాయందే కాక రాష్ట్రమునందంతటను ప్రాముఖ్యము గల దైనది.

రాష్ట్రములోని రెండు భాషాప్రాంతములగు ఆంధ్ర మహారాష్ట్రములు రెండును ఈ జిల్లాలోనే కలియుచున్నవి. కనుక రెండు భాషలను, రెండు సాంస్కృతికతలను, ఇక్కడిస్థితులు అనుసరించుచున్నవి.

ఈ రాజ్యములో అన్నిటికన్న పెద్దదియగు నీటివసతి, "నిజాము సాగర్ ప్రాజెక్టు" అనునది మహాఘనత వహించిన మన ప్రభువు రేణ్యుని పాలనాకాలమునందు ఈ జిల్లా కట్టబడినది. ఇది మన జిల్లాకు [illegible] పబడినది. "దీని [illegible] తీసుకబడిన పెద్ద [illegible] పొడవు 72 [illegible]; వెడల్పుకా [illegible] పొడవు 600 [illegible] ఇ [illegible], [illegible] భాగము, ఆయకట్టు [illegible] [illegible] కాలువలు [illegible] కూడ ప్రవహించుచున్నది. [illegible] నీరు 7 లక్షల 35 వేల యకరముల భూమి [illegible] తముగా చేయుచున్నది, దీనిని కట్టుటకు మన ప్రభువు 4 కోట్ల 26 లక్షల రూపాయలు వ్యయము [illegible] ఇట్టి మహోన్నత [illegible] జలాశయ నిర్మించిన కీర్తి మన ప్రభువారికి [illegible] గా ప్రజాక్షేమ కరములు మన ప్రభువు దీర్ఘకాలము నిలచి యుండునని చెప్పవలసిన నిజము!

మహాసభ యుపయోగము

ఇట మహాసభను ఆహ్వానించిన [illegible] విద్వేషము, తెలంగాణా [illegible] సోదరుల నొక [illegible] పోటుకు [illegible], [illegible] కలయిక కలిగించు [illegible], పేదసాదలు రైతులు కష్టములు అందరికిని తెలియుటట్లు చేసి, వారి యెడ విద్యాధికులకును, ప్రభుత్వమువారికిని ఎక్కువ పాను భూతి కలిగించవలసినదే. ఈ నాదేశమును జనప్రదముగా జేయుటకు ప్రభుత్వాధికారులు ఎన్నియో విధములతో ప్రయత్నించుచున్నారని పంతోషమగుచున్నది. [illegible] మీ యాదరణ కలవని మా యుద్దేశము ఫలించునా యాశాభావము.

రైతుల సంస్థితి

గ్రామములో వ్యవసాయము చేసికొనుచు రైతుల స్థితి దినదినమునకు హీనమగుచున్నది వారి ఆర్థిక బాధలు హెచ్చి పెరుగుచున్నవి. ఋణబాధ విస్వాసాధ్యమైనదియైనది. కొంతవరకు ధరలు పడిపోవుటవలనను, కొంతవరకు పంటల లోపమువలనను, అన్నిటికన్న మిక్కిలి నిర్వాహీనతివలనను వారి స్థితి జాలిపడగినదైయున్నది. "నిజాము సాగర్" ప్రాజెక్టువలన అనేకులు లాభము రైతులకు కలుగలేదు. ఈ విషయములు దేశీయులకు ప్రభువు వారి దృష్టిని ఆకర్షించవలసి యున్నది. గ్రామ పునర్నిర్మాణ కార్యము ఇప్పుడిప్పుడే ఆరంభమగుచున్నది. ఇది యెక్కడగా [illegible] యగును! నగరములలో విద్యావంతులు [illegible] గ్రామస్థులకు ప్రజలలో గడిపి, వారి [illegible] వారికై పంచరించునది గ్రామములకు [illegible] పాయము కనుపడ [illegible] వారు ఎంతకీర్తి సంపదలనిచ్చునో, [illegible] యించవలసిన కార్యక్రమము, [illegible] ముఖ్యమైనదని గుర్తించి, రైతుల కష్ట నివారణము" అనునదియే [illegible] చెప్పగలము.

ఈ మహాసభకు [illegible] సోదరులలో విద్యాధికులను, రైతులను, పాత్రులను వచ్చి శ్రీయుత మందుముల నరసింగరావుగారు అధ్యక్షులుగా అధ్యక్షత వహింపవలసినదని కోరుచున్నారు "రైతు" పత్రికా స్థాపకులను, సంపాదకులను వచ్చి వీరు రైతుకు మిత్రులు అని పేరుగా చెప్పవలసిన పనిలే. వీరి విద్యావైదుష్యము, వీరి దేశ సేవాసక్తి, వీరి దేశాభిమానము మన మహాప్రభువు జయప్రదముగా నడపుటకు పర్వసాధనములై యున్నవి. ఇట్టి మహోన్నతుల అధ్యక్షతకీకము వహించుటకు తమ రంగరంగిక ఆంతరంగిక ఆంతరంగిక [illegible] ముగించుచున్నాను

అధ్యక్షోపన్యాసము

శ్రీ నరసింగరావుగారు తమ అధ్యక్షోపన్యాసమును దిట్టుగా నుడివిరి:—

దాదాపు రెండుదశాబ్దములనుండి నిజాంరాష్ట్ర ఆంధ్రదేశీయులలో యీ పుణ్యమును సాగుచు, యీప్రాంతీయులను, నిద్రావస్థలో నుండి మేల్కొల్పుచు వీరి అభివృద్ధికై సంకల్పపడినది దేవ మనను ఎదుర్కొనుచున్న, ఆందోళన పెట్టుచున్న ప్రశ్నాంశముల నిక్కుడు విడదీయుటకై, మనమందరము ఏమార్గేశమను తోడికాళము కల్గినది మనను ఎదుర్కొనుచున్న సమస్యలు మనయొక్క

తెలంగాణా ప్రాంతీయులకు మాత్రమే సంబంధించినవికావనుట సర్వవిధాంశమైనదంగతి. ఈ విషయములు యావద్రాష్ట్రమునకు సంబంధించినవి ఈ ధనము ఘనకార్యమును నిర్వహించవలసిన భారము మనపై యున్నందున్నందు మనము రెండు భిన్నభిన్న శక్తులయొక్క సంఘర్షణలను ఎదుర్కొనవలసి వచ్చుచున్నది. నవీనభావములకును, పురాతన దృఢసంకల్పములకును, ప్రాచీనవీన సాంప్రదాయములకు పరస్పర సంఘర్షణ జరుగును మనసమస్యలు అనుకూలములకు అవకాశమున్నవి. కాలము విపరీతముగా అగపడుచున్నందున మన భవిష్యత్తు కష్టతరమైన విషయమును ఎదుర్కొనవలసి యున్నది.

శ్రీయుత యం. నరసింగరావుగారు

"రైతు" పత్రికా సంపాదకులను వీరు ఆరవ నిజాంరాష్ట్రాంధ్ర మహాస

ఫెడరేషనుసమస్య:

నైజాంప్రభుత్వ నైఖరి

ప్రజాభిప్రాయములకు

అవకాశ మొసంగు సూచన

హైదరాబాదు (దక్కను), డిసెంబరు 4: — నైజాం సంస్థానాధిపతి అనుమతి ననుసరించి సంస్థాన కార్యనిర్వాహక సంఘాధ్యక్షుడు సర్ అకబరుల్ ఖన్ అగ్రగు హైదరీగా కీలింది ప్రకటన గావించిరి: —

"నైజాయి నైజాం సంస్థానమునకు రానుండి. ఈ సందర్భమున ఫెడరేషన్‌లో నైజాం సంస్థానమునకు చేరు సమస్యపట్ల కడపటి నిర్ణయము ప్రకటించెదరని ప్రజలు అనుకొనుచుండుట పొరపాటు. ప్రజాభిప్రాయములను సమగ్రముగా తెలుసుకొనిన తర్వాతనే ఫెడరేషన్ సమస్య విషయమై కడపటి నిర్ణయము చేయుదురని నయిజాంనవాబుగారు ఇదివరలో పలుమారు ప్రజలకు అభయహస్త మొసంగియుండిరి.

భారత సంస్కరణవిధానమునకు చెందిన సంప్రతింపులు ప్రారంభమైనప్పటినుండి నయిజాం సంస్థానప్రభుత్వమువారు ఎప్పటికంగతులను అప్పటి ప్రజకు ప్రకటనద్వారా విశద పఱచుచున్నారు. మొదటి కాంధుబిలులు కాన్ఫరెన్సు నుండి సంస్థాన ప్రతినిధులు మరలి రాగానే ప్రభుత్వమువారు 28-3-1931 తేదీ వివరములను ప్రకటనద్వారా స్పష్టపఱచిరి. రెండవ కాంధుబిలు కాన్ఫరెన్సు జరిగినతర్వాత 1933 ఇంలో పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ డైరక్టరు వార్తాపత్రికల ఆక్షేపణలకు సమాధానము లిచ్చియుండిరి. కడపటి నిర్ణయము రుచు ప్రజాభిప్రాయములను విమర్శించెదమని వీరు ప్రకటించియుండిరి. సంగతి పందిర్భములు నన్నిటిని ప్రజలకు విశదపఱచుటకు గాను పూర్తివివరములుగల పుస్తకము ప్రజలకు అందజేయుదుము. ప్రజలు కోరకముందే ప్రభుత్వము వారిట్టి అవకాశహస్త మొసంగియుండిరి. ఈ ప్రకటనను 16-12-1936 తేది ప్రభుత్వప్రకటనలో సమర్థించియుండిరి.

సంస్కరణవ్యవహారముల ఉపసంఘము వద్దకు సంస్థాన రాయబారులు వెళ్లివచ్చినతర్వాత 18-12 1936 తేది లోక ప్రభుత్వప్రకటన వెలువడినది.

తర్వాతనూడ కార్యనిర్వాహకసంఘాధ్యక్షుడు పెక్కు పర్యాయములు ప్రజలకిట్టిఅభయహస్త మొసంగియుండిరి. పూర్తివివరములను తెలుపుపుస్తకమును ప్రజలకు అందజేయుట సంప్రదింపులపై ఆధారపడి యుండును. సంప్రదింపులు పూర్తియైన వెంటనే ఈ పుస్తకమును ప్రకటించెదరు.

పై విషయములను ప్రజలు మరువకూడను. వివరములను ప్రజలకు విశదపఱచి, ప్రజాభిప్రాయములను తెలుసుకొనినతర్వాతనే ప్రభుత్వమువారు కడపటి నిర్ణయమును చేయుదురు."

(అ. ప్రె.)

మేఘ్నసదివలెన ప్రారంభోత్సవము

చిలకలూరిపేట, డిసెంబరు 6: — అస్సాం బెంగాలు రైల్వేలైనుకు చెందిన మేఘ్నసదివలెన ప్రారంభోత్సవమును రైల్వే చీఫ్ కమిషనరు నేడు జరిపిరి.

(అ. ప్రె.)

హిందువు యెడల బెంగాల్ ప్రధాని ప్రతికూల్యత

బెంగాల్ హిందూ సభవారి హెచ్చరిక

సెకండరీ ఎడ్యుకేషను బిల్లుకు ప్రాతికూల్యము

కలకత్తా, డిసెంబరు 4: — రాజకీయ ప్రతిపక్షులను సర్ ఫజులుల్ హక్కుగారు దీవ్రభాషలో, అవర్ణనీయమగు విధమున ఎత్తిపొడుచుచున్నారనియు, ఇక మీద నట్టు చేయగూడదనియు, బోరును బెంగాల్ హిందూ సభవారు బహిరంగపత్రికలకు గావించిరి. ఇట్టి పక్షపాతములవలన బెంగాలును జూచి భారతీయులు నవ్వుచున్నారని తీవ్రమనము తెలిపెను. హిందువులకు ప్రతికూలముగా సర్ ఫజ్లుల్ హక్కుగారు గావించుచున్న ప్రకటనలవలన చాల అనర్థము కలుగునని సభవారు ఆయనను హెచ్చరించిరి. భారతదేశమునందు స్థాపింపబడిన స్వరాజ్యము హిందువులయొక్కయు ముఖ్యముగా బెంగాలు హిందువులయొక్కయు ప్రయత్నములవలన లభించెనని సర్ ఫజ్లుల్ హక్కుగారు బహిరంగముగానే అభివర్ణించియుండిరనియు, హిందువులు సమ్మతించి చేసిన సహాయము వలననే సర్ ఫజ్లుల్ హక్కుగారు ప్రధానమంత్రి యయ్యెననియు సభవారు జ్ఞాపకము చేసిరి.

సూర్యమిత్ర విద్యను నియమించుటకు మంత్రివర్గమువారు చేయదలచుచున్న శాస్త్రమునకు హిందూసభవారు ధ్వజమును ప్రకటించిరి. జాపనమునందలి షరతులు సాంఘిక సామ్యపూరితములయియున్నవనియు, అభివృద్ధి నిరోధకములనియు సభవారు దెలిపిరి. (అ. ప్రె.)

ప్రధానమంత్రి-ఆంధ్రరాష్ట్రము

అనకాపల్లి ప్రజలకు ప్రత్యుత్తరము

అనకాపల్లి, డిసెంబరు 2: — నేటిదినము మదరాసు మెయిలులో ప్రధానమంత్రి శ్రీ రాజగోపాలాచారి గారు వాల్తేరు ఆంధ్రవిశ్వవిద్యాలయము పట్టప్రదాన ఉత్సవమునకు విచ్చలందర్భమున అనకాపల్లి రయిల్వేస్టేషను వద్దకు గ్రామఫరీదారులు, స్థానికసోదర సమితివారు పెద్ద ఉత్సవముతోనల్లి ఆంధ్ర రాష్ట్రము కావలెనని కోరిరి. దానికి ప్రధానమంత్రిగారి విధముగ జవాబొసగిరి.

"మీరు ప్రత్యేకాంధ్రరాష్ట్రము కోరుచున్నారు. మూడు రయిలుల అప్పుపరిష్కారము కావలసి ఉంది. మారుటోరియం బిల్లు అవసరము లేదని కొందరిమంది రయిలు సమాజరులు పంపుకొనుచున్నారు. అట్టివారుకూడ మారుటోరియం బిల్లుకు యిష్టపడవలెను వచ్చేనెల సమావేశమందు యీ విషయము నిర్ధారణ జరుగును. తరువాతి ఆంధ్ర రాష్ట్రముగురించి యోచించెదము. సోదరులు మనమందరము ఏకీభావముగలిగి ఉండవలెను సోదరులమధ్య తగాదాతో విడిపోవుట ఉచితముగాదు. మారుటోరియం బిల్లు వ్యతిరేకులు మీరందరు సహకరించవలెను." గాంధీకిజై!! అనుజయజయధ్వనులతో రయిలు బయలుదేరెను. (స్వ.)

ప్రాచీన వస్తుపరిశోధనము

బుద్ధచరిత్రకు సంబంధించిన వస్తువులు మ. రా. లలో దొరుకుట

న్యూఢిల్లీ, డిసెంబరు 4: — మధ్యప్రదేశములయందలి భండారీజిల్లా, పౌనీ గ్రామములో చాల ప్రాముఖ్యము వహింపగల ప్రాచీన వస్తువులు దొరకినట్లు ప్రకటింపబడుచున్నది. ఈ వస్తువులు దొరికిన ప్రదేశమును త్రివ్విచారో క్రీస్తుశకమునకు పూర్వము 3, 4 శతాబ్దములనాటి బౌద్ధచరిత్రకు సంబంధించిన అనేకవస్తువులు దొరుకగలవని తలంపబడుచున్నది పశ్చిమోత్తర సరిహద్దులో దొరికిన గాంధారశిల్పకళవంటి రాతి పెట్టెయొకటి యిచ్చట దొరికినది. (అ. ప్రె)

అడ్వొకేట్ జనరలు రాజీనామా

బొంబాయి గవర్నరుకు సర్ కెన్నెటుకెంపుగారి లేఖ

బొంబాయి, డిసెంబరు 4: — అడ్వొకేటుజనరలు పదికి రాజీనామా నిచ్చు సర్ కెన్నెట్ కెంపుగారు గవర్నరుకు ఇట్లు ఉత్తరము వ్రాసిరి:—

నేను చాలా జాగ్రత్తగ విచారించి నా పదవి మానుకొనుటకు నిశ్చయించితిని. నేను ఉద్యోగములో నుండుటవలన ఆంగ్లదేశములో నున్న నా కుటుంబముతో యెక్కువకాలము గడుపుటకు వీలు లేకపోయెను. గత మూడు సంవత్సరములలో నేను 12 రోజులు మాత్రమే ఆంగ్లదేశములో నుండగలిగితిని. ప్రస్తుతమంత్రివర్గము యొక్క సానుభూతి లేక ఉద్యోగము మానుకొనుచున్నానని యెన్నరును భేదపడవలదు. గౌరవనీయ మంత్రులు నన్ను చాలగౌరవముతో జూచుచుండిరి. కావున మంత్రివర్గముయొక్క సానుభూతిలేక ఉద్యోగమును మానుకొనుచున్నట్లు యెవరయిన తలచినచో వారు పొరపాటుపడుదురు. క్రిష్టమసుకు నేను ఆంగ్లదేశములో నుండదలచియున్నాను. కనుక వెంటనే నన్ను పనినుండి విడుదల చేయగోరుచున్నాను. (అ. ప్రె.)

హరిపుర కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నిక

విశాఖపట్టణజిల్లా అభ్యర్థులకు హెచ్చరిక

విశాఖపట్టణము, డిసెం 4: — విశాఖపట్టణముజిల్లా కాంగ్రెసుపంథప్రధాన కార్యదర్శి రామకృష్ణపంతులుగారి క్రిందివిధముగా తెలియజేసిరి:—

హరిపుర కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలు విశాఖపట్టణముజిల్లాలో ఈ నెల 22 తేది నుండి 26 తేది వరకు జరుగును. అభ్యర్థులు తమ దరఖాస్తులను 14 తేది సాయంకాలము 5 గంటలలోగా జిల్లా కాంగ్రెసు సంఘమునకు పంపవలెను. 15 తేది సూక్ష్మపరిశీలన జరుగును.

కర్ణాటక మహిళాసంఘసభ

హుబ్లీలో డిసెంబరు 25 తేది

హుబ్లీ, డిసెంబరు 2: — కర్ణాటక మహిళా సంఘసభ శ్రీమతి రుక్మిణి లక్ష్మీపతిగారి అధ్యక్షతను (మదరాసు శాసనసభ డిప్యూటీస్పీకరు) ఈ నెల 25 తేది హుబ్లీలో జరుగును. మంగుళూరు, బళ్లారి, కర్వారు, బెల్గాంజిలాలనుండి ప్రతినిధులు వచ్చెదరని తలచుచున్నారు. (అ. ప్రె)

కర్ణాటక రాష్ట్రీయదళ 15-1-1938 తేదీ జరుపనిశ్చయించిరి.

అసెంబ్లీ సమావేశము

బూతాలు చట్టము కార్యక్రమము

బడ్జెటు కార్యక్రమము

మదరాసు డిశంబరు 6: — ఆసెంబ్లీ సమావేశము యీనెల 20 వ తేదీన 11 గంటలకు జరుగును. ఆరోజు బూతపరిష్కారచట్టము ప్రవేశపెట్టి, చర్చింపబడును. మరునాడు కౌన్సిలు సభలో నట్టము ప్రవేశపెట్టబడి 11 గ. నుండి 4 గ. వరకు చర్చించును

21 వ తేదీ కౌన్సిలు చర్చించి ఉపసంఘమునకు సభ్యులను నియమించును. తదనంతరం 21 తేదీ 4 గ. అసెంబ్లీ తిరిగి సమావేశమయి, తమ ప్రతినిధులను ఎన్నుకొనును. పరిపాలనము సంస్థ ప్రతినిధులను ఎన్నుకొనును. ఆ ఉపసంఘమునకు చట్టము విచారణార్థము పంపబడును. ఆకమిటీ డిశంబరు 27 వ తేదీన సమావేశమగును.

సెలక్టుకమిటీ నివేదిక జనవరి 3 వ వారమునందు రెండు సభలలో చర్చింపబడును.

డిశంబరు సమావేశమునందు రెండు సభలలోను అధ్యక్షులవర్గము, పబ్లిక్ కమిటీ ప్రతినిధులు ఎన్నుకొనబడుదురు

బడ్జెటు సమావేశము

ఆసెంబ్లీ బడ్జెటు సమావేశము మార్చి 1 వ తేదీన ప్రారంభమగును. ఆనాడు 1938-39 సం॥ పు బడ్జెటు ప్రవేశపెట్టబడును. 3, 4, 5 తేదీలందు జనరలు చర్చ జరుగును. 14-24 తేదీలలో డిమాండులపై చర్చ జరుగును. వ్యయమును గూర్చిన అనుబంధ ప్రకటన 22 వ తేదీన జారీ చేయబడును. ఇంకను మిగిలిన డిమాండులు 26 వ తేదీ జారీ చేయబడును. మార్చి 28 వ తేదీ డిమాండుల వోటింగు ఆఖరు తేదీ.

కౌన్సిలు కార్యక్రమము

మదరాసు కౌన్సిలు మార్చి 1 వ తేదీన సమావేశమగును. బడ్జెటు ప్రవేశపెట్టబడును. 7,8,9 తేదీలందు జనరలు చర్చ జరుగును. 22 వ తేదీ పద్దు మెంటలు ఖర్చు ప్రజాళిక దాఖలు చేయబడును. డిమాండులపై చర్చ 25 వ తేదీ జరుగును.

మైనరు రేవులకు నష్టము

రైల్వేగూడ్సు రేట్లు తగ్గించుట

మదరాసు, డిసెంబరు 6: — కేంద్రశాసనసభ్యులు కొల్లూరు సూర్యనారాయణప్పగారును, కె. సుబ్బారావు ఎం.ఎల్.ఏ. గారును, లంకపాడ ఆదినారాయణగారును నేడు కార్మికశాఖామంత్రిగారి దర్శించి, భీమునిపట్నం కళింగపట్నం మైనరు రేవులందు పనిచేయుచున్న కార్మికులకు బండ్లదాండ్లకు గల యిబ్బందుల గూర్చి విన్నవించి ప్రజాళిక దాఖలు చేసిరి. కె. ఎస్. రైల్వేకంపెనీవారు విశాఖపట్నం మేజరుపోర్టునకు లాభము కలుగజేయుటకు చుట్టుపట్ల ప్రాంతములనుండి విశాఖపట్నమునకు రవాణాయగు తిరుళనగ మున్నగు ఫలసాయములు డివస్తువుల పై రైల్వే ఛార్జీలను చాల తగ్గించివేసినందున సరకంతయు రైలుపైని విశాఖపట్నం పోవుచున్నదనియు అందుచే భీమునిపట్నం, మైనరు రేవులకు సరకు గొంపోవు 2000 బండ్లకు, 500 కూలీలకు 200 పడవలకు పనిపోయి తిండిలేకుండ పోవుచున్నదనియు, యిట్లే కళింగపట్నం మున్నగు మైనరు రేవులందు గూడ నష్టము కలుగు చున్నదనియు, మైనరురేవుల గాబడి రాష్ట్రప్రభుత్వమువారి కనుక ప్రభుత్వమువారి గాబడి కూడదని నివేదన తగ్గిపోవునని యు, ఆ విషయమున ప్రభుత్వమువారు విచారించి రైల్వేవారితో యేర్పాటు చేసి పేదవారికి నష్టముకలుగకుండ చూడవలెననియు కోరిరి.

కె. ఎస్. సుబ్బరాయుడుగారు యీ విషయమున కేంద్రప్రభుత్వం వాణిజ్యవ్యవహారాలకుగూడ ఫిర్యాదు చేయుచున్నారు.

చిట్టివలస ఫ్యాక్టరీ

చిట్టివలసలో యూరోపియనుల యాజమాన్యమున నడుపబడుచుండిన జనుము ఫ్యాక్టరీయందు కార్మికులకు చాలయిక్కట్టులుగలవనియు, ఖద్దరు ధరించినవారిని ఉద్యోగమునుండి తొలగించుచున్నారనియు, దినమునకు 10 గంటలు పనిచేయించుచున్నారనియు, తెలిపి, అటి కార్మికుల కష్టములు తొలగించుటకు తగుచర్య గైకొనవలెనని, కార్మికశాఖా మంత్రి గిరిగారికి కె. ఎస్. సుబ్బారావుగారు నేడువిన్నవించిరి.

నేటి ప్రత్తిధరలు

బొంబాయి, డిశంబరు 6: — నేడు 161-0-0 తో ప్రారంభ మయ్యెను. తుదకు ధర లిట్లున్నవి.

బ్రోచ్ ఏప్రిల్-మే	160-8-0
ఉప్రా (డిసెం-జన)	163-0-0
,, (మార్చి)	144-0-0
బెంగాల్ (డిసెం-జన)	144-8-0
,, మార్చి	145-0-0
,, మే	124-12-0
బెంగాల్ డిసెంబరు	125-12-0
,, జనవరి	
,, మార్చి	

(అ. ప్రె. స్వ.)

శిశుసంరక్షణశాలలు

స్థానిక సంస్థలకు ప్రభుత్వమువారు గ్రాంటు లొసంగరు

మదరాసు, డిశంబరు 6: — మదరాసు ప్రభుత్వమువారు 1938-39 బడ్జెటు సూచనలందు స్థానిక సంస్థల పరిపాలనయందున్న మెటర్నిటీ, చైల్డువెల్ఫేరు సెంటరులకు (శిశుసంరక్షణ శాలలకు) గ్రాంటులను యివ్వరాదని నిశ్చయించినట్లు తెలియు చున్నది. వాటిని పోషించు భారము స్థానిక సంస్థల పైనే పూర్తిగ పడును.

వేగేశ్వరపురము పంచాయతీ విభజన

మదరాసు, డిశంబరు 6: — పడమటి గోదావరి జిల్లాయందు వేగేశ్వరపురము గ్రామపంచాయతీ బోర్డును ప్రభుత్వము గారు విభజించుటకు నిశ్చయించిరి

విభజించనిపిదప తాళ్ళపూడి, కుక్కునూరు వీరభద్రపురం, బ్రతి రంక, పైడిమెట్ట ఒకగ్రూపుగను వేగేశ్వరం ఒకగ్రూపుగను ఉండును.

జమీందారీ విచారణ ఉపసంఘము

నేడు సమావేశము

వేలకువేలు ప్రత్యుత్తరములు వచ్చుట

మదరాసు, డిశం 6: — మదరాసు ప్రభుత్వమువారు నియమించిన జమీందారీ విచారణసంఘము (ఉభయశాసనసభల ప్రతినిధులుగలది) నేడు 2 గంటలకు ప్రభుత్వ కార్యాలయమున రెవిన్యూమంత్రి టి. ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను సమావేశమయ్యెను

ఈ సంఘమువారు ప్రకటించిన ప్రశ్నావళికి సుమారు 650 వ్రాతప్రత్యుత్తరములు, అనేక వేల మందిసంతకములు వి గా నీ తో ను న్న ఆచ్చు ప్రతులును కార్యదర్శి తె. విశ్వనాథంగారికి చేరినవి రయితు సభ్యులు, వకీలు సంఘములు, కాంగ్రెసు సంఘములు మున్నగునవియు ప్రత్తరములు పంపినవి. జమీందారీ సంఘముగూడ ప్రత్యుత్తరము పంపెను.

వీటన్నింటిని నేడు కమిటీవారు విచారించి, కమిటీ సంధానకార్యక్రమము నిర్ణయించును.

సెంటుగేబ్రియల్ హైస్కూలు

విద్యాశాఖామంత్రి ప్రారంభోత్సవము జరుపుట

మదరాసు, డిసెంబరు 6: — మదరాసు బ్రాడ్వేలో క్రొత్తగా నిర్మింపబడిన సెంటుగేబ్రియల్ హైస్కూలుకి, ప్రారంభోత్సవాన్ని విద్యాశాఖామంత్రి డాక్టరు సి. సుబ్బరాయన్ గారు జరిపారు ఈ స్కూలును సాలేషియన్ సొసైటీవారు నిర్మింపించారు. ఈ సొసైటీని స్థాపించిన డాన్ బాస్కో శిలామూర్తి హాన్నిమాడాలూ ఈ స్కూల్లో స్థాపించారు డాక్టరు సుబ్బరాయన్‌గారే, ఆ శిలా విగ్రహాన్ని బహిరంగ పరచారు.

మదరాసు ఆర్చిబిషప్పు గౌ॥ డాక్టర్ ఎల్. మత్తూస్, మంత్రిగారినీ, అతిథులనీ, ఆహ్వానిస్తూ, ఈ సాలేషియన్ సొసైటీ చరిత్రనూ, డాన్ బాస్కో చరిత్రనూ వివరంగా తెలుపుతూ, మానవసేవారతుడూ, విజ్ఞానమూర్తి, విద్యామయుడూ అయిన ఈ డాన్ బాస్కో శిష్యులు మొత్తం 49 దేశాలలో వున్నారనీ, వారంతా 1460 స్కూళ్ళను స్థాపించారనీ, ఇటలీ దేశస్థుడైన డాన్ బాస్కో ఆదేశపుపోపుకీ, రాజుకీ మనస్పర్థలు కలిగిన కాలంలో పుట్టినప్పటికీ, ఇద్దరికీ అనుకూలంగా నడచుకొన్నాడనీ ఉపన్యసించి, స్కూలును ప్రారంభించ వలసిందని డాక్టరు సుబ్బరాయన్ గారిని కోరెదరు.

మంత్రిగారిమాటలు

మంత్రి డాక్టరు సుబ్బరాయన్ గారు ఉపన్యసిస్తూ, డాన్ బాస్కోలాంటి పుత్తడిపురుషుని విగ్రహాన్ని బహిరంగపరచడానికి తమకన్న అర్హులైనవారు ఉన్నప్పటికీ, అర్హులు డాన్ బాస్కో అని చెప్పదగిన మహాత్ముని అనుచరులు కనుక తాము కూడా అందుకు అర్హులమనే భావనతో పూనుకున్నామనీ, మానవునికి సేవ చెయ్యడమనేదాన్ని మహాత్ముడు బాగా గుర్తించి మానవసేవ చెయ్యడమే భగవంతునికి సేవ చెయ్యడమనే ధర్మాన్ని మహాత్ముడు బాగా గుర్తించి మానవసేవ చేస్తున్నాడనీ, యీనాడు మేము భారతీయులము అని మనం గర్వంగా చెప్పుకుంటున్నామంటే అందుకు కారణం మహాత్ముడే అనీ, రోసన్ కాథలిక్కు మిషనరీలు దక్షిణ ఇండియాలో అత్యుత్తమమైన సేవచేశారనీ, ఎన్నో స్కూళ్లు పెట్టించి విద్యావ్యాప్తి చేశారనీ, ఏప్రభుత్వం వారు పరిపాలన చేసినా యీమిషనువారు సంఘసేవ నిరాఘాటముగా చెయ్యవచ్చునని, యీస్కూలు వల్ల ఎంతోమంది క్రైస్తవులయినా లైనపౌరులు తయారవుతారని బాగా గుర్తిస్తున్నామనీ చెప్పి పాఠశాలను ప్రారంభించవచ్చునన్నారు.

ఈ సొసైటీవారు అతిథులకు, నాందక్రైల్ ప్రదర్శనాన్ని చూపించి, టీపార్టీ యిచ్చారు.

హైకోర్టు వేట చెవుడుధర

మదరాసు, డిసెంబరు 6: — నేడు బళ్లారిజిల్లాలో హుంగుంద తాలూకా చరకు పంటరయితుల ప్రతినిధులు, చెర్కు ఫ్యాక్టరీ ప్రతినిధులు వేరువేరుగ కార్మికశాఖామంత్రిగారిని దర్శించి, చెరకుగడల కనీసపుధరనిర్ణయముగూర్చి తమ వాదములను దెల్పుకొనిరి కనీసపు ధర నిర్ణయముగూర్చి రెండువార్తలవారికి యింకను ఒడంబడిక కుదురలేదు. నేడు సాయంకాలములోగా మంత్రిగారు ఏదో పరిష్కారముచేయు నిశ్చయించిరి.

ప్రభుత్వోద్యోగులు

"55 సం॥ వయస్సున ఉద్యోగమునుండి విరమింపవలెను"

లక్నో, డిశంబరు 4: — చదువుకొన్నవారిలో నిరుద్యోగుల సంఖ్య తగ్గించు సంకల్పముతో ప్రభుత్వోద్యోగులు 55 సం॥ వయస్సు రాగానే ఉద్యోగమునుండి విరమింపవలెనని సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు ఉత్తరము ప్రకటించిరి. మరీ తప్పని పరి అనితోచినప్పుడుతప్ప తిదితర సమయములందు 55 సం॥ వయస్సువచ్చినతర్వాత ఇంకా ఉద్యోగము నందుండు అవకాశమొసంగబడ్డని ప్రభుత్వమువారు అధికారులకు హెచ్చరిక గావించిరి. ఎక్కువమర్తిగలవారు లభించుటకు గాను పార్లమెంటరీ ఉద్యోగులలో 55 సం॥ తర్వాతకూడ ఉద్యోగమునందుండుటకు అవకాశమొసంగవలెనని కోరిరి.

(అ. ప్రె.)

వాతావరణస్థితి

1937 సం॥ డిసెంబరునెల 6-వ తేదీ సోమవారము ఉదయము 8 గంటలకు

పట్టణములు	ఉష్ణోగ్రతమాన	అత్యల్పోష్ణత	గత 24 గంటలలో వర్షము	1-6 తేదీలందు వర్షపు మొత్తము	సామాన్యమగు నుష్ణత నుండి వ్యత్యాసము
గోపాలపురం	74	61	0	0	—4.0
విశాఖపట్టణము	76	69	0	0	—3.8
కాకినాడ	77	67	0.2	0	—5.3
బందరు	83	63	1.1	0	—4.6
నెల్లూరు	86	54	0.1	0	—1.1
మద్రాసు	88	63	0	0	—2.2
కడప	85	62	0	4.2	—0.5
కర్నూలు	70	54	0	17.7	+6.3
అనంతపురం	79	60	0	29.5	,, 14.1
బళ్లారి	86	66	0	15.6	,, 8.6
గుంటూరు	85	63	0	3.4	+.3
కోయంబతూరు	87	68	7.1	0	+3.3
మచిలీపట్టణము	78	71	0	25.8	+7.6
తణుకు	83	71	0	7.0	+1.3
పాలకొల్లు	89	72	0	7.5	2.4
పాండిచేరి	83	77	0	15.2	+2.8
కొత్తపట్టణము	0	0	0	7.9	+0.3
కడలూరు	86	75	0	5.8	+1.5
కొచ్చిన్	86	72	0	6.1	1.0
మంగళూరు	74	61	0	1.7	—2.7
మంగళూరు	74	61	0	1.7	—1.7
కుంద్రా	81	61	0	24.7	+8.9
కొడైకనాల్	77	63	0	1.5	—1.5
పాలమకోట	68	40	0	9.5	—0
కొడైకనాల్	62	40	0	10.6	1.0
కాలికట్టు	85	69	0	4.2	—1.4
కొచ్చిన్	86	69	0	17.8	+4.4
కొచ్చిన్	86	65	0	0	—0.4
కలకత్తా	78	57	0.1	2.0	—.2
కాన్పూరు	79	47	0	0.1	—0.4
ఢిల్లీ	78	47	0	0	—0.1
[illegible]	83	65	0	0	+0
[illegible]	77	50	0	0	—0.1
[illegible]	82	45	0	0	—0.2
[illegible]	78	52	0	2.5	—.8
కాన్పూరు	81	45	0	0	—0.7
[illegible]	68	39	0	0	—0.4
[illegible]	84	78	0	4.8	+1.4
[illegible]	55	44	0	0.1	—0.5
[illegible]			0	0.5	—0
[illegible]	47	34	0	0.3	—0.6

పూనా, డిశంబరు 6: — దక్కను మధ్యరాష్ట్రముల దక్షిణభాగమున మదరాసు తూర్పుతీరమునందు విపరీతపు చలిగనున్నది.

సూచన:— ఇండియావాయవ్య దిక్కున యింకను చలి జాస్తియగును. వానలు పడవు.

మదరాసు పశ్చిమవిద్యాలయము:— మదరాసు విశ్వవిద్యాలయపు మొదటి, రెండవ యం. బి. బి. యస్. పరీక్షల ఫలితములు రాబోవు 9 వ తేదీ సాయంకాలము 4 గంటలకు విశ్వవిద్యాలయపు భవనమునను, ఆ రోజు వార్తాపత్రికలందును ప్రకటింపబడును.

స్థానికవార్తలు

నెల్లూరియందు

దీపాలు వెలిగించువేళ

రేపు 7 వ తేదీ సాయం. 6-12 గం.

8 వ తేదీ సాయం. 6-12 గం

మదరాసు కార్పొరేషను

రేడియోసంగీతము

రేపు 7 వ తేదీ సాయంకాలము 4 గంటల నుండి 4-30 గంటలవరకు సంగీతము (బడిపిల్లలకు గాను)

రాత్రి 8.30 గంటలనుండి 10-30 గంటల వరకు ఆంగ్లసంగీతము.

8 వ తేదీ సాయంకాలము 4 గంటల నుండి 4-30 గంటలవరకు పరశురాముని కథ (బడిపిల్లలకుగాను.)

సాయంకాలము 5 గంటలనుండి 7 గంటల వరకు ప్రొఫెసరు ప్రభువారాయణస్ గారు హిందూస్థానీ సంగీతము (గాత్రము.)

బహిరంగసభ

మద్రాసుజిల్లా ఆంధ్ర కాంగ్రెసుసంఘము యాజమాన్యమున రేపు 7 వ తేదీ సాయంత్రం 6 గం. రాయపేట కాంగ్రెసుభవనమున బహిరంగసభ జరుగును. ఫెడరేషను సమస్యలనుగూర్చి డా॥ బి. పట్టాభి సీతారామయ్యగారును, సంస్థానప్రజల సమావేశ కార్యదర్శి, శ్రీబల్వంతరావు మెహతాగారును ఉపన్యసింతురు. గౌ॥ వి. రామజానకి అంతుబంగారు అధ్యక్షతవహింతురు.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, డిశంబరు 8:— పోతల మోహనరావు వాయుడుగారు మధురజిల్లాయందు సబుగా నియమింపబడిరి.

పి. అయ్యతిమినాను ఐ. సి. ఎస్. గారు సెలవుమీదివారాగానే, ఇండియా ప్రభుత్వము హోండిపార్టుమెంటునందు పనిచేయ నియమింపబడిరి.

ఎం. అదోనిసాహేబుగారు, నర్సాపూరు డివిజను (ప. గోదావరి) జనరలుడ్యూటీ డిప్యూటి కలక్టరుగనున్నవారు ఆ జిల్లాయందే యింకను టి. ఎస్. అవసరపు శైగారి స్థానే పని చేయుచుందురు. పిల్లిగారు తాశీల్దారుగా మారుదురు.

కంపౌండరుల నియామకము

ప్రభుత్వమువారు విధానము మార్చు

మదరాసు ప్రభుత్వమువారు ఆస్పత్రులందు కంపౌండరులను చేర్చుకొనుట వారికి శిక్షణ యొసంగుట గూర్చి ప్రస్తుతమున్న విధానమును మార్చ దలచి రని తెలియుచున్నది. దీనికొరకై జనరలు ఆస్పత్రిలో ఒక 'ఫార్మసిస్టు'ని క్రొత్తగ 1938-39 సం॥లకు నియమించుదురు, ఈ క్రొత్త నియామకమును అనుసరించి సదరు ఆస్పత్రిలో ఒకసబు అసిస్టెంటు పర్జను ఉద్యోగము రద్దు చేయుదు రని తెలియుచున్నది.

దక్షిణ భారత వైశ్యసంఘం

దసరా పుష్పోత్సవము

మదరాసు, డిశంబరు 6:— మదరాసు దక్షిణ భారత వైశ్యసంఘమువారు, దసరాపుష్పోత్సవాలను మొన్న శనివారము నాడూ నిన్న ఆదివారమునాడూ జరిపారు. మొన్నటి పుష్పోత్సవం కేవలము స్త్రీలకోసమూ నిన్నపురుషుల కోసమూ యేర్పాటు చేశారు.

మొన్న సాయంత్రం, వాళ్ళం, అమృతం అనే తొమ్మిదేండ్ల వైశ్యబాలిక చక్కగా భరత నాట్యంచేసి ఛత్రాంధ్రమ పంతోషపెట్టింది మిస్ 1938 అనే నాటకాన్ని యీ సంఘమువారు ప్రదర్శించారు.

మదరాసులో నగల వర్తకులుగావున్న పి. ఎస్ వరసింహులుశెట్టిగారు, స్త్రీలందరికీ పసుపు, కుంకుమలు, పండ్లు, తాంబూలము పంచిపెట్టారు.

ఉత్సవాలు జయప్రదంగా జరిగాయి.

మదరాసు 3 వ మేజస్ట్రేటు

ఎల్. ఆర్. వెంకట్రామనుగారు, మదరాసు 8 వ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు సి. రామనుపీళ్లగారిస్థానే 2 వ మేజస్ట్రేటుగా నియమింపబడిరి.

కె. కృష్ణహిరణ్యన్నాయరుగారు, డిప్యూటీ కలక్టరుగా 8 వ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుగ నియమింపబడిరి.

ఉద్యోగుల మార్పులు

యం. బి. హనుమగ్రీవరావుగారు, ఆక్టింగు జిల్లా జడ్జి పింఛనుగయికొన్న ఎన్. గోపాలకృష్ణరావుగారిస్థానే 7 వ గ్రేడు జిల్లాజడ్జిగ నియమింపబడిరి.

సి ఆర్. కృష్ణరావుగారు, ఆక్టింగు జిల్లా జడ్జి రా. బ. ఎస్. సి. శ్రీనివాసాచారిగారి స్థానే 2 వ గ్రేడు జిలాజడ్జిగ నియమింపబడిరి.

ఎస్. రఘువాధరావుగారు, లోయరు గోదావరి డివిజను డిప్యూటీ కన్సర్వేటరుగ నియమింపబడిరి.

ఆర్ బి. కారను వెలుగారు, డిప్యూటీ కన్సర్వేటరు గోదావరి జిలాఫారెస్టు ఆఫీసరు సెలవరి 15 నుండి 3 నెలల 20 దినములు సెలవుపై గబడిరి.

రైతు ఋణ పరిహార చట్టము

"హిందూ, మహమ్మదీయ మతముల సాంప్రదాయములకనుకూలముగనున్నది"

"ప్రజాజీవనాధారము పండించు రైతులకష్టముల తొలగించుటకు ఈ చట్టము నిర్దేశింపబడినది"

చెన్నపురి కాంగ్రెసు మందిరములో ప్రధానమంత్రి ఉపన్యాసము

మద్రాసు, డిసెంబరు 6:—

ప్రధానమంత్రి రాజగోపాలాచారి ఉపన్యాసము వినుటకై వచ్చిన జనసమూహము చే నిన్న సాయంకాలము కాంగ్రెసుమండిగ మంతియు 6 గంటలకుపూర్వమే కిక్కిటలాడుచుండెను గౌ॥ వి. రామదాసు పంతులుగారు, గౌ॥ వి. ఎం. మునుస్వామిపిళ్లైగారు (మంత్రి) టి. ఎ. రామలింగం చెట్టిగారు, ప్రొఫెసరు రంగాగారు, మున్నగు పెద్దలవేదికపై నుండిరి. మంత్రి ఎస్. రంగనాథం ముదల్యారుగారు ప్రతిపాదింపగ గౌ॥ వేమురపు రామదాసు పంతులుగారు సభాధ్యక్షత వహించి తొలిపల్కు లిట్లు నుడివిరి.

నేడు ప్రధానమంత్రిగారు మీకు తెలుపనున్న వ్యవసాయదారుల ఋణబాధాని వారణ చట్టము గూర్చి నా అభిప్రాయమును యిపుడు చెప్పను ఈ చట్టము ఎంతత్వరగ ఆమోదించి అమలు జరిపిన అంతమంచిదనిమాత్రము చెలిపెదను. చట్టము ప్రకటింపబడిన యీ రెండురోజులలో కలిగిన ఫలిత మేమన, నామిత్రులు టి. ఎ. రామలింగ చెట్టిగారు, భూమి తనఖాబ్యాంకుల అధ్యక్షుడు మ. శా. ఖా. పంథ్ లన్నింటియందు నేటినుండి ఎవ్వరికి ఋణములు యివ్వరాదని ఉత్తరువు చేసిరి. (నవ్వు) అనగా నాలుగు మాసములవరకు, యీ చట్టము శాసన సభలలో అంగీకరింపబడువరకు బ్యాంకులపని గూడ నిలచిపోవున్నమాట. ఈ చట్టముంగీకరించబడిన పిమ్మటను రయితులకు సహకార బ్యాంకులలోను, భూమితనఖా బ్యాంకులలోను ఉన్న డబ్బుతోనే యెక్కువ మందికి సహాయము చేయవీలగును. కావున సహకారోద్యమ దృష్టితో నీచట్టము మంచిదే యని నేను స్వాగత మొసంగుచున్నాను.

రాజగోపాలాచారిగారు

రాజగోపాలాచారిగారు తరువాత గంటన్నర సేపు చట్టముయొక్క మంచిచెడ్డల గూర్చి విపులముగ సామాన్యజనుల కర్థమగునట్లు వివరించిరి.

"తొలుత నీచట్టముగూర్చి విశాఖపట్నంలో తలపెట్టినంపుగా ఉపన్యసించినపుడే, దీనిగూర్చి ప్రచారము చేయవలసిన ఆవశ్యకత నాకు గోచరమయ్యెను. ఈ చట్టము ప్రజామోదమునుబడియగలదని నాకాసభలో ఉపన్యసించువరకు తెలియలేదు. ఆ సభలో వ్యవసాయమునకు సంబంధము గలవారు పెక్కండ్రు ఉండియుందురు. ఈసభలో వ్యవసాయఫలితమును ఖర్చుచేయ గలవారే పెక్కండ్రుండియుందురు. అయితే మీలో పలువురు విద్యావంతులు, లాయర్లు, విమర్శకులు ఉందురు. కావున తొంచెము జంకనుమన్నది. అయినను శ్రోతల తత్వముకన్న చట్టముయొక్క తత్వమే ప్రస్తుతము నాకెక్కువ ప్రధానమైనది.

మద్యనిషేధ చట్టము —

ఋణవిరామ చట్టము

మద్యనిషేధ చట్టము నాకు యెక్కువ ప్రీతికరమయినది. అక్టోబరు మొదటి వారమునందు నేలంలో దానిగూర్చి ప్రచారము చేయుచున్నపుడు, నేటి చట్టముయొక్క ఆవశ్యకత గోచరమయ్యెను. ఈ ఋణముల చట్టము దానికన్న కష్టతరమయినది. మద్యము త్రాగుట ప్రజలందరిచే గర్హింపబడినది. మన ప్రతికూల పక్షమువారు గూడ, కొదవజాలకుండిరి. హిందువులు, మహమ్మదీయులు అన్నిజాతుల వారుగూడ త్రాగుట మాన్పించుటకు తోడ్పడిరి. కాని నేటిచట్టము అట్టిది కాదు. దీనికి ప్రతికూలముగ అన్నితెగలవారు ఏకము కావచ్చును. ఆస్తులే యుండెడివారు అతివాదులు, ఆస్తులను దైవమువలె పవిత్రముగ కావాడువలె ననువారు అందగు దీనిని ఖండింపగలరు.

మద్యనిషేధ చట్టము నకు దీనికి పోలికయ్యత్యాదము గూడ గలదు. ఆనాడు మేము అప్పుడే యెన్నికలవిజయముబొంది దేశమంతయు కాంగ్రెసుఅభిమానముతో అట్టుడికినట్టుడికివున్నది. ఆపుడన్ని వ్యవహారములను పండెపుగుర్రపు వడితో నడిపించగలిగితిమి. అందుచే యెవ్వరును కొదవజాలకుండిరి. ఒకపుడు పండెపుగుర్రముగూడ పండెపుఆనందము ననుభవించును. అట్లే ప్రతికూలపక్షమువారు గూడ మద్యనిషేధ చట్టమునకు వలెయనిరి ఇపుడట్టి తొందర లేదు. కాంగ్రెసు మంత్రులు చేసిన పనులు పనులడినవి. విడుదలబడిన ఖైదీలకన్న, యింకను విడుదలకాని ఖైదీలే ప్రజాజ్ఞాపకమునందున్నారు. అందుచే యిపుడట్లు తొందరపడుటకు అవసరంగాని, అవకాశంగాని లేదు.

హిందూముతానుకూలము

ఋణములగూర్చిగూడ హిందూముల సాంప్రదాయము చట్టమునకు అనుకూలముగనున్నది. ఋణములు అన్నివేళ తీర్చివేయవలెను. ఈ ఋణదాతల ఋణగ్రస్తుల వేరుకడన్నాలలో అట్లు

అట్లే కొన్ని బ్యాంకులు, ప్రభుత్వ ఋణములకుగూడ యీ చట్టము వర్తింపబడదని నిర్ణయించబడెను. బ్యాంకులు ప్రజాపరపతి పాకర్యముల పోరమునకు సూత్రమువంటివి. వాటిని నష్టపెట్టిన వ్యవసాయదారుల పరపతి చెడును.

ఋణగ్రస్తుడు తాను పుచ్చుకొన్నదానికి రెండింతలు వడ్డీరూపమున చెల్లించియున్నచో ఆ అప్పు తీరినట్లే యెంచబడును. ఋణము చాలచాలయు లేదంటనే చేసియుండవచ్చును. రైతు చెడుఅలవాటులు గల్గియో, పంటలు చెడియో, లేక అశ్రద్ధవల్లనో తీర్చియుండక పోవచ్చును సాహుకారు మంచివాడయి వడ్డీ వసూలుచేయక పోవచ్చును. ఎట్లయినను, వడ్డీమీద తీరకుండ అప్పు మిగిలియున్నను, యింతకాలము మంచిగనున్నట్లే యికముందుగూడ నుండి, ప్రాతవడ్డీ వదలుకొని, అక్టోబరు 1 వ తేదీనుండి న్యాయమగు వడ్డీ 6% చొ॥ న వసూలు చేయమని సాహుకారుని కోరెదము. అపలుకి యెప్పుడు లోటురాదు.

జులయి 14 వ తేదీన చేయు మంత్రి పదవులను స్వీకరించినపుడే నేనిట్టి పథకము వచ్చి మేము మంచి మంత్రులము మారాకను మీగందఱ అభిలషించుచున్నారు కావున కాంగ్రెసు పదవీ స్వీకారము జ్ఞాపకార్థము మేము నాటివరకు ఋణస్థుల వడ్డీబాకీలన్నిరద్దుచేయించుచున్నామని ప్రకటించియున్నచో, ప్రజలందరు పంతొమ్మిదుగ సంగీకరించియుందురు. కాని మాకపుడంత దూరదృష్టి లేకుండెను. నేనే ప్రధానమంత్రిని కాక మదరాసుకి మహారాజునై యున్నచో బాకీదారుల సహకారార్థము బాకీలున్న ఋణముల వడ్డీలన్ని రద్దుచేయుచున్నానని ప్రకటించియున్నచో ఉదార స్వభావుడనని హర్షించియుందురు. కాని మేము రాజులము కాము. కాబట్టి యిట్టి చట్టమును రెండు శాసనసభలలో ఆమోదింపజేయవలెను. తరువాత అవసరమితాధికారములుగల గవర్నరు, గవర్నరు జనరలు అనుమతులకొరకు, ఆగండం గడచిన పిమ్మట ఇండియామంత్రి అనుమతికిగూడ వేచియుండవలెను. అందుచే యిది యొక అపూర్వమైన ప్రభుత్వముచే తలపెట్టబడిన అపూర్వమైన చట్టము. గొప్పయుద్దేశముతో ఔదార్యముతో తలపెట్టబడినది.

అక్టోబరు 1-వ తేదీన మారటోరియం చట్టము తలపెట్టబడినంతన, అప్పటినుండి ప్రజలలో ఆందోళన కలిగినందున యీచట్టము అప్పటినుండి అమలు జరుపవలెనని నిర్ణయించితిమి. నూటికి రూ 6 సరసమగువడ్డీగా నిర్ణయించితిమి. 8% వడ్డీకి ఋణమిచ్చినవారు, అది యొకఆస్తి పెట్టుబడగ ఋణమిచ్చియుందురు. అట్టివారు ఆ సలుకినుంచి వడ్డీగడచిన వత్సరములందు గైకొనియున్నను, వారికి అపలు గడ్డకాదు, పుచ్చుకొనుటకు హక్కుకల్గియే యుందురు.

సమష్టికుటుంబమునందు యిరువురు లేక యెక్కువమంది అన్నదమ్ములుండి అందు కొందరు వ్యవసాయము విడిచి యితరవృత్తులకు పోయినచో, ఆకుటుంబమునకుగల ఋణము వారు వంతులపడినట్లే భావించి, వ్యవసాయము నందున్న సోదరునిమంతునకు చెందినంతభాగముఅప్పే, అది వరకు వడ్డీరూపమున అధికముగ చెల్లింపబడియున్నచో, రద్దయినట్లెంచబడును. ఇతరవృత్తులలోనున్నవారిపై, వారిభాగమునకు చెందినంత అప్పుపైనే దావా చేయవచ్చును. వృత్తులలోనున్నవారి బిడ్డలు, తండ్రులవృత్తుల ననుసరింతురనియే భావించబడును. వారికి యీచట్టము వర్తింపదు.

అక్టోబరు 1 తరువాత దాఖలు చేయబడిన దావాలు, డిక్రీలు, వాటిననుసరించిన విక్రయములు గూడ రద్దుచేయబడును. దావాలకగు ఖర్చులకు గూడ ఋణదాతలే బాధ్యులగుదురు.

ఋణపత్రములు అనేక చేతులు మారినను గూడ డబ్బు చేతులు మారకుండ పత్రములలో మాత్రము వడ్డీలు అపలులో చేర్చి పెరిగినను, మొదట ఋణముగ గైకొనబడిన మొత్తమే ఋణముయొక్క అపలు మొత్తముగ నెంచబడును. ఉదాహరణ రూ 10 అప్పుచేసి, వడ్డితో అది రూ 54 అయినచో పదిరూపాయలే అపలుగ నెంచబడును వడ్డీ అపలుచేర్చి రూ 64 అయి మరి రూ 36 నందు పుచ్చుకొని రూ 100 క్రొత్త పత్రము వ్రాసియున్నచో రూ 46 లే అపలుగ నెంచబడును. ఋణపత్రముల ప్రాత చరిత్రలన్నియు వీలునంతవరకు కనుగొని, వ్యవసాయదారులకు కష్టము తొలగించుటకును, ఋణదాతలకు అన్యాయము జరుగకుండుటకును చట్టమును తయారు చేసితిమి.

జమీందారులు శిస్తులు అనేక ఫస్లీలనుండి వసూలు చేయకయుంచితిమి, యిపుడు బాకీలు చెల్లింపవలసిన అవసరము లేదని చట్టముచేయుచో, యికముందు హోలుఫస్లీలకుగూడ వసూళ్లు కావని భయపడుచున్నారు.

ఇది 1347 ఫస్లీ ఈ ఫస్లీకి, 1346 ఫస్లీకిశిస్తులు చెల్లించినచో అంతకుపూర్వము బాకీలు చెల్లింపవలసిన అవసరము లేదనియు, అదైనను 15 నెలలలోగా చెల్లింపవలెననియు, ఈ రెండు ఫస్లీల శిస్తులలో ఏగమే చెల్లించినచో బాకీలలో ఏగమే రద్దగునని యు, యీ ప్రకారము నిర్ణయింపబడినందున రైతులు శిస్తులు ఎగవేయుటకిది ప్రోత్సాహముగ నుందు ననుకొనవీలు లేదు.

కొన్ని ఆక్షేపణలు

ఈ చట్టమును జనవరిలో ప్రవేశపెట్టదలచితిమి కాని కొన్ని కారణాంతరములచే డిశంబరు 20 లేదిన శాసనసభలో ప్రవేశపెట్టి, ఉభయసభల బాయింటు సెలక్టుకమిటివారికి పంపి, జనవరి ఆఖరువారములో తిరిగి శాసనసభలచే ఆమోదింప చేయదలచితిమి. దాని ప్రజాసమ్మతి అవసరము. పార్టీ బలమున్నను దీనిని త్వరగ అంగీకరింపజేయుట వాంఛితము లేదు. ప్రజలు దీని మేలును గుర్తింపవలెను.

ఇదేశములో అనేక పత్రికలు వున్నవి. కాంగ్రెస్ వ్యవసాయదారులకు ప్రత్యేకముగ పత్రికలేదు. నాబోటి ఆందోళన కారులే వారికి మిత్రులు.

కొన్ని పత్రికలు యీ చట్టమును విమర్శించుచు దానిలో చాల చిక్కులు గలవనియు, కొందరకు బరితేతక్కువలు చెల్లించుటనియు హెచ్చు తగ్గులు గలవనియు వ్రాసియుండెను. హెచ్చుతగ్గులు లేనిచట్టమే లేదు. ప్రతిచట్టము ఏ కొలది మందికో కష్టపెట్టక మానదు. కావున అని సరకు చేయవలసినవి గావు. తీసివలన కొట్టులలో తగవులు పెరుగునవి కి. పీనలు కోడు తిరిగి పరిరంగమన్నను యట్టి అక్షేపణలే రాగలవు. ఈ జ్ఞప్తులన్నియు మనపు నిర్ణయించిన శాసనములే అనేక తగవులకు కారణమయ్యెను. రాబడి పన్నుచట్టము అందరిపై సరిసమానముగ పన్నువిధించుటందు రాబడిలేని లక్షిల్లు పన్ను చెల్లించుటలేదా" అట్లే కొందరికి ఒకరీతి న్యాయము చేయకూడు చట్టము లేనేలేదు. ప్రతివారిని సంతృప్తిపరచనుద్దేశముతో 300 పైన క్లాజులుగల ఇండియాచట్టము తయారుగు చేసిరి. కాని అన్ని చట్టములు అట్లుండనేరవు.

ఈ చట్టమును మంచివారిని, చాలకు ఒత్తిడికలుగచేయనివారిని, ధర్మబుద్ధితో చెల్లించినవారిని విడిచిపెట్టి కఠినముగ వసూలుచేసినవారికి ఎగవేసినవారికి తోడ్పడుచున్నదని కొందరందురు.

పట్టుపులు జరిగినపిదపగూడ భర్తృస్థిగలవాడు వడ్డీంతయు ఋణదాతకు తీర్చివేసినచో కాదను వారెవరు. పట్టుపులు పేదరయితులు, ఋణబాధితులకు తోడ్పడుటకు చేయబడుచున్నది గాని ప్రతివారికి న్యాయము చేయుట ఉద్దేశించినది కాదు.

జనరలు అప్పుతీరిపోయి, బుద్ధిపూర్వకముగ పంకటములు లగిలించుకొన్న గోసులకేల మంచి పరుపు తిండి ఒదంగెదరు, నేమ మంచివాడన తిండిలేదు ఆరోగ్యముగా నన్నాను ఆశ్రయ మున్నన్ని యిస్తుంగాక అట్లే లూ॥ చట్టముగూడ బాధ నొందినవారికే, యేకారణముచేతైన నేమి, సహాయము చేయును. అట్టివారికి తోడ్పడుట మనధర్మము. ఋణగ్రస్తుడైన వ్యవసాయదారుడు సంఘమునకు ప్రయోజకరము గావున, వాని యిక్కట్టు మంచు తొలగించవలెను.

పరపతి చెడదు

ఈచట్టమువలన రయితులకు అప్పు యికముందు పుట్టదు, వారి పరపతి చెడు నన్నారు. శారదా ఆట్టపచ్చిన బాలికలు పెండ్లికాకుండ ఉండిపోవుదురన్నట్లే యనన్నది. ఈ ఆక్షేపణ (నవ్వు) రయితులకు కొడుకుల పెండ్లింపకు వేలకువేలు అప్పు పుట్టకపోవచ్చును గాని, వ్యవసాయమునకుతోడ్పడుఅప్పు దొరకకపోదు. వ్యవసాయదారుల నిజస్థితిని ఎరుంగక కేవలము గ్రంథస్థ ఆర్థికముగలవారే యిట్టి మాటలనవచ్చును. భూమితనఖా బ్యాంకులును, సహకారబ్యాంకులను యికముందు ఉన్నడబ్బుతోనే ఎక్కువమందికి తోడ్పడగలవు. ఋణభారము తగ్గినచో తీర్చగలము ఆశతో రయితులు పనిచేసుకొందురు. లేకుంటే బారమధికమైతీర్యజేయనే స్థితిలో దివాలాతీయుదు. వ్యవసాయమునకు నష్టమవచ్చును. రయితులకు అప్పుపుట్టదు. పుట్టదని తగదు అర్థశాస్త్రవేత్తలనుచుండువారు ఇచ్చేవాడు భయపడియేయ్యడు. కావునపట్టు చేయరాదని కోరుచున్నారు. అట్టి తోడ్పాటుమన్ముందరికి చెప్పుటపరపరము. ఈ చట్టపరమైన ఉద్దేశములు కారణములు మంచివని తోచినచో దీని నంగీకరింపుడు. చట్టమునందు నియమములు బాగు లేకున్న మార్పులు సూచించుడు. అంతే కాని అనవసరముగ భయపెట్టవలదు.

బ్యాంకు అగ్రస్థులును, రయితుల లావాదేవీలు బాగుగ నెరింగినవారు గను యీసభాధ్యక్షులు రామదాసుపంతులుగారి వైఖరిని నేను హర్షించుచున్నాను. వారు సామాన్యులుగారు. వారు దీని ఆవశ్యకతను గుర్తించి తోడ్పడెదనని చెప్పుట నాకు మంచిదన్నుగ నున్నది. వారి బ్యాంకుద్వారా యీచట్టము అమలుజరిపి, రయితులకెంతేని తోడ్పడగలదని నమ్ముచున్నాను. అని చెప్పి చట్టమును బాగుగ గమనించి ప్రజలందరు తోడ్పడవలసినదిగా రాజాజీ కోరెను.

సభ అంగీకారముతో ముగిసెను.

సుఖ సంవత్సరముల నిలయము!!

భవిష్యద్రక్షణ గల కుటుంబము సుఖసంవత్సరములకు నిలయము.

జీవితములో ప్రతి రాబడి శాంతి సౌఖ్యముల నెలకొల్పును.

అశాశ్వతప్రపంచంలో అదృష్టమే ఆర్థికకట్టుబాట్లను వర్తకవాణిజ్యములను వెంబొందించేది

ఇదే భీమా సందేశము

ఈ సందేశము ననుసరించుట మూలముననే

సర్వతోముఖ అభివృద్ధి, శాశ్వతశాంతి సౌఖ్యములు అలవడుచున్నవి.

కనుక

హిందుస్థాన్ మ్యూచువల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్ (మచిలీపట్టణము)లో

భీమా చేయ ప్రార్థన!!



మద్రాసు స్టీమరువార్తలు

6—12—1937

హార్బరులో నున్న స్టీమరులు

స్టీమరుపేరు	వెళ్లనున్న స్థలము	బయలుదేరు తేది
		డిసెంబరు
స్టీలు ఇన్వెంటరు	(అమెరికా)	–
మషోబ్రా	(కలకత్తా)	6
విండ్ ఫీల్డు	( )	10
ఎథిలోపియా	(రంగూన్)	10

హార్బరుకు రానున్న స్టీమరులు

స్టీమరుపేరు	వెళ్లనున్న స్థలము	రానున్న తేది
		డిసెంబరు
గర్మూల	(బొంబాయి)	8
ఇన్ కోమాటి	(ఆఫ్రికా)	8
క్లాన్ మాగిల్వీ	(లండన్)	8
నగీన	(కలకత్తా)	8
న్యూలెన్ ఫెల్సు	(కలకత్తా)	9

బొంబయి షేర్ మార్కెటు

(ఆసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, డిశంబరు 4 —

బొంబాయి స్టాకు ఎక్సుఛేంజిలో నేడు వివిధ వాటాల ధరలు నిలకడగానే ఉన్నవి.

ముగింపుధరలు ఈ క్రిందివిధమున నుండెను:—

మారకము

తంతిద్వారా	(తయారు)	షి 1-6-3/32
		షి 1-6-3/32
డిమాండు డ్రాఫ్టు బిల్లు		షి 1-6-7/32
న్యూయార్కు టి. టి.		266 3/8

గవర్నమెంటు సెక్యూరిటీలు

3% ఋణము	1941	103-9-0
3% ,,	1951/54	102-8-0
3½ ,,		98-10-6
3½% ఋణము	1947/50	106-8-0
4% ,,	1948	108-7-0
4% ,,	1960/70	113-14-0
4½% ,,	1955/60	119-8-0
5% ,,	1939/44	105-0-0
5% ,,	1940/43	108-1-0
5½% ,,	1938/40	102-13-0
5% ,,	1945/55	120-12-0
2¾% ,,	1948/52	100-7-0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	385 0-0
బాంబాయి కలంకారి	996 4-0
సెంట్రల్ ఇండియా	282-8-0
సెంచరీ	252-8-0
కొలబా	245-0-0
గోకాక్	205-0-0
ఇండియన్ స్లీపింగ్	145-0-0
కోహినూర్	358-12-0
ఫోనిక్స్	290-0-0
సోలాపూరు	1950-0-0
సింప్లక్సు	102 8-0
స్వదేశీ	272-8-0
విష్ణు	1400-0-0

మిశ్రమములు

ఆల్ కాక్	320 0-0
సోలాపూర్ షుగర్	182-8-0
బొంబాయి, బర్మా పొరకి	716-4-0
బొంబాయి బ్రాడ్తి	247 8-0
బొంబాయి స్టీం	280-0-0
బొంబాయి టెలిఫోన్	95-8 0
బొంబాయి బ్రూహ్	116-14-0
బ్రిటిష్ బర్మా పెట్రోల్	4-4 6
సింధియా స్టీంనావిగేషన్ కంపెని	24-0-0
షీప్ రాజ్	58 8-0
న్యూ ఇండియా	41-8-0
ఆంధ్రవర్లీ	1512 8-0
తాతా స్టీల్ మిల్సు (డిఫర్డు)	1327-8-0
తాతా (అర్డినరీస్)	304-0-0
తాతా కన్ స్ట్రక్షన్	83 0-0
తాతా హైడ్రో	149 6-0
తాతా పవర్	1430 0-0

మద్రాసు మార్కెటు రిపోర్టు

(6-12-1937)

స్వదేశీ మిల్లునూలు ధరలు

	రు. అ. పై
80 నెంబరు ఇండియా నూలు (5 పౌనుల కట్ట) మధుర మిల్లులు	రు. 6-2-0
60 నెం॥ నూలు (5 పౌనులకట్ట) మధుర మిల్సు	5-6 6
50 నెం॥ నూలు (5 పౌనులకట్ట మధుర మిల్సు)	4-13-6
40 ,, (5 పౌనులకట్ట) కోయంబత్తూరు మిల్సు	3-5-0
32 నెం॥ ఇండియన్ నూలు (5 పౌనులకట్ట) మధురమిల్సు	స్టాకులేదు
30 నెం నూలు (5 పౌనులకట్ట) ,, మధుర మిల్సు	3-0-0
20½ నెం నూలు (9½ పౌనులకట్ట) మధురమిల్సు	స్టాకులేదు
20 నెం॥ నూలు (10 పౌనులకట్ట) ,, మధుర మిల్సు	4-12-0
,, గోకాక్ మిల్స్	4-10-0

ఇత్తడి రాగిరేకుల ధరలు

ఎల్లో మెటల్ షీట్స్ "డిటర్మూస్" 16-0-0
ఎ. సి. సి. 162-0-0
రాగిరేకులు(బారువు) 1-8 రు 207-0-0

